





www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI








బుధవారం | 18-12-2019 | పేజీలు: 12 + 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 60 సంచిక (Issue) : 243 | శ్రీవికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: సప్తమి రా. 11.32 తదుపరి అష్టమి; నక్షత్రం: పుబ్బ రా. 12.01 తదుపరి ఉత్తర; వర్జ్యం: ఉ. 8.58-10.28; దుర్ముహూర్తం: ఉ. 11.50-12.34; అమృతఘడియలు: రా. 5.59-7.30; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.43; సూర్యాస్తమయం: 5.41 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai


# ఒక రాష్ట్రం.. 3 రాజధానులు

## ఇంకా ఇదేం ఖర్మ!

చెన్నై, కర్నూలు, హైదరాబాద్ అమరావతి.. ఇప్పుడు మరోచోటా

రాజధాని పేరిట ఎన్ని ఊళ్లు తిరగాలి?

విశాఖలో భూములు కొన్నందుకా?

వికేంద్రీకరణ అంటే ఆఫీసులు కాదు

అభివృద్ధిని వికేంద్రీకరించాలి

తుగ్లక్ కూడా ఇలా చేయలేదేమో!

ఏం జరుగుతుందో కాలమే చెబుతుంది

3 రాజధానులపై చంద్రబాబు ఆక్రోశం



ఆంధ్రులకు ఇంకా ఏమిటీ ఖర్మ! మొదట మద్రాసు, తర్వాత కర్నూలు, ఆ తర్వాత హైదరాబాద్, తర్వాత అమరావతి! ఇప్పుడు మరోచోట! రాజధాని పేరుతో ఇంత అస్థిరత సృష్టిస్తే పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా ఈ రాష్ట్రానికి వస్తారా?

మూడు రాజధానులు ఉంటే ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటారు? మంత్రులు ఎక్కడ ఉంటారు? అందరూ అన్నిచోట్లా ఇళ్లు కట్టుకొని ఉంటారా?

ప్రజల పరిస్థితి ఏమిటి? ఎమ్మెల్యేలను కలవడానికి ఒకచోటికి, కోర్టు పనులకు ఒకచోటికి, కార్యాలయాల్లో పనుల కోసం మరోచోటికి తిరగడం దేశంలో ఎక్కడైనా ఉందా?

- చంద్రబాబు

11

## అసెంబ్లీలో సీఎం సంచలన ప్రకటన

## దక్షిణాఫ్రికాకు మూడు రాజధానులు

## మనమూ మారాల్సిన అవసరం: జగన్



పాలనా రాజధానిగా విశాఖపట్నం

న్యాయ రాజధానిగా కర్నూలు

చట్టసభలతో 'అమరావతి' రాజధాని

ఇలా మూడు రాజధానులు ఉండొచ్చు

కమిటీల నివేదికలు చూసి నిర్ణయం

అమరావతే చేయాలని నాకూ ఉంది

కానీ... లక్షల కోట్లు తెచ్చేదెలా?

విశాఖ అయితే ఖర్చుండదు: సీఎం

ఒక రాష్ట్రం... మూడు రాజధానులు! ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన సరికొత్త 'ప్రతిపాదన'! ప్రభుత్వ కార్యాలయాలన్నీ కొలువై పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం! హైకోర్టు ఏర్పాటుతో న్యాయ రాజధానిగా కర్నూలు! శాసనసభ, శాసన మండలితో 'చట్ట సభల రాజధానిగా విజయవాడ! బహుశా... రాష్ట్రానికి ఇలా మూడు రాజధానులు ఉండొచ్చేమో అని ఒక నర్మగర్భ ప్రకటన చేశారు. 'విషయం విస్పష్టంగా అర్థమయ్యిందనుకుంటున్నాను' అంటూ మరో సంకేతం పంపారు!

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శాసనసభ శీతాకాల సమావేశాల చివరి రోజైన మంగళవారం.. రాజధాని అమరావతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగానే సీఎం జగన్ సంచలన ప్రకటన చేశారు. "వికేంద్రీకరణ అనేది మంచి ఆలోచన. దక్షిణాఫ్రికాకు మూడు రాజధానులున్నాయి. మనం కూడా మారాలి. బహుశా... ఇక్కడ లెజిస్లేటివ్ క్యాపిటల్ పెట్టొచ్చు. విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పెట్టొచ్చు. యంత్రాంగం అక్కడి నుంచి పని చేయడం మొదలు పెట్టవచ్చు. కర్నూలులో హైకోర్టు పెట్టొచ్చు. ఈరకంగా ఆంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానులు వస్తాయేమో! అలా రావాల్సిన

మిగతా 11వ పేజీలో...




3 ముచ్చట ఇక్కడే!

ప్రత్యేక కథనం ...లో

## నివేదిక రాకముందే ప్రకటనా?

అంతకాడికి నిపుణుల కమిటీ ఎందుకు?

పాలకుల తీరుతో ప్రజల్లో అభద్రత: పవన్

11

## వికేంద్రీకరణకు ఓకే.. కానీ

సీడ్ క్యాపిటల్‌గా అమరావతే కొనసాగాలి

కర్నూలులో హైకోర్టు ఓకే: బీజేపీ



ఏమైనా చేసుకోండి

## వెనక్కి తగ్గం!

ముస్లిమేతర శరణార్థులందరికీ పౌరసత్వం ఇచ్చి తీరతాం

పౌరసత్వ బిల్లుపై అమిత్‌షా స్పష్టీకరణ

9

పాక్ మాజీ అధ్యక్షుడు

## ముషారఫ్‌కు మరణశిక్ష

దేశద్రోహం కేసులో దోషి

ప్రకటించిన పెషావర్ కోర్టు

## మండలిలో ఝలక్!

ప్రతిష్ఠాత్మకమైన రెండు బిల్లుల విషయంలో వైసీపీ సర్కారుకు శాసన మండలిలో చుక్కెదురైంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేసి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం, ఎస్సీ కమిషన్ ఏర్పాటు... ఈ రెండు బిల్లులను అసెంబ్లీకి తిప్పిపంపుతూ మంగళవారం మండలి తీర్మానం చేసింది. దీంతో ఈ బిల్లుల ఆమోదం ఆగిపోయినట్లయింది. తిరిగి వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ బిల్లులపై చర్చను చేపట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత కూడా మండలి వీటిని విభేదించినప్పటికీ... శాసనసభ నిర్ణయమే చెల్లుబాటు అవుతుంది.

## ఇంగ్లీషు, ఎస్సీ బిల్లులకు చుక్కెదురు

తెలుగు అవకాశమూ ఉండాలి

ఎస్సీ బిల్లులో వర్గీకరణనూ చేర్చాలి

సవరణలు ప్రతిపాదించిన టీడీపీ

ఓటింగ్‌లో గెలిచిన విపక్షం

బిల్లులు తిరిగి అసెంబ్లీకి వెళ్లాల్సిందే

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల మాధ్యమం బిల్లును విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ శాసనమండలిలో ప్రవేశపెట్టారు. తొలుత టీడీపీ తరపున అశోక్‌బాబు మాట్లాడారు. మాతృభాషలోనూ విద్యా బోధన ఉండాలన్నారు. ప్రపంచంలో

మిగతా 2వ పేజీలో...

ఇలాగైతే మండలిని రద్దు చేస్తాం: మంత్రులు

# 5 లక్షల పింఛన్లు ఔట్!?



## 'కొత్త' రూల్స్‌తో పాతవాటిపైనా గురి

కొత్త దరఖాస్తులు పదిలక్షలు పైనే

వాటికి ఇవ్వడానికి ఉన్న పెన్షన్లను కుదించే ప్రయత్నాల్లో ప్రభుత్వం!

'అనర్హుల' వేటలో అర్హులకూ దెబ్బ

750 చ.అ. జాగా నిబంధనతో పట్టణ పేదల్లో చాలామందే ఔట్

ఔట్ సోర్సింగ్, అంగన్‌వాడీలు వంటి చిన్నజీతగాళ్లకీ ఇక్కట్లే

ఆ కుటుంబాలకు నో పెన్షన్

వారివే రెండు లక్షల దాకా కత్తెర

వలంటీర్లు అడిగే ప్రశ్నల తీరుకి బెంబేలెత్తుతున్న పెన్షన్‌దారులు

అక్కడక్కడా గొడవలు..ఉద్రిక్తత

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): "పట్టణాల్లో పేదోడికి కట్టించే ఇల్లు ఏదో కట్టించాం అన్నట్టు ఉండొద్దు. ఎత్తయిన అపార్టుమెంట్లు వేసి, వాటికి లిఫ్ట్ సౌకర్యం లేకపోతే, ఉన్నవీ చెడిపోతే ఎంత ఇబ్బంది! రెండు, మూడు అంతస్థులకు మించి ప్రభుత్వ గృహ సముదాయాలు ఉండొద్దు"..ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు ఇవి! అయితే, పట్టణ పేదల గూడు సైజు, సౌకర్యాల గురించి ప్రభుత్వం చేసే ఆలోచనలకూ, తాజాగా ఇంటి స్థలంతో ముడిపెట్టి సామాజిక పింఛన్లకు నిర్ణయించిన అర్హతలకూ ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఇద్దరు బిడ్డలు, తల్లిదండ్రులు ఉన్న పేద దంపతులు పట్టణంలో తమకు సొంత గూడును ఏర్పాటు చేసుకోవాలంటే కనీసం 3 సెంట్లు కావాలి. అలాంటిది 750 చదరపు అడుగులు ఉంటే తాజా అర్హతా నిబంధనల ప్రకారం, వారు పేదలు కాదు.. వారికి

మిగతా 2వ పేజీలో...

## జనవరి నుంచి గ్రామబాట

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసివెళ్లాలి.. సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

సందేహాలుంటే సీఎంవోను సంప్రదించండి.. 2-3 లక్షల మంది ఎమ్మెల్యేను గెలిపించారు

వారి ఫోన్లకు అధికారులు జవాబివ్వాలి.. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోండి

ఇసుకపై గందరగోళం వద్దు.. విందులో కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలకు సీఎం సూచన

9










పరంజ్యోతి

## శ్రీ శంకర వేదం!



"వేదాలు అపౌరుషేయాలా? కర్మాచరణ, తత్త్వచింతనలలో ఏది ఉత్తమం? కంటికి కనిపిస్తున్న ఈ ప్రపంచం నిజమా? కల్పనా?" ఇవీ ప్రశ్నలు, సందేహాలు, విచారణాంశాలు. ఈ విషయాలనే నిరంతరం చర్చించే వేదిక, మండనమిశ్రుడి ఇల్లు. జగత్తుకి సమాధానం అందించటం జ్ఞాని బాధ్యత. ఆ బాధ్యతను తలకెత్తుకున్నది, పరమేశ్వర స్వరూపుడైన శంకరుడు. మండన మిశ్రుడి వాదనలు, శంకరుల స్పష్టమైన భావ శరపరంపరలో ఛిన్నమైన వైనం, ప్రపంచం సాధించుకున్న అద్వైతస్థితి. శ్రీ శంకర భగవత్పాదుల ఆలోచనలు సార్వకాలికాలు. సర్వదా శిరోధార్యాలు.

వేదాలే సర్వకాలాల్లో ప్రామాణికాలు. వాటిని అనుసరించి బ్రహ్మమే సత్యం. జగత్తు మిథ్య. అంటే ప్రపంచం లేదని కాదు. ఎండమావిలో నీటివలె, కలలో కలిగే అనుభవం వలె, నిరంతరమూ మార్పుచెందేది అని అర్థం. కానీ జీవుడి అంతరంగము, బ్రహ్మం భిన్నం కావు. వేదాలలో కర్మకాండ కంటే ఆత్మ విచారణకే పెద్దపీట. తొలిదశలో సాధకుడికి కర్మాచరణం, ఆధ్యాత్మ సాధనకు తోడ్పడవచ్చు. కర్మలు ఆత్మవిద్యకు ఆలంబన కాదు. అంతరంగము బ్రహ్మమే నని తెలుసుకోవటానికి, "అదే నీవు", "ఆ బ్రహ్మము నీవే", "వేదం నుండే అన్నీ పుడుతున్నాయ్" అనే మాటలు, ప్రమాణాలు కదా! అసలు ఉన్నదే ఆత్మ! సృష్టికి పూర్వమే సత్యం ఉన్నది. అంటే ఆత్మన్నా, సత్యమన్నా ఒకటేకదా! ప్రత్యేక రూపం లేనిది. అన్ని రూపాలు తానే అయినది సత్యం. కాబట్టి, సత్యమే ఆత్మ! "నేనే బ్రహ్మమును" అనుకోవటమే అసలు ధ్యానం. పది ఇంద్రియాలు, మనసు కలిపి "నేను" అనుకుని ధ్యానిస్తే, అది బ్రహ్మానుభవానికి దారితీస్తుంది. కర్మకాండలు ఆచరించినందువలన కలిగే శ్రమకు ఫలితం లభిస్తే, మోక్షమూ అటువంటిదే. కానీ బ్రహ్మభావన, జ్ఞానంగా అనుభూతమౌతుంది. ఆ స్థితిలో నిలకడగా ఉండగలగటమే "ఎరుక". ఆత్మ, సాక్షాత్ ఆకారంగా ఉన్నదనుకున్నవాడికి, దేహము ఆత్మగానే అనిపిస్తున్నది. 'ఆత్' అంటే 'ఏమీ', 'మా' అంటే లేదని కదా అర్థం. లేదు అంటే ప్రత్యేకంగా లేదని, ఉన్నదంతా ఆత్మ అని కదా స్ఫురణ! అదే అహం స్ఫురణ!

సగుణం ఉన్నంతకాలం వ్యత్యాసం, వైరుధ్యం తప్పవు. నిర్గుణం అనుభవమైనపుడు సందేహమూ కలుగదు. కనుక సమాధానం అవసరం ఉండదు. యోగనిష్ఠలో, ఆత్మనిష్ఠలో, బ్రహ్మనిష్ఠలో ఉన్న వాడికి, ఎంతటి బాహ్య సౌందర్యమూ ఆకర్షణీయం కాదు. యోగేశ్వర కృష్ణుడి సంచారమంతా బ్రహ్మచర్యమే, అది బాహ్యచర్య కాదు కదా! కృష్ణుడు అందరినీ ఆకర్షించాడు. ఆయన ఎవరి ఆకర్షణకూ లోబడలేదు కదా! కారణం, ఆయన ఆత్మజ్ఞాని కనుక.

కర్మకాండకు వేదాలే ఆధారం. మహనీయుల బోధలన్నీ కాలాన్ని, దేశాన్ని, ప్రదేశాన్ని అనుసరించి విభిన్నంగా వినిపిస్తుంటయ్. మనమే సమన్వయం చేసుకోవాలి. సంఘర్షణకు తావులేని రీతిలో విషయాన్ని అర్థం చేసుకోవాలి. జీవుడు ఆత్మాభిముఖుడు కావటానికి కర్మకాండ సహాయపడుతుంది. సాధనా కాలంలో తనంతట తానే, సర్వమూ తాత్కాలికమేనని, సత్యమే సర్వమని అనుభవపూర్వకంగా తెలుసుకుంటాడు. ఈ ఎరుక కలిగిన తర్వాత జీవుడి మనసు కర్మకాండ నుండి బయటపడి, బ్రహ్మజ్ఞానం వైపు మరలి, కడగా అక్కడే లయమౌతుంది. అదే జీవన్ముక్తి. అది సాధించినవాడే అసలైన రాజయోగి!

**- వీఎస్ఆర్ మూర్తి, ఆధ్యాత్మికవేత్త**

## లోకం తీరు




రేట్లు పెరిగాయని ఏదో బతుకుదెరువు కోసం మద్యం తయారు చేస్తున్నాను సార్!!

# 'బిల్ట్ వైసీపీ'



వైసీపీ కార్యాలయానికి కేటాయించాలని కోరుతున్న వంశధార ఇంజినీరింగ్ కార్యాలయ స్థలం ఇదే.

- ఖరీదైన సర్కారీ జాగాలపై కన్ను
- పట్టేద్దాం..కట్టేద్దాం..అన్న తీరులో పార్టీ ఆఫీసల ఏర్పాటుకు యత్నం
- ప్రతి జిల్లాలో 2 ఎకరాలు ఇవ్వండి
- రాజధానిలో 4 ఎకరాలకు తగ్గొద్దు
- సీఎస్‌కు విజయసాయిరెడ్డి లేఖతో చకచకా కదులుతున్న రెవెన్యూ ఫైళ్లు
- సిక్కోలులో 10కోట్ల విలువైన జాగాలో తొలి నిర్మాణానికి భారీగా సన్నాహాలు

అమరావతి, శ్రీకాకుళం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయా.. అవి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయా.. వెంటనే అక్కడ నిర్మాణాలు మొదలుపెట్టవచ్చా! తన స్థలాలు అమ్మి ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వం ఇలా ఆరా తీస్తుందనుకొంటే పొరపాటే! 'బిల్ట్ ఏపీ'లో భాగంగా సాగే వాకబుల్లా అనిపించినా... 'బిల్ట్ వైసీపీ' కోసం జరుగుతున్న ప్రయత్నాలివి! ఉగాది నాటికి ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఇస్తామని ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం, ఆ మాట ఏమోగానీ తమ పార్టీకి సొంత భవనాల ఏర్పాటుకు మాత్రం జోరుగా బాటలు వేసుకొంటోంది. జిల్లా కేంద్రాల్లో మంచి సెంటర్‌లో పార్టీ కార్యాలయానికి ప్రభుత్వ భూమి కోసం భూతద్దంలో వైసీపీ నేతలు వెతుకుతున్నారు. అందులోభాగమే ఈ ఆరాలు! ఈ మేరకు ఈ ఏడాది అక్టోబరు 23వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వైసీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 175 అసెంబ్లీ స్థానాలకుగాను 151 స్థానాల్లో విజయం సాధించి ప్రభంజనాన్ని సృష్టించిన నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలోనూ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా భూమిని కేటాయించాలని ఆ లేఖలో కోరారు. రాష్ట్ర రాజధాని నగరంలోనూ .. జిల్లా కేంద్రాల్లోనూ పార్టీ కార్యాలయాలు నిర్మించేందుకు వీలుగా భూమిని కేటాయించాలన్నారు. తమ పార్టీకి రాష్ట్ర రాజధానిలో నాలుగు ఎకరాలు, జిల్లా కేంద్రాల్లో రెండు ఎకరాల్లో పార్టీ కార్యాలయం నిర్మించుకునేందుకు భూమిని మంజూరు చేయాలని కోరారు. ఆయన లేఖపై స్పందించిన సీఎస్.. అప్పటికప్పుడే జిల్లా కేంద్రాలకు సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే శ్రీకాకుళం సహా కొన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయం కోసం స్థలాన్ని అన్వేషణను వైసీపీ ముఖ్యనేతలు ప్రారంభించారు. ఈ దిశగా చర్యలూ ప్రారంభమయ్యాయి.

**శ్రీకాకుళం సెంటిమెంట్...**

పార్టీకి సెంటిమెంట్‌గా భావించి శ్రీకాకుళంలోనే తొలి శాశ్వత కార్యాలయాన్ని నిర్మించాలని వైసీపీ నేతలు పట్టుదలతో ఉన్నారు. చకచకా స్థలం సేకరించి, వేగంగా నిర్మాణాలు పూర్తి చేయాలని తహతహలాడుతున్నారు. దానిని ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం చేయించేందుకు ఇప్పటినుంచే అక్కడి నేతలు హడావుడి చేస్తున్నారు. ఈ కార్యాలయం కోసం జిల్లా కేంద్ర శ్రీకాకుళంలో కనీసం 2 ఎకరాలకు తక్కువ కాకుండా ప్రభుత్వ స్థలం కేటాయించాలని అధికారులకు ఓ ప్రభుత్వ పెద్ద హుకుం జారీచేసినట్లు సమాచారం. ఈ కార్యాలయంలో వీఐపీల లాంజ్, సమావేశ మందిరం, మీడియా లాంజ్‌తో పాటు ఓపెన్ ఆడిటోరియం ఉండేలా భవన నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. రాజధానిలో ఉంటున్న సదరు ముఖ్య నేత అక్కడ నుంచే ఈ జిల్లాలో పార్టీ కార్యాలయానికి స్థల సేకరణ ఎంతవరకు వచ్చిందో తెలుసుకొని వ్యవహారాలను చక్కబెడుతున్నట్లు సమాచారం. ఆ కీలక నేత ఇప్పటికే పలుసార్లు అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. శ్రీకాకుళంలో వంశధార ఇంజినీరింగ్ కార్యాలయంలో పాడుబడిన భవనం ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాన్ని, లేదా 80 ఫీట్ రోడ్డులోని దేవాదాయ శాఖకు చెందిన మరో విలువైన భూమిని చూపి, ఆ రెండింటిలో ఏదో కొ స్థలాన్ని వైసీపీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించేలా పావులు కదుపుతున్నట్లు తెలసింది. ఇక్కడ ఎకరం రూ. ఐదు కోట్లు పలుకుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పేదవాడికి జానెడు జాగా ఇవ్వాల్సివస్తే.. 'ఎక్కడుంది స్థలం' అనే అధికారులు.. ఇంత ఖరీదైన జాగాను ఒక పార్టీకి ఎలా కేటాయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

# మండలిలో ఝలక్!

(మొదటి పేజీ తరువాయి)

ఏ కమిటీ, ఏ దేశం మాతృభాషలో విద్యాబోధనవద్దని చెప్పలేదని పీడీఎఫ్ ఫ్లోర్‌లీడర్ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. రెండు మాధ్యమాలు అనుమతించాలని కోరారు. ఈవాదనకు బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ మద్దతు తెలిపారు. మాధ్యమం ఎంపికపై విద్యార్థులు, తల్లిదండ్రులకు స్వేచ్ఛనివ్వాలని, ఈ మేరకు బిల్లులో సవరణ చేయాలని కోరారు. చైర్మన్ ఓటింగ్ నిర్వహించగా సవరణకు 34మంది సభ్యులు మద్దతివ్వగా అధికారపార్టీకి మద్దతుగా కేవలం 9ఓట్లు మాత్రమే వచ్చాయి.

**ఎస్సీ కమిషన్‌పై...:** ఎస్సీకమిషన్ బిల్లును మంత్రి విశ్వరూప్ ప్రవేశ పెట్టారు. టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశం మొత్తం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతోందన్నారు. వైఎస్ కూడా ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపారని, కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ విజయలక్ష్మి కూడా వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించినట్లు తెలిపారు. వైసీపీ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఎస్సీ కమిషన్ బిల్లు వేరు, వర్గీకరణ వేరుని విశ్వరూప్ తెలిపారు. బిల్లు సవరణలపై ఓటింగ్ నిర్వహించగా, అనుకూలంగా 24మంది మద్దతు తెలిపారు. అధికారపార్టీకి 9మంది మాత్రమే మద్దతిచ్చారు. దీంతో ఈ బిల్లునూ అసెంబ్లీకి తిప్పి పంపాల్సి వచ్చింది.

## ఇలాగైతే రద్దు చేస్తామన్న మంత్రులు

ఇంగ్లీషు మీడియం, ఎస్సీ కమిషన్ బిల్లులపై ఉదయం నుంచే ఉత్కంఠ నెలకొంది. మండలి ఆమోదించకపోతే ఇవి చట్టరూపం పొందవు. బడ్జెట్ సమావేశాల దాకా ఆగాల్సి ఉంటుంది. బిల్లులు ఉపసంహరించుకొంటే ఆర్డినెన్స్ తేవచ్చు. కానీ, దీనివల్ల ప్రభుత్వానికి పరువు నష్టమన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో మండలిలో బిల్లుల ఆమోదానికి విపక్షాన్ని ఒప్పించేందుకు మంత్రులు దూకుడుగానే వెళ్లినట్లు సమాచారం. సహకరించకపోతే మండలిని రద్దు చేస్తామని కూడా హెచ్చరించినట్లు తెలిసింది. 'చేసుకొంటే చేసుకోండి. భయపడం' అని టీడీపీ నేతలు సమాధానం ఇవ్వడంతో మంత్రులు వెనుతిరిగారు. బిల్లులను ఆమోదింపచేసుకోవడానికి మండలి చైర్మన్ చాంబర్లో రెండుసార్లు ఉభయపక్షాల మధ్య చర్చలు జరిగాయి. మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి... టీడీపీ తరఫున మండలి పక్షనేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీలు జనార్దనరావు, దీపక్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం బిల్లులో మార్పులు చేస్తే దానికి సంబంధించి తమ మౌలిక ఉద్దేశం దెబ్బతింటుందని బుగ్గన వాదించారు. తామేమీ ఇంగ్లీష్ మీడియాన్ని వ్యతిరేకించడం లేదని, ఇంగ్లీష్ మీడియం లేదా తెలుగు మీడియం అన్న పదాలను చేర్చాలని మాత్రమే కోరుతున్నామని యనమల చెప్పారు. ఈ చర్చల్లోనే ఒక మంత్రి శాసన మండలి రద్దు చేస్తామని హెచ్చరించినట్లు తెలిసింది.

**గతంలో ఒకసారి రద్దు:** ఉమ్మడి రాష్ట్రంలో శాసన మండలి ఒకసారి రద్దయింది. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా దానిని రద్దు చేశారు. పత్రికాధిపతి రామోజీరావును శాసన మండలి తన ముందుకు పిలిపించిన పరిణామం ఆ రద్దుకు దారి తీసింది. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దానిని పునరుద్ధరించారు. మండలిలో ప్రస్తుతం టీడీపీకి ఉన్న మెజారిటీ 2021లో మారనుంది. అప్పటికి టీడీపీ సభ్యులు పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేస్తారు. ఆ స్థానంలో అధికార పక్ష ఎమ్మెల్సీలు రావడానికి అవకాశం ఉంది.

## చలికాలం

| కేంద్రం | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| అనంతపురం | 17.2 | 29.8 |
| హైదరాబాద్ | 18.7 | 28.9 |
| కర్నూలు | 20.4 | 32.0 |
| విశాఖపట్నం | 20.4 | 30.0 |
| విజయవాడ | 21.0 | 30.9 |
| ఒంగోలు | 21.6 | 30.7 |
| చిత్తూరు | 22.5 | 28.5 |

## తేలికపాటి వర్షాలు

విశాఖపట్నం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతం నుంచి కోస్తాపైకి తూర్పుగాలులు వీస్తున్నాయి. అదే సమయంలో ఉత్తరాది నుంచి చలిగాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి కోస్తా, రాయలసీమల్లో అనేక చోట్ల మేఘాలు ఆవరించి చలి వాతావరణం నెలకొంది. తూర్పుగాలుల్లో తేమ వుండడంతో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిశాయి. రానున్న ఇరవై నాలుగు గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాది నుంచి వీస్తున్న గాలులతో చలి పెరిగి రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో చలి మరింత పెరుగుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు.





పౌరసత్వ బిల్లు రద్దు కోరుతూ మచిలీపట్నం ముస్లిం ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో భారీర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్ వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించి, డీఆర్వో ఎ.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. - ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం

## మండలిలో సవాళ్లు.. ప్రతిసవాళ్లు

- లోకేశ్ వర్సెస్ వెలంపల్లి

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): తిరుమలలో దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తున్న అంశం శాసనమండలిలో మంటలు పుట్టించింది. ఈ అంశంపై దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, టీడీపీ ఎమ్మెల్సీ లోకేశ్ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో.. ప్రభుత్వం టీటీడీపై భక్తులకు విశ్వాసం పోగొట్టడానికి, మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తోందని టీడీపీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ఆరోపించారు. అన్యమత ప్రచారం భారీగా పెరిగిందన్నారు. టీటీడీ వెబ్‌సైట్‌లో శ్రీయేసయ్య పదాలు కనిపిస్తున్నాయని గుర్తుచేశారు. కొండపై అన్యమత ప్రచారం జరుగుతోందని ఆక్షేపించారు. దీన్ని మంత్రి వెలంపల్లి ఖండించారు. శ్రీ యేసయ్య అనేపదం కూడా గూగుల్ తప్పిదం వల్ల వచ్చిందన్నారు. కొండపై శిలువ ఉందని సోషల్ మీడియాలోనే సృష్టించారని.. ఈ వ్యవహారంలో టీడీపీ కార్యకర్తను అరెస్టు చేశామని, దీనివెనుక లోకేశ్ ఉన్నారని ఆరోపించారు. నిరాధారంగా, అనవసరంగా తనపై ఆరోపణలు చేయడం ఏమిటని లోకేశ్ మండిపడ్డారు. సాక్ష్యాధారాలు ఉంటే నిరూపించాలని.. లేదంటే మంత్రి రాజీనామా చేస్తారా అని నిలదీశారు. కొండపై ఎలాంటి శిలువ లేదని.. ఉందని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే మీరు రాజీనామా చేస్తారా అని మంత్రి సవాల్ విసిరారు. సభ్యుల నినాదాల నడుమ చైర్మన్ షరీఫ్ సభను వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమయ్యాక మంత్రి క్షమాపణ చెప్పాలని టీడీపీ సభ్యులు పట్టుబట్టారు. చైర్మన్ జోక్యం చేసుకుని.. మంత్రి మాట్లాడేటప్పుడు లోకేశ్ పేరు ప్రస్తావించడం సముచితం కాదన్నారు. సభలో హుందాగా వ్యవహరించాలని సూచించారు.



స్వాధీనం చేసుకున్న కత్తులు

## 3982 కోడికత్తులు స్వాధీనం

- 'తూర్పు'లో తయారీదారు అరెస్ట్

కాకినాడ క్రైం, డిసెంబరు 17: తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవు మండలం సీతారాంపురంలో కోడి పందేలకు ఉపయోగించే కత్తులు తయారు చేస్తున్న కార్ఖానాపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. రూ.12 లక్షల విలువైన 3982 కత్తులను స్వాధీనం చేసుకున్నారు. తయారీదారుడు కామాడి సోమరాజును అరెస్టు చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలో విక్రయించేందుకు నిందితుడు ఈ కత్తులను తయారు చేసినట్లు కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (ఎస్‌హెచ్‌వో) కరణం కుమార్ తెలిపారు.

## రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

దేశ ఆర్థికాభివృద్ధి మంద గమనంలో నడుస్తోందనడాన్ని కొట్టి పారేయలేం. అయితే, రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి పుంజుకుంటుంది. సగానికి పైగా రాష్ట్రాల అభివృద్ధి 5% కంటే తక్కువగా ఉంది. రాష్ట్రాల కోరిక మేరకు 1,080 వస్తువులపై జీఎస్టీని ఎత్తివేశాం.

**- రామ్ మాధవ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి**



తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు

## ఫీజుల కోసం కదంతొక్కిన విద్యార్థులు

గజపతినగరం, డిసెంబరు 17: ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం జిల్లా గజపతినగరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామోహనరావు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో పిల్లలను బడికి పంపిస్తే చాలు.. మిగిలినవన్నీ తానే చూసుకుంటానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారని, అధికారంలోకొచ్చాక వాటన్నింటినీ విస్మరించారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే ఈనెల 19న వేలాది మంది విద్యార్థులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## హెల్మెట్ లేదని లారీ డ్రైవరుకు ఫైన్?!



జరిమానాకు గురైన లారీ, డ్రైవరు

భీమవరం, డిసెంబరు 17: 'హెల్మెట్ వయలేషన్' పేరిట లారీ డ్రైవర్‌కు వంద రూపాయల జరిమానా విధించి అందరినీ విస్తుపోయేలా చేశారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పోలీసులు. భీమవరం వన్‌టౌన్ ప్రాంతంలో పోలీసులు ఈ నెల 13న వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా టి.కె.నారాయణ అనే లారీ డ్రైవరుకు.. రూ.100 జరిమానా(యూజర్ చార్జీలతో కలిపి రూ.135) విధిస్తూ.. మంగళవారం చలానా పంపారు. అందులో హెల్మెట్ లేదన్న కారణం పేర్కొనడంతో అందరూ విస్తుపోయారు. అయితే.. లారీ రోడ్డు నిబంధనలు పాలించలేదంటూ పేర్కొనాల్సిన చోట పొరపాటున హెల్మెట్ అని పేర్కొనడంతో ఈ గందరగోళం ఏర్పడింది.

# 5లక్షల పింఛన్లు ఔట్!

(మొదటి పేజీ తరువాయి)

ఏ పింఛనూ అందదు! అలాగే, కొద్ది జీతాలకు పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, వీవీవోలు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కుటుంబాల్లో పింఛనుకు అర్హులున్నా ఇకపై అనర్హుల కిందలెక్కే! వాస్తవానికి, రాష్ట్రప్రభుత్వం సామాజిక పింఛన్ల సైజును పెంచింది. అర్హతా నిబంధనలనూ భారీగానే సడలించింది. ఇంతచేసి, ఈవిధంగా అర్హతలను నిర్ణయించినా.. అనర్హులు మిగిలే ఉన్నారన్న ఆలోచన ప్రభుత్వంలో మొదలయింది. అటువంటి వారిని ఏరివేసే పని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని నిక్కచ్చిగా అమలు చేయాలని చూస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 54లక్షలమందికి వివిధ రకాల పింఛన్లు అందుతున్నాయి. అందులో 5లక్షలుదాకా ఏరివేతకు గురవుతాయని భావిస్తున్నారు. అందుకోసం పెట్టిన కొన్ని నిబంధనలు పేద వర్గాల్లోనూ, చిన్న ఉద్యోగ శ్రేణుల్లోనూ భయాందోళనలను పెంచుతున్నాయి. రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చెరో లక్ష మంది ఉండగా వీఏవోలు, ఆశాలు కలిపి 60వేల మంది దాకా ఉంటారు. ఏరివేత మొదలయితే తక్షణం దెబ్బ వీరిపైనే పడనుంది.

**కొత్తా.. కోతా..**

కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్ రూ.250 పెంచి రూ.2250 ఇస్తూ నాలుగేళ్లలో రూ.3వేల వరకు పెంచుతామని ఉత్తర్వులు ఇచ్చారు. పెన్షన్‌ను రూ.250 కలిపి ఇవ్వడం మాత్రమే అమలు చేసిన ప్రభుత్వం.. అదే ఉత్తర్వుల్లో 60ఏళ్ల వయస్సున్నవారికి ఇస్తామన్న ఆదేశాలను అమల్లోకి తీసుకురాలేదు. పాదయాత్రలోనూ, ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్ పింఛన్లపై ఇచ్చిన హామీల మేరకు కొత్తగా సుమారు 10లక్షలు వరకు ఇవ్వాల్సి రావొచ్చునని అంచనా. ఈనెల 13న విడుదలయిన పింఛన్ల మంజూరుకు సంబంధించి మార్గదర్శకాలు కొత్తవారిని ఉద్దేశించే జారీ చేసినట్టు అధికారులు ప్రకటించారు. అదే నిజమయితే ఇబ్బంది లేదు. కానీ, కొత్తవారికి ఇవ్వడానికి, ఇప్పటికే అందుకొంటున్నవారికి కోత పెడతారని, పింఛన్ల అమలుపై 'జగన్ మార్కు' కోసమే ఇదంతా చేస్తున్నారన్న ప్రచారం సర్వత్రా బలపడుతోంది.

**ఇంటింటా తనిఖీలు**

పింఛన్లు పొందేందుకు కుటుంబ ఆదాయ పరిమితి పెంచారు. గతంలో ఒక్కో కుటుంబ వార్షికాదాయం గ్రామాల్లో నెలకు రూ.5వేల లోపు, పట్టణాల్లో రూ.6వేల లోపు ఉండాలని నిబంధనలు ఉండగా... తాజాగా గ్రామాల్లో రూ.10వేలు , పట్టణాల్లో రూ.12వేలలోపు ఉన్నవారికి అర్హత కల్పించారు. తాజా మార్గదర్శకాల ప్రకారం పింఛన్లు పొందుతున్నవారి స్థితిని వలంటీర్లు, సరిపోల్చుతున్నారు. కొత్త దరఖాస్తులతో పాటు పింఛను తీసుకొంటున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది.. పన్నులు కడుతున్న కుటుంబమా.. అనేది ఐటీశాఖ నుంచి నివేదికలు తెచ్చుకొన్నారు. 10ఎకరాలు పైబడి భూములున్న వారివివరాల కోసం రెవెన్యూ శాఖను సంప్రదించారు. సొంత కారున్న వారి గురించి రవాణాశాఖను అడిగారు. కరెంటు బిల్లు ఎంత కడుతున్నారనే చార్జీల వివరాలను విద్యుత్ శాఖ నుంచి తీసుకున్నారు. ఈ వివరాలతో నివేదిక తయారుచేసి గ్రామ సచివాలయాలకు అందజేశారు. ఈ డేటా ఆధారంగా వలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలోని కుటుంబాల దగ్గరకెళుతున్నారు. ఇంటింటికీ వెళ్లి, పింఛన్లు ఎవరికి అందుతున్నాయి..కుటుంబంలో ప్రభుత్వఉద్యోగి లేక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి లేక ఆశాలు లేక అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారా అంటూ తనిఖీ చేపడుతున్నారు. తమ దగ్గర ఉన్న డేటాతో ఆ వివరాలను సరి చూసుకుంటున్నారు. అనంతరం కుటుంబ యజమాని నుంచి ధ్రువీకరణ తీసుకొంటున్నారు. ఎందుకు తమ సంతకాలు తీసుకొంటున్నారో తెలియక, ఇకపై పింఛను రాదేమోనన్న భయంతో అక్కడక్కడా సిబ్బందిని పెన్షన్‌దారులు నిలదీస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో గొడవకు దిగుతున్నారు. అధికారంలోకి వస్తే.. పింఛను రూ.మూడు వేలు ఇస్తామని చెప్పి, రూ. 2,225లే ఇస్తూ.. ఇప్పుడు ఆ సాయమూ లాగేసుకొంటారా అని వాపోతున్నారు.

కన్నవారి చేతిలోనే

## కడతేరాడు!

- తాగొచ్చి.. తల్లిని చితకబాదిన సుపుత్రుడు
- నడిరోడ్డుపై చీర లాగి దుశ్శాసన పర్వం
- అనంతలో దారుణం

హిందూపురం, డిసెంబరు 17: పూటుగా తాగొచ్చి తల్లిని చితకబాదాడు. ఇదేం ఉన్మాదమని తండ్రి నిలదీస్తే అతడిని కూడా బయటకీడ్చేశాడు. నడిరోడ్డుపై తల్లి చీర లాగి దుశ్శాసన పర్వం సాగించాడు. చివరికి అదే చీరతో కడతేరాడు. అనంతపురం జిల్లా లేపాక్షి మండలం శిరివరంలో మంగళవారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. లేపాక్షి మండలం శిరివరం ఎస్సీ కాలనీకి చెందిన కదిరమ్మ, నరసింహప్ప రెండో కుమారుడు నారాయణస్వామి(33) బెంగళూరులో బేల్దారి పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇతడికి పదేళ్ల కిందట వివాహమైంది. భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో బెంగళూరులో ఉంటూ స్వగ్రామానికి వచ్చినప్పుడల్లా తల్లిదండ్రులతోపాటు భార్యతో తరచూ గొడవపడేవారు. నారాయణస్వామి వేధింపులు తాళలేక అతడి భార్య పార్వతమ్మ కొద్దిరోజుల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. బెంగుళూరు నుంచి సోమవారం సాయంత్రం శిరివరం వచ్చిన నారాయణస్వామి మద్యం సేవించి తండ్రి లేని సమయంలో ఇంట్లో ఉన్న తల్లిని విచక్షణారహితంగా చితకబాదాడు. తండ్రి నరసింహప్ప ఇంటికి చేరుకుని జరిగిన విషయంపై కొడుకును నిలదీశాడు. దీంతో ఆవేశంతో ఊగిపోయి తండ్రిపై దాడికి తెగబడ్డాడు. తల్లి వచ్చి ఇద్దరినీ విడిపించే ప్రయత్నం చేసింది. దీంతో రెచ్చిపోయిన నారాయణస్వామి తల్లి చీరను రోడ్డుపైనే లాగి తన మెడకు చుట్టుకున్నాడు. అవమానం భరించలేక కోపంతో తల్లిదండ్రులు అదే చీరను అటూఇటూ లాగడంతో నారాయణస్వామి మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధరణికిశోర్ తెలిపారు.



## 5 కోట్ల ఉద్యోగాలు సృష్టించేందుకు మిషన్

దేశంలో 5 కోట్ల ఉద్యోగాలు సృష్టించేందుకు మిషన్‌ను ఏర్పాటు చేశాం. దేశ ఆర్థికాభివృద్ధి కోసమూ ప్రత్యేక చర్యలు చేపట్టాం. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం. దేశ ఆర్థికాభివృద్ధితో పాటు భద్రత కూడా ముఖ్యం.

**- నితిన్ గడ్కరీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి**

ఆహార ప్రియులూ

## ఆరోగ్యం జాగ్రత్త!!

- ప్యాకేజ్డ్ ఫుడ్‌తో ప్రమాదం : సీఎస్ఈ

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : చిప్స్, నమ్కీన్స్, శాండ్‌విచ్, బర్గర్, పిజ్జా.. పేర్లు చెబుతుంటేనే నోరూరుతోంది కదూ!! ప్రముఖ కంపెనీలకు చెందిన ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తులు, ఫాస్ట్ ఫుడ్‌లలో ఉప్పు, కొవ్వు మోతాదు ప్రమాదకర స్థాయిలో ఉందని పర్యావరణ ఉద్యమ సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్(సీఎస్ఈ) తెలిపింది. పలు ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తులు, ఫాస్ట్ ఫుడ్‌ల శాంపిళ్లలోని పోషక విలువల సమాచారం తెలుసుకునేందుకు జరిపిన ప్రయోగ పరీక్షల్లో ఈవివరాలు వెలుగుచూసినట్లు పేర్కొంది. ఆహార ఉత్పత్తుల్లో ఉప్పు, కొవ్వు, కార్బోహైడ్రేట్ల మోతాదు ఎంతమేర ఉండాలనే దానిపై భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఇప్పటికే ఓ ముసాయిదాను రూపొందించిందని సీఎస్ఈ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ తెలిపారు. అయితే, దాన్ని అమలు చేయకుండా ఆహార ఉత్పత్తి రంగం మోకాలడ్డుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, సీఎస్ఈ అధ్యయన నివేదిక నేపథ్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పందించింది. జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తుల్లో పోషక విలువల మోతాదుపై రూపొందించిన ముసాయిదాను ప్రజల సలహాలు స్వీకరించేందుకు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. పాఠశాలలు, వాటి చుట్టూ 50 మీటర్ల పరిధిలో జంక్‌ఫుడ్ విక్రయాలు జరగకుండా చూడాలని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.

## ఆర్టీఐ–సీజెఐ

సమాచార హక్కు చట్టం గురించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాబ్డే చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార కమిషనర్లను నియమించకుండా దురుద్దేశంతో వ్యవహరిస్తున్నాయంటూ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదిస్తున్న సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి నోట ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. 'కొందరు తమ లెటర్‌హెడ్‌మీద ఆర్టీఐ యాక్టివిస్ట్ అనీ, ఆర్టీఐ కన్సల్టెంట్ అనీ ముద్రించుకుంటున్నారు. ఇదేమైనా వృత్తా?, సంబంధం ఉన్నవారు అడిగితే అర్థం ఉంది, ఎవరుపడితే వారు ఏది పడితే అది అడిగిస్తే ఎలా?' అన్నారాయన. ఆర్టీఐ అర్జీలమీద వడబోత ఉండాలనీ, దుర్వినియోగానికి అడ్డుకట్టవేసే మార్గదర్శకాలు తయారుకావాలన్నారు సీజెఐ. ఆర్టీఐ దుర్వినియోగమవుతున్నట్టుగా నిర్ధారించే అధికారిక డేటా ఏమీ లేనందున, సీజెఐ తన దృష్టికి వచ్చిన దుర్వినియోగాన్ని కాస్తంత వివరించి ఉంటే బాగుండేది.

సద్వినియోగం, దుర్వినియోగాల సంగతి అటుంచితే, అసలు దీని వినియోగం ఏ స్థాయిలో ఉన్నదో సీజెఐకు తెలియకపోదు. అడిగిన సమాచారాన్నంతా ప్రభుత్వ విభాగాలు ఇస్తున్నాయో, మోకాలడ్డుతున్నాయో, నిన్నమొన్నటివరకూ ఆయన కార్యాలయమే ఈ విషయంలో ఏ విధంగా వ్యవహరించిందో ఆయనకు తెలియనిది కాదు. ఆర్టీఐ కారణంగా ఉద్యోగులు విధులు నిర్వహించలేకపోతున్నారనీ, ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడిపోతున్నారని బాబ్డే అభిప్రాయం. సమాచారంతో ప్రత్యక్ష సంబంధం లేనివారు దీనిని అస్త్రంగా వాడుకుంటూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని అన్నారాయన. అందువల్ల, ఈ దుర్వినియోగాన్ని నివారించడానికి ఆర్టీఐ ద్వారా ఎవరుపడితే వారు సమాచారాన్ని అడగకుండా ప్రభుత్వాలు ఇకపై అర్హతలు నిర్ణయించాలన్నమాట. సీజేఐకి వ్యాఖ్యల సందర్భంగా ప్రశాంత్ భూషణ్ ఉదహరించిన అంశం బావుంది. ఎన్నికల బాండ్ల నుంచి అధికార పార్టీ గరిష్ఠంగా లబ్ధిపొందిన విషయం ఆర్టీఐద్వారానే వెలుగుచూసిన సంగతి తెలిసిందే. రాజకీయపార్టీలేవీ ఎన్నికలబాండ్ల ద్వారా తమకు ఎంత సమకూరిందీ చెప్పవు కనుక, ఆర్టీఐ ద్వారానే ఈ సమాచారం తెలుస్తుందనీ, అలాగే, ఆ విధంగా నిధులు సమకూర్చిపెట్టిన ఒక బడాపారిశ్రామికవేత్త కాంట్రాక్టు అందుకున్న విషయమూ ఆర్టీఐ ద్వారానే తెలుస్తుందనీ, ఈ రెండు వేర్వేరు అంశాల్లోనూ సంబంధం లేని వ్యక్తులే సమాచారం అడగవచ్చుననీ, అధికారంలో ఉన్నవారి నుంచి వేధింపులకు గురవుతామన్న భయంవల్ల ప్రత్యక్ష సంబంధం ఉన్నవారు అడగరని అన్నారాయన. ఈ తరహా క్విడ్‌ప్రోకోలను ఛేదించగలిగే శక్తి ప్రజలకు ఇస్తున్నది ఆర్టీఐ.

ప్రజలకు సమాచారం తెలియచేయాలంటే పాలకులు మా చెడ్డ చిరాకు. తమ నిర్ణయాలు, చర్యలు రహస్యంగా అమలుకావాలనుకుంటారు. అందించాల్సిన సమాచారాన్ని అనేకానేక కారణాలు చూపుతూ కాదనడమూ, వడబోయడమూ అటుంచితే, ఈ హక్కుకు సంకెళ్ళు వేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం సమాచారహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ఏడాదిపాటు ప్రయత్నించి, మలివిడత అధికారంలోకి రాగానే ఆ పని పూర్తిచేసింది. కమిషనర్ల జీవితాలు, జీతాలు, హోదాలు, పదవీకాలాలు ప్రభుత్వ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడేట్టు మార్చింది. రాష్ట్రపతి నుంచి రాష్ట్రాల ఏలికలవరకూ అందరూ ఈ సవరణలకు అండగా నిలిచారు.

సమాచారం వెల్లడికావడం వల్ల జీవితాలు తలకిందులైపోయి, జైళ్ళకు పోయిన సామాన్యులు ఎక్కడైనా ఉన్నారా? ఆ ప్రమాదం ఉంటే గింటే అధికారులు, ప్రభుత్వ పెద్దలకే కనుక రహస్యాలను విప్పనివ్వరు. కేవలం పదిరూపాయలతో ప్రతీ కోనకిస్కా మా ఉద్యోగాలకు, పదవులకు ఎసరుపెడుతున్నాడని వారి బాధ. ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు పాలకులకు మరో దారిచూపాయి. బాబ్డే భావించిన రీతిలో సమాచారాన్ని కోరడం వెనుక కొందరికి దురుద్దేశాలు ఉండవచ్చు, దుర్వినియోగమూ చేయవచ్చు. అటువంటి వ్యక్తులను, ఘటనలను గుర్తించి కేసులు పెట్టడమో, శిక్షలు వేయడమో జరగాలి కానీ, సమాచారాన్నిచ్చే ప్రక్రియకు కొత్త ఆంక్షలు, వడబోతలు చేర్చకూడదు. భావప్రకటనా స్వేచ్ఛ మాదిరిగానే ఆర్టీఐ ప్రజల మౌలిక హక్కు. ప్రాథమికహక్కు కాబట్టే, స్వీకర్తలకు తత్సంబంధిత అంశంతో ప్రత్యక్ష సంబంధం ఉండాలన్న నియమ నిబంధనలేవీ చట్టంలో విధించలేదు. తమ ప్రభుత్వాలు, ప్రతినిధులు ఏం చేస్తున్నారో తెలుసుకొనే హక్కు దేశంలోని ప్రతీ ఒక్కరికీ ఉన్నదని సుప్రీంకోర్టు గతంలో వ్యాఖ్యానించింది. అయినా, తప్పుచేసినవారినే కదా ఎవరైనా బ్లాక్‌మెయిల్ చెయ్యగలిగింది. నిజాయితీ పరులైన అధికారులకు నిజానికి ఆర్టీఐ కొండంత అండ. దీనిని బూచిగా చూపి, ప్రభుత్వ పెద్దల అక్రమాలకు వత్తాసు పలకకుండా తప్పించుకోవచ్చు. ఇప్పుడు అర్హతలు, తాహతులు, హక్కులు అంటూ అర్జీదారులపై ఆంక్షలు విధిస్తే ప్రతీ అర్జీని తిరగ్గొట్టేందుకు ఏలికలకు ఎక్కడలేని అవకాశమూ చిక్కుతుంది.

# హిందూత్వ బాద్‌షాను అడ్డుకోగలరా?

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

దేశ రాజకీయాల్లో అమిత్ షా ఒక మహాశక్తిగా కనిపిస్తున్నారు. గత ఆరునెలల్లో ఆయన హోంమంత్రిగా తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న ప్రసంగాలు, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులూ చూస్తుంటే హిందూత్వ విషయంలో ఆయన ఒకప్పటి అడ్వాణీని, ఇప్పటి నరేంద్రమోదీని మించిపోతున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పార్లమెంట్‌లో ఇప్పుడు నరేంద్రమోదీ లేని లోటును ఎవరూ పెద్దగా గమనించడం లేదు. కాని అమిత్ షా సర్వం తర్యామిలా కనపడుతున్నారు. ఎక్కడ గొంతు పెంచాలో, ఎక్కడ తగ్గించాలో, ఎప్పుడు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయాలో ఆయనకు బాగా తెలుసునని అర్థమవుతోన్నది. ఆయన ప్రసంగం ముగిసినపుడల్లా జై శ్రీరాం... , భారత మాతాకీ జై, వందేమాతరం అన్న నినాదాలతో పార్లమెంట్ ప్రతిధ్వనిస్తోంది. పార్లమెంట్ ఇవాళ హిందూత్వ శక్తులకు ప్రాబల్యం ఉన్న వేదిక అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.

గత వారం అమిత్ షా ఆగమేఘాలపై పౌరసత్వ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిన తీరు దేశ వ్యాప్తంగా ఒక వర్గంలో అభద్రతా భావాన్ని పురిగొల్పి కొన్ని చోట్ల హింసాకాండకు, పోలీసుల లాఠీ ఛార్జికి కూడా దారి తీసింది. అయినా అమిత్ షా చెక్కుచెదరలేదు. జార్ఖండ్ లో జరిగిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగిస్తూ 'మరో నాలుగు నెలల్లో అయోధ్యలో ఆకాశాన్నంటే గోపురం ఉన్న రామమందిరాన్ని నిర్మిస్తాం.'. అని ప్రకటించారు.

ఇవాళ అమిత్ షా వ్యాఖ్యలు, చేపడుతున్న చర్యలు చూస్తుంటే కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి ఉన్న ప్రాధాన్యతలేమిటో అర్థమవుతోంది. అవును, బీజెపికి ఉన్న బలం, బలహీనత హిందూత్వ అని చెప్పక తప్పదు. నిజానికి 1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ 1989లో పాలంపూర్‌లో రామజన్మభూమిపై ఉద్యమం నిర్వహించాలని తీర్మానించిన తర్వాతే బలోపేతం అయింది. ఒకప్పుడు రెండు సీట్లే గెలుచుకున్న బిజెపి తర్వాతి కాలంలో రామజన్మభూమి ఉద్యమం మూలంగా తన సీట్లను పెంచుకుంటూ వచ్చింది.

ఆనాడు బిజెపికి నేతృత్వం వహించిన నాయక ద్వయం అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అడ్వాణీలకూ, ప్రస్తుతం నేతృత్వం వహిస్తున్న నరేంద్ర మోదీ, అమిత్ షాలకూ చాలా తేడా ఉన్నది. అడ్వాణీ రాం రథయాత్ర చేపడుతున్న సమయంలో ఆయనకూ వాజపేయికీ మధ్య రాజకీయ వైరుధ్యం ఉన్నదన్న ప్రచారం జరిగింది. వాజపేయిని ఉదారవాదిగా, అడ్వాణీని కరడుగట్టిన మతతత్వవాదిగా అభివర్ణించారు. ఆతర్వాతి కాలంలో సంకీర్ణ ప్రభుత్వాల ఆవశ్యకత ఏర్పడడం, అడ్వాణీతో పోలిస్తే మంచి పార్లమెంటేరియన్‌గా, అజాత శత్రువుగా వాజపేయి గౌరవం సంపాదించుకోవడంతో వాజపేయికే ప్రధానమంత్రి అయ్యే అవకాశం లభించింది. ఆ తర్వాత కూడా అడ్వాణీ తాను కూడా కరడుగట్టిన మతతత్వవాదిని కానని నిరూపించేందుకు చాలా ప్రయత్నాలు చేశారు. వాజపేయి తర్వాత ప్రధాని కావాలంటే వివిధ పార్టీల ఆమోదయోగ్యత అవసరమని ఆయన భావించారు. ఉదారవాదిగా మారాలనే అతి ప్రయత్నాల్లో భాగంగా ఆయను పాకిస్థాన్ వెళ్లి జిన్నా ను ప్రశంసించడంతో సంఘ్ కూడా ఆయనను వ్యతిరేకించింది. క్రమంగా ఆయన కాళ్ల క్రింద నేల కూడా కరిగిపోయింది.

విచిత్రమేమిటంటే వాజపేయితో పోలిస్తే ఒకప్పుడు కరడుగట్టిన మతతత్వవాదిగా గుర్తింపు పొందిన లాల్ కృష్ణ అడ్వాణీ ఇవాళ నరేంద్రమోదీ తో పోలిస్తే నిజంగా ఉదారవాదియే అని చెప్పవచ్చు. నిజానికి అడ్వాణీ హోంమంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా ఉన్నంత కాలం ఆర్‌ఎస్ ఎస్ ఎజెండాను పెద్దగా అమలు చేయలేకపోయారు. ఏ రామజన్మభూమి కోసం ఆయన ఉద్యమం నిర్వహించారో ఆ జన్మభూమి విషయంలో ఆయన హయాంలో ఒక్కడుగు కూడా ముందుకు పడలేదు. ఇక బిజెపి ఎజెండాలో జనసంఘ్ కాలం నుంచీ ఉన్న మిగతా కీలకాంశాల గురించి పట్టించుకునేవారే కనిపించలేదు.

మోదీ, ఆయనకు అండగా నిలిచి, విజయ సారథిగా వ్యవహరించిన అమిత్ షా ఇద్దరూ ఒకప్పటి వాజపేయి, అడ్వాణీలతో పోల్చదగిన వారే. కానీ వాజపేయి, అడ్వాణీలో లేని ఐక్యత, భావ సారూప్యత మోదీ, అమిత్ షాల్లో ఉన్నది. ఇందుకు ఇద్దరూ గుజరాత్ కు చెందిన వారే కావడం మాత్రమే కాదు, ఆలోచనల్లో, అమలులో, వ్యూహరచనలో ఇద్దరూ ఒకే రకంగా వ్యవహరించగలరని వారు వేస్తున్న అడుగులను బట్టి స్పష్టమవుతోంది. నరేంద్రమోదీ ఢిల్లీ రావడానికి కొద్ది రోజుల ముందే అమిత్ షా ఢిల్లీ రావడం, మోదీని ప్రచార సారథిగా నియమించినపుడే అమిత్ షా పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం, యుపిలో అత్యధిక సీట్లు గెలిపించడం ద్వారా మోదీ ప్రధాని అయ్యేందుకు దోహదం చేయడం, ఆతర్వాత పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి పార్టీని వివిధ రాష్ట్రాల్లో విస్తరించి, చివరకు రెండవ సారి మోదీ అధికారంలోకి వచ్చేందుకు దోహదం చేయడం ఇద్దరి మధ్యా ఐక్యతను స్పష్టం చేస్తున్నాయి. రెండవ సారి మోదీ ప్రధాని కాగానే అమిత్ షా హోంమంత్రి చేపట్టడం దేశంలో నంబర్ టూ ఎవరో చెప్పడానికి ఒక సంకేతం. తర్వాతి కాలంలో ఎవరు ప్రధానమంత్రి కాగలరో అన్నదానికి కూడా ప్రస్తుత పరిణామాలు ఒక సంకేతమని చెప్పక తప్పదు. అయితే వాజపేయి హయాంలో హోంమంత్రిగా ఉన్న అడ్వాణీ తాను వాజపేయి తర్వాత ప్రధాని కాగలనని కలలు కన్నారు. మరి అమిత్ షా ప్రధాని కాగలరా.. లేదా అన్నది భావి పరిణామాల ఆధారంగా నిర్ణయమవుతుంది.




**మోదీ, అమిత్ షాలు ప్రతిపక్షాలకు ఒక సిద్ధాంతపరమైన సవాలును విసిరారు. ఈ సవాలును ప్రతిపక్షాలు స్వీకరిస్తాయా లేదా అన్నది అనుమానమే. భారతీయ జనతా పార్టీ విధానాలను ప్రజలు ఆమోదిస్తారా లేదా అన్నది వేరే విషయం. బిజెపికి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షాలు బలమైన సైద్ధాంతిక పోరాటాన్ని చేయగలిగిన శక్తిని సమకూర్చుకోగలుగుతాయా లేదా అన్నదే ప్రధాన ప్రశ్న.**

నిజానికి 2014లో మోదీ అవినీతి రహిత ప్రభుత్వం ఏర్పాటు చేయడం, అభివృద్ధి, ఉపాధి కల్పన అన్న నినాదాల ఆధారంగా ప్రధానంగా ఎన్నికల ప్రచారం చేపట్టినప్పటికీ ఆయనకు పూర్తిగా హిందూత్వ నినాదాన్ని చేపట్టవలిసిన అవసరం రాలేదు. మోదీ గుజరాత్ నేపథ్యం ఎలాంటిది అంటే తాను హిందూత్వ వాదిని అని పైకి ప్రస్ఫుటంగా చెప్పుకోనవసరం లేదు. నేపథ్యమే కాదు, హావభావాల్లో, శైలిలో, ఆచరణలో ఆయనకు అవసరమైనప్పుడల్లా హిందూత్వ ప్రతినిధిగా ప్రజలను మెప్పించగల సామర్థ్యం ఉన్నది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక అడ్వాణీ ఉదారవాదిగా మారినట్లే అమిత్ షా హోంమంత్రి అయ్యాక మోదీ కొందరికి ఉదారవాదిగా కనిపిస్తున్నారు. ఇది పూర్తిగా నిజం కాకపోవచ్చు అయితే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదటి ఐదేళ్లలో అమలు చేయలేకపోయిన హిందూత్వ ఎజెండా ను రెండవ సారి అధికారంలోకి వచ్చాక అమిత్ షా ద్వారా అమలు చేయగలుగుతున్నారు. మోదీ మొదటి అయిదేళ్లలో తీసుకున్న పెద్ద నిర్ణయం పెద్ద నోట్ల రద్దు మాత్రమే. కాని అమిత్ షా హోంమంత్రి పదవి చేపట్టగానే బ్యాటింగ్ మొదలు పెట్టారు. ఆరునెలల్లోనే ఆయన ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్ విభజన, ట్రిపుల్ తలాక్ రద్దు, చివరగా పౌరసత్వ సవరణ వంటి నిర్ణయాల ద్వారా మోదీ కంటే ఎక్కువగా హిందూత్వ వాదాన్ని భుజాన వేసుకున్న నాయకుడుగా మారిపోయారు. రామజన్మభూమి వివాదం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత ఎక్కడా గొడవలు జరగకుండా హోంమంత్రిగా అమిత్ షా వ్యవహరించారని కూడా ప్రశంసిస్తూ వ్యాసాలు వచ్చాయి.

ఇవాళ పార్లమెంట్ లో. కీలకమైన బిల్లులన్నీ ప్రవేశపెడుతూ, ప్రతిపక్షాలను ఒంటి చేత్తో ఎదుర్కొంటూ అమిత్ షా యే కనపడుతున్నారు. మొదటి దశలో మోదీ సర్కార్ అన్న నేతలే ఇప్పుడు మోదీ షా సర్కార్ అని అంటున్నారు. పౌరసత్వ బిల్లు చర్చకు వచ్చినప్పుడు అమిత్ షా ప్రసంగించిన తీరుకూ, సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ప్రసంగించిన తీరుకూ పెద్ద తేడా ఏమీ కనపడలేదు. ఒకప్పుడు సంఘ్ నిర్వహించిన ఉద్యమాల ద్వారా బలోపేతమైన బిజెపి తర్వాతి కాలంలో సంఘ్ ను మర్యాదకరమైన దూరంలో పెట్టింది. ఇప్పుడు సంఘ్ కూ, బిజెపికీ మధ్య సరిహద్దు రేఖలు పూర్తిగా చెరిగిపోయాయని చెప్పక తప్పదు. అమిత్ షా ఇంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం వెనుక మోదీ హస్తం లేదని చెప్పలేం కాని అదే సమయంలో అమిత్ షా తక్కువ హిందూత్వ వాది మాత్రం కాదు. మోదీ ఆశీస్సులతో వెలువడిన అమిత్ షా జీవిత కథ చదివిన వారికి బాల్యంలోనే ఆయన రామాయణ మహాభారతాలు చదివారని, ఆయన ఇంటికి అరబిందో ఘోష్ లాంటి అతి వాద నేతలు వచ్చేవారని తెలుస్తోంది. అంటే అమిత్ షా ఉద్దేశ పూర్వకంగా తాను మోదీ కంటే తక్కువ హిందూత్వ వాదిని కానని చెప్పేందుకు, తద్వారా పార్టీలోనూ, సంఘ్ లోనూ ఆమోదయోగ్యత సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమవుతోంది.

ఈ నేపథ్యంలోనే అమిత్ షా తాజాగా రాజ్యసభలో పౌరసత్వ బిల్లును ప్రవేశపెట్టడాన్ని అర్థం చేసుకోవచ్చు. నిజానికి ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపకుండా ఆగమేఘాలతో ఆమోదించాల్సిన అవసరం ఇప్పుడే లేదు. కాని 2021లో జరిగే అస్సోం, పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు బలమైన ప్రాతిపదిక ఏర్పాటు చేయాలంటే అమిత్ షాకు ఈ మాత్రం సమయం అవసరం. ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే ప్రతిస్పందనల గురించి కూడా అమిత్ షా ఊహించి ఉంటారు.

జామియాతో పాటు దేశ వ్యాప్తంగా కొన్ని విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఘటనలు, ప్రతిపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించడం, కూడా ఆయన అంచనా వేయలేదని చెప్పలేం. నిజానికి కొన్ని ఇస్లామిక్ దేశాలనుంచి వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు పౌరసత్వం ఇస్తే ముస్లింలకు నష్టం ఉండదనే అమిత్ షా వాదనను నిరసన తెలుపుతున్న ముస్లింలు, ప్రతిపక్షాలు ఎందుకు నమ్మడం లేదు? వారిలో అభద్రతా భావం ఎందుకు కలుగుతోంది? ఈ అభద్రతా భావం కలగడమే తమకు అవసరమని ఆయన భావిస్తున్నారా? వచ్చే సార్వత్రిక ఎన్నికలు పూర్తిగా హిందూత్వ ప్రాతిపదికగా జరగబోతున్నాయా?వాజపేయి బిజెపి రూపం అయితే అడ్వాణీ సారం అనేవారు. ఇప్పుడు బిజెపి రూపం, సారంగా మోదీ, అమిత్ షాలే అని చెప్పక తప్పదు.

ఇవాళ ఎవరు కాదన్నా, మోదీ, అమిత్ షాలు ప్రతిపక్షాలకు ఒక సిద్ధాంతపరమైన సవాలును విసిరారు. ఈ సిద్ధాంతపరమైన సవాలును ప్రతిపక్షాలు స్వీకరిస్తాయా లేదా అన్నది అనుమానమే. గత కొన్ని దశాబ్దాలుగా భారత దేశంలో సిద్ధాంతపరమైన రాజకీయ సంఘర్షణలు జరగలేదు. 2014లోనూ, 2019లోనూ బిజెపిని భావ దారిద్ర్యంలో ఉన్న ప్రతిపక్షాలు ఎదుర్కొన్నాయి. నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ బలమైన సైద్ధాంతిక ప్రత్యామ్నాయాన్ని కల్పించలేకపోయారు. ఇక అవినీతి కుంభకోణాలు, అంతర్గత వైరుధ్యాల వల్ల మిగతా ప్రతిపక్షాలు కూడా చతికిల పడ్డాయి. ఇవాళ భారతీయ జనతా పార్టీ విధానాలను ప్రజలు ఆమోదిస్తారా లేదా అన్నది వేరే విషయం. బిజెపికి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షాలు బలమైన సైద్ధాంతిక పోరాటాన్ని చేయగలిగిన శక్తిని సమకూర్చుకోగలుగుతాయా లేదా అన్నదే ప్రధాన ప్రశ్న.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

## భిన్న పథంలో భారత్

గల్ఫ్ లేఖ

ప్రపంచంలో ఎక్కడైనా ఎవరైనా వలసదారులు లేదా శరణార్థులుగా ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్ళడం వెనుక ఆర్థిక కారణాలే ప్రధానంగా వుంటాయనడంలో సందేహం లేదు. ఒక్క ఇజ్రాయిల్‌లో మాత్రమే మతం ఆధారంగా పౌరసత్వం లభిస్తున్నది. అక్కడ కూడా కోస్తాంధ్ర నుంచి వెళ్ళిన తెలుగు లేదా ఇథియోపియా నుంచి వెళ్ళిన ఆఫ్రికన్ యూదులకు మతం కంటే సమకూరే ఆర్థిక ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం.

పాకిస్థాన్ గ్రామీణ ప్రాంతాలలో హిందువులు, క్రైస్తవులు ఎంతో మంది దుర్భర పరిస్థితుల నెదుర్కొంటున్నారు. కటిక దారిద్ర్యంలో నివసిస్తున్నారు. దుబాయి చర్చిలలో తెలుగు ప్రసంగం తర్వాత పాకిస్థానీ క్రైస్తవుల కొరకు పంజాబీ, ఉర్దూ భాషలలో ప్రార్థన ఉంటుంది. ఈ దైవారాధన కొరకు వచ్చే వారందరు కూడా ఎటువంటి మినహాయింపు లేకుండా అత్యంత నిరుపేదలు. ధార్మికంగా, ఆర్థికంగా, సామాజికంగా అడుగడుగున వివక్షకు గురవుతున్న వారు. బంగ్లాదేశ్ లో కూడా దాదాపు ఇదే విధమైన పరిస్థితులు ఉన్నాయి. అయితే పాకిస్థానీయులతో పోల్చితే బంగ్లాదేశీయుల పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. ఆఫ్ఘానిస్థాన్‌లో తాలిబాన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువుల పరిస్థితి దారుణంగా మారిందనేది ఒక నిష్ఠుర సత్యం. చైనా అధీనంలోని టిబెట్‌లో బౌద్ధులు, బర్మాలోని రోహింగ్యా ముస్లింలు, చిన్ క్రైస్తవులు; అదే విధంగా శ్రీలంకలో తమిళులు (హిందువులు, ముస్లింలు) కూడా వివక్షకు గురయి అన్ని రకాల అవకాశాలను కోల్పోయి మెరుగయిన భవిష్యత్తు కొరకు భారత్‌కు వస్తున్నారు. ఇక పాకిస్థాన్‌లో అహ్మదీయా తెగ ముస్లింలు ఆర్థికంగా బలంగా వున్నా ధార్మికంగా వివక్షకు గురవుతున్నారు. ఈ మూడు ముస్లిం దేశాలలో ఏ రకమైన వివక్ష ఉందో చైనా, శ్రీలంక, బర్మాలో కూడా అదే విధంగా వివక్ష వున్నది. అయితే చైనా, శ్రీలంక, బర్మాలలోని అల్ప సంఖ్యాక వర్గాల వారిని విస్మరించి పూర్తిగా రాజకీయకోణంతో ధార్మికత ఆధారంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చింది. కొత్త భారతీయ పౌరసత్వ చట్టం ఇప్పుడు అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'వాషింగ్టన్ పోస్టు' మొదలు ఖతర్‌లోని 'అల్ జజీరా' దాకా దాదాపు ప్రముఖ పత్రికలు, ప్రసార మాధ్యమాలు అన్నీ ఈ చట్ట ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. సాధారణంగా ప్రపంచంలోని ఏ దేశం కూడా ఇతర దేశాలకు చెందిన పౌరులకు ధార్మిక కారణాల వలన పౌరసత్వం ఇవ్వదు. పలస్తీన్ అరబ్బులపై అరబ్బు దేశాలన్నింటిలోనూ సానుభూతి ఉంది. వారి కొరకు యుద్ధాలు కూడ చేసినా ఏ ఒక్క అరబ్బు దేశం కూడ వారికి పౌరసత్వం ఇవ్వలేదు. సున్నీ తెగ కేంద్రీకృతంగా యమన్, సిరియా దేశాలలో ప్రస్తుతం రాజకీయాలు, యుద్ధాలు చేస్తున్న అరబ్బు దేశాలు కూడా ఆ రెండు దేశాలలోని సున్నీ అరబ్బులకు పౌరసత్వం ఇవ్వలేదు. ఈ పరిస్థితులలో మతం ఆధారంగా, పౌరసత్వాన్ని కల్పించే అత్యంత ప్రమాదకరమైన సంస్కృతికి ఇప్పుడు భారతదేశం శ్రీకారం చుట్టింది. ఈ చర్య, భారత రాజ్యాంగానికి మాత్రమే కాకుండా భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ అస్తిత్వపు మౌలిక ధర్మానికి పూర్తిగా విరుద్ధం. ఈశాన్య భారత రాష్ట్రాలలో బెంగాలీ వలసవాదుల గంపగుత్త ఓట్లతో ఆ రాష్ట్రాల అధికార కోటలలో పాగా వేయాలనే రాజకీయ ప్రయోజనంతో తీసుకువచ్చిన ఈ చట్టం వైవిధ్యంతో కూడిన భారత విశిష్ట చరిత్రకు మచ్చ. బ్రిటిష్ రాజనీతిజ్ఞురాలు మార్గరెట్ థాచర్ మొదలు సిరియన్ రాచరిక పాలకుడు బష్షార్ అల్ అస్సాద్ దాకా ప్రతి దేశ అధినేత భారత్‌లో వర్ధిల్లుతున్న భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రశంసించిన వారే. అలాంటి మహోన్నత చరిత్ర తో ప్రజాస్వామ్య పథంలో పురోగమిస్తున్న భారత్ కొత్త పౌరసత్వ చట్టాన్ని తీసుకురావడం దిగ్భ్రాంతికరమేగాక వివాదాస్పదం కూడా. మతం ఆధారంగా రాజ్య పాలన చేయవచ్చని పాకిస్థాన్ గట్టిగా విశ్వసించింది. అందుకే ఆఫ్ఘానిస్థాన్ సరిహద్దు నుంచి లక్షలాది శరణార్థులను మతం ఆధారంగా అక్కున చేర్చుకొని చేతులు కాల్చుకున్నది. దేశ విభజన సమయంలో మనతో సరిసమానంగా ఉన్న పాకిస్థాన్ మతం కారణాన నేడు ప్రపంచంలో అత్యంత వెనుకబడ్డ దేశాలలో ఒకటిగా ఉంది. కేవలం మతం ఆధారంగా అధికారం చలాయించిన అనేక అరబ్బు దేశాలు ఇప్పుడు సహనశీలంగా వ్యవహరిస్తున్న తరుణంలో బీజేపీ పాలకులు భారత్‌ను భిన్నమైన మార్గంలోకి తీసుకెళ్ళడానికి యత్నిస్తున్నారు. సహనశీలతే భారతీయత. కొత్త పౌరచట్టంతో దేశం ఈ సమున్నత సుగుణాన్ని కోల్పోతున్నదేమో?!



**ఏ దేశమూ ఇతర దేశాల వారికి ధార్మిక కారణాలతో పౌరసత్వం ఇవ్వదు. పలస్తీన్ అరబ్బులపై అరబ్బు దేశాలన్నింటిలోనూ సానుభూతి ఉంది. వారి కొరకు యుద్ధాలు చేసినా ఏ ఒక్క అరబ్ దేశమూ వారికి పౌరసత్వం ఇవ్వలేదు. మతం ఆధారంగా, పౌరసత్వాన్ని కల్పించే అత్యంత ప్రమాదకరమైన సంస్కృతికి ఇప్పుడు భారతదేశం శ్రీకారం చుట్టింది. ఈ చర్య, భారత రాజ్యాంగానికి మాత్రమే కాకుండా భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ అస్తిత్వపు మౌలిక ధర్మానికీ పూర్తి విరుద్ధం.**

■ మొహమ్మద్ ఇర్ఫాన్

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

జనవాక్యం

## మైనారిటీలకు కరువైన రక్షణ!

ఒకే దేశం.. విభిన్న మతాలు.. సంస్కృతులు..భాషలు.. కట్టుబాట్లు సమ్మేళనమే భారత విశిష్టత. గుడి గంటలు.. మసీదుల అజాన్ పిలుపులు.. చర్చిల నుంచి వచ్చే ప్రార్థనలు.. జైనుల ప్రార్థనలు.. పార్శీల ఆరాధనలు.. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం. ఇన్ని మతాలు, కులాలు, భాషల సమ్మేళనమైన మనదేశంలో రెండే వర్గాలున్నాయి.. ఒకటి మైనారిటీవర్గం, రెండు మెజారిటీవర్గం. ఈ అల్పసంఖ్యాకులకు రాజ్యాంగం విశేష హక్కులను కూడా కల్పించింది. 70 ఏళ్ల స్వతంత్ర దేశంలో దళితులకంటే ముస్లిములు వెనుకబడి ఉన్నారని సచార్ నివేదిక తేల్చిచెప్పింది. మోదీ తొలి విడత పాలనలోనైనా, మలివిడత పాలనలోనైనా మైనారిటీల బడ్జెట్ లో కోతలు, మూకదాడులు, గోహత్యలు తప్ప చెప్పుకోవడానికేమీ లేవు. పేరుగొప్ప ఊరిదిబ్బలా మైనారిటీ సంక్షేమశాఖ గొప్పగా పలు పథకాలు ప్రకటించిందే తప్ప కేటాయింపులు పెంచలేదు. ఇటీవలి పౌరసత్వ చట్ట సవరణతో ముస్లిం మైనారిటీలపై మతవివక్ష చూపడం మొదలైంది. ప్రజల్ని మతప్రాతిపదికన విభజించే ఈ చట్టంతో ముస్లిములకు నిలువనీడలేకుండా చేసే దురుద్దేశం దాగి ఉంది.

(నేడు మైనారిటీ హక్కుల దినోత్సవం) – మహ్మద్ ముజాహిద్

# భారతీయులకే భద్రత

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొంది, రాష్ట్రపతి సంతకంతో చట్ట రూపం దాల్చింది. ఈ బిల్లుపై మీడియాలోనూ, మేధావి వర్గాల్లోనూ, వివిధ ప్రచార మాధ్యమాలలోను చాలా చర్చ జరిగింది. మన పొరుగు దేశాలలో వివక్షకు గురి అవుతూ భారతదేశానికి వచ్చిన ఆ దేశాలలోని అల్పసంఖ్యాక వర్గాల వారికి భారతీయ పౌరసత్వం కల్పించే విధానాన్ని సరళీకృతం చేయడం కోసం ఉద్దేశించబడినదే పౌరసత్వ సవరణ బిల్లు.

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం రెండు సభల్లో ఆమోదం పొంది భారత రాష్ట్రపతి సంతకంతో చట్ట రూపం దాల్చింది. ఈ బిల్లుపై మీడియాలోనూ, మేధావి వర్గాల్లోనూ, వివిధ ప్రచార మాధ్యమాలలోను చాలా చర్చ జరిగింది. మన పొరుగు దేశాలలో వివక్షకు గురి అవుతూ భారతదేశానికి వచ్చిన ఆ దేశంలోని అల్పసంఖ్యాక వర్గాల ప్రజలకు భారత పౌరసత్వం కల్పించే విధానాన్ని సరళీకృతం చేయడం కోసం ఉద్దేశించిన చట్టం ఇది.

భారత పౌరసత్వ చట్టాన్ని 1955లో చేశారు. దీని ప్రకారం, భారత దేశంలో జన్మించిన వారు జన్మతః భారత పౌరసత్వాన్ని పొందవచ్చు. కొన్ని విభాగాలకు చెందిన వారు తమ పేరు నమోదు చేసుకోవటం ద్వారా భారత పౌరసత్వాన్ని పొందవచ్చు. చివరిగా కొన్ని సంవత్సరాలు భారతదేశంలో గడిపిన తరువాత పౌరసత్వం కోసం అభ్యర్థన చేసుకొని ప్రభుత్వం తన విచక్షణాధికారాలతో ఆమోదం తెలిపితే భారతీయ పౌరసత్వాన్ని పొందవచ్చు. దీనినే 'నేచురలైజేషన్' విధానం ద్వారా పౌరసత్వాన్ని పొందటం అంటారు. ఈ ప్రక్రియకు కొన్ని సవరణలు చేస్తూ తెచ్చిందే ప్రస్తుత చట్టం.

1955 భారతీయ పౌరసత్వ చట్టం ప్రకారం అక్రమంగా భారత దేశంలోకి చొరబడిన వలసదారులు భారతీయ పౌరసత్వాన్ని పొందటానికి అనర్హులు. ఈ చట్టంలో సవరణ తీసుకురావటం ద్వారా ఇలాంటివారిలో కొందరికి భారతీయ పౌరసత్వం పొందే అవకాశాన్ని కల్పించారు. 2014 డిసెంబర్ 31 ముందు పాకిస్థాన్ బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలలో వివక్షకు గురై భారతదేశానికి వచ్చిన హిందూ, సిక్కు, క్రైస్తవ, పార్సీ, జైన, బౌద్ధ మతాలకు చెందిన శరణార్థులకు, వలస దారులకు భారతీయ పౌరసత్వం కల్పించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. నేచురలైజేషన్ విధానం ద్వారా పౌరసత్వం పొందటానికి భారత దేశంలో 11 సంవత్సరాలు నివసించి ఉండాల్సిన నిబంధనను వీరి విషయంలో ఐదు సంవత్సరాలకు తగ్గించారు.

మత ప్రాతిపదికన ఏర్పడిన దేశం పాకిస్థాన్. భారత ఉపఖండంలో ఉన్న హిందువులు, ముస్లింలు ప్రత్యేక జాతులనే సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చి మహమ్మద్ అలీ జినా, ఇక్బాల్ పాకిస్థాన్ ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. పాకిస్థాన్ రాజ్యాంగం ఆ దేశాన్ని ఇస్లామిక్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించింది. పాకిస్థాన్ లో అల్పసంఖ్యాక వర్గాలు వివక్షకు గురైనారు అనే విషయం నిర్వివాదాంశం. తూర్పు బెంగాల్ లో, ఆనాటి ప్రముఖ దళిత నాయకుడు జోగేంద్ర నాథ్ మండల్ పాకిస్థాన్ ఏర్పడటానికి కృషి చేసి, ఆ కొత్త దేశంలో మంత్రి పదవిని చేపట్టారు. చివరకు పాకిస్థాన్ ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాల పట్ల చూపుతున్న వివక్షను భరించలేక 1950లో భారతదేశానికి తిరిగి వచ్చేసారు. 1950లో నాటి భారత. పాకిస్థాన్ ప్రధానమంత్రులు పండిట్ నెహ్రూ, లియాఖత్ అలీఖాన్ మధ్య కుదిరిన ఒప్పందంలో తమ తమ దేశాలలోని అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తి రక్షణ కల్పించాలని మరొక సారి పేర్కొన్నారు. అయితే, పాకిస్థాన్ తమ మత మైనారిటీల సంరక్షణను సక్రమంగా అమలు చేయలేదు. ఫలితంగానే పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలు పెద్ద సంఖ్యలో భారతదేశానికి దేశ విభజన తరువాత వలస రావటం మొదలెట్టారు. 1971 లో ఆవిర్భవించిన బంగ్లాదేశ్ (తొలుత లౌకిక రాజ్యాంగా ఏర్పడినా) క్రమంగా ఇస్లామిక్ మత రాజ్యంగా మారిపోయింది. 1951 జనాభా లెక్కల్లో నాటి తూర్పు పాకిస్థాన్(నేటి బంగ్లాదేశ్) లో 22 శాతంగా ఉన్న హిందువుల సంఖ్య ఈరోజు 9 శాతానికి తగ్గిపోయింది. అంటే, ఆ దేశంలో అల్ప సంఖ్యాక వర్గాల వారు ఏ స్థాయిలో వివక్షకు గురవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. వారిలో చాలామంది భారతదేశానికి వలస వచ్చారు. ముఖ్యంగా పాక్, బంగ్లాదేశ్ లలోని దైవదూషణ చట్టాలు అల్పసంఖ్యాక వర్గాలను ఇబ్బంది పెట్టడానికి బాగా ఉపయోగపడుతున్నాయి. పాకిస్థాన్ లో అయిషా బీబీ ఉదంతమే అందుకు ఒక ఉదాహరణ. ఈ మధ్య సింధు రాష్ట్రంలోని గోట్కి నగరంలో ఇస్లాం మతాన్ని అవమాన పరిచారనే ఆరోపణలతో ఒక ఉపాధ్యాయునిపై దాడి చేయడంతో పాటు హిందువుల ఇళ్లను తగల పెట్టారు. దీనికంతటికీ కారకుడైన మయిన్ ముత్తు అనే అతనిపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని పాకిస్థాన్‌లోని ఉదారవాదులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలు ఏమీ లేని ఆఫ్ఘానిస్థాన్‌లో కూడా పాకిస్థాన్ ప్రేరేపిత తాలిబాన్ ప్రభావంతో అల్పసంఖ్యాక వర్గాల పరిస్థితి దారుణమయిపోయింది. రంజిత్ సింగ్ సామ్రాజ్యంలో భాగమైన ఆఫ్ఘానిస్థాన్‌లో సిక్కు మతస్థులు గణనీయంగా వున్నారు. పలు విధాల ఎదురవుతున్న వివక్షను భరించలేక పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్‌ల నుంచి భారతదేశానికి వచ్చిన అల్పసంఖ్యాక వర్గాల వారికి భారతీయ పౌరసత్వం ఇవ్వడం ద్వారా మేలు చేయడమే పౌరసత్వ సవరణ చట్టం ప్రధాన లక్ష్యం. ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని విమర్శిస్తున్నవారు లేవనెత్తే రెండు మూడు అంశాలు కింది విధంగా ఉన్నాయి. పాకిస్థాన్, ఆఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వలస వచ్చిన ముస్లింలను మాత్రం మినహాయిస్తూ చట్టాన్ని రూపొందించడం సరి కాదు; పైగా పాకిస్థాన్‌లో ఇస్లాం మతానుయాయులే అయినప్పటికీ వివక్షకు గురవుతున్న అహ్మదీయులు, షియాలు, హజారా వర్గాలకు చెందిన వారికి కూడా ఎందుకు భారతీయ పౌరసత్వం కల్పించడం లేదు? ఇవీ, పౌరసత్వ సవరణ చట్ట విమర్శకుల ఆక్షేపణలు.




**దేశపౌరులు అయిన అన్ని మతాల వారికి రాజ్యాంగం పూర్తి భద్రత కలిగిస్తుంది. ఎటువంటి వివక్షకు తావులేదు. భారత దేశంలో నివసించే హిందువుకు, ముస్లింకు ఇతర మతస్థులకు రాజ్యాంగ పరంగా లభించే అన్ని హక్కులు అదేవిధంగా కొనసాగుతాయి. వాటిని సవరిస్తూ ఎటువంటి నిబంధనలు ఈ చట్టంలో లేవు. భారతదేశ పౌరులు కానివారికి పౌరసత్వం ఇచ్చేటపుడు అనుసరించాల్సిన విధి విధానాలను రూపొందించిన ఈ చట్టం భారత దేశ పౌరులను వివక్షకు లోను చేస్తుంది అనడంలో అర్థం లేదు.**

ప్రభుత్వం కొన్ని లక్ష్యాలు సాధించటం కోసం చట్టాన్ని రూపొందిస్తుంది, సవరిస్తుంది. పొరుగు దేశాలలో వివక్షకు గురవుతున్న అల్పసంఖ్యాక వర్గాలకు వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో రూపొందించబడిన ఈ చట్టంలో ఆ దేశాల్లోని అధిక సంఖ్యాక వర్గాలకు కూడా అవకాశం కల్పించాలని అనడం సరి కాకపోవచ్చు. పాకిస్థాన్‌లో వివక్షకు గురవుతున్న మహమ్మదీయ వర్గాలైన షియాలు, అహ్మదియ్యా లకు కూడా ఈ చట్టాన్ని వర్తింప చేయాలనేది ఆ విమర్శకుల వాదన. మతమే జాతి అన్న సిద్ధాంతం పై ఏర్పడిన దేశం పాకిస్థాన్. అదే మతంలోని వైరుధ్యాల వల్ల తలెత్తిన వివక్షకు కూడా భారతదేశమే బాధ్యత వహించాలి అనడం సహేతుకం కాకపోవచ్చు. చారిత్రకంగా దేశ విభజన సమయంలో పాకిస్థాన్ భూభాగంలో అల్ప సంఖ్యాక వర్గాలుగా ఉండిపోయి వివక్షకు గురవుతున్న వారికి అన్ని విధాల సంక్షేమాన్ని సమకూర్చడం వరకు మాత్రమే భారతదేశానికి చరిత్ర పరమైన, నైతికమైన బాధ్యత ఉన్నది. మిగిలిన వర్గాల వారి విషయంలో ఆ బాధ్యత ప్రపంచం మొత్తానికి ఉంటుంది.

ఇక ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని గురించి కొంతమంది పని కట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ చట్టం మహమ్మదీయులను వివక్షకు గురి చేస్తుందనేదే ఆ తప్పుడు ప్రచారం. దేశ పౌరులు అయిన అన్ని మతాల వారికి రాజ్యాంగం పూర్తి భద్రత కలిగిస్తుంది. ఎటువంటి వివక్షకు తావులేదు. భారత దేశంలో నివసించే హిందువుకు, ముస్లింకు ఇతర మతస్థులకు రాజ్యాంగ పరంగా లభించే అన్ని హక్కులు అదేవిధంగా కొనసాగుతాయి. వాటిని సవరిస్తూ ఎటువంటి నిబంధనలు ఈ చట్టంలో లేవు. భారతదేశ పౌరులు కానివారికి పౌరసత్వం ఇచ్చేటపుడు అనుసరించాల్సిన విధి విధానాలను రూపొందించిన ఈ చట్టం భారత దేశ పౌరులను వివక్షకు లోను చేస్తుంది అనడంలో అర్థం లేదు.

ఈ చట్టం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందా లేదా అనే విషయమై రాజ్యాంగ నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ఆమోదం పొంది చట్ట రూపం ధరించింది కాబట్టి ఈ అంశం ఇప్పుడు కోర్టుల ముందుకు రావచ్చు. ఎటువంటి నిర్ణయం సుప్రీంకోర్టులో వస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఈ చట్టానికి తీవ్ర వ్యతిరేకత ఈశాన్య రాష్ట్రాలలో ముఖ్యంగా అసోంలో కనిపిస్తున్నది. ఈశాన్య ప్రాంతంలోని చాలా రాష్ట్రాలు రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కిందికి వస్తాయి. అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్ లాంటి ప్రాంతాలకు ప్రత్యేక పర్మిట్ విధానం వర్తిస్తుంది. ఆ ప్రాంతాలను ఈ చట్ట పరిధి నుంచి మినహాయించారు కాబట్టి ఈ ఆందోళనలు ప్రస్తుతం అసోం వరకే పరిమితమయ్యాయి. ఎందుకంటే అసోంలో చాలా భాగం రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కిందికి రాదు. పెద్ద సంఖ్యలో వలసదారులకు మతం ఏదైనా పౌరసత్వం ఇవ్వటం వలన తమ ప్రాంత ప్రజల అస్తిత్వానికి ప్రమాదం ఉందనేది అసోమీల ప్రధాన భయం. దీనికి కారణం లేకపోలేదు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువమంది అసోం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో స్థిరపడ్డారు. ఒకప్పుడు గిరిజనులు అధిక సంఖ్యలో ఉండే త్రిపుర రాష్ట్రం రూపురేఖలు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసదారుల వలన మారిపోయాయి. ఈరోజు త్రిపుర రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు బెంగాలీ భాష మాట్లాడేవారే. అటువంటి పరిస్థితే తమ రాష్ట్రానికి కూడా రావచ్చు అనేది అసోం రాష్ట్ర ప్రజల భయం. ఇది చాలా సహేతుకమైన ఆందోళన కాబట్టి దీనిపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం వారి సందేహాలను పూర్తిగా నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

సమైక్య భారతదేశం 1947లో భారత్, పాకిస్థాన్ లుగా విడిపోయినప్పుడు పాక్ నుంచి వచ్చిన శరణార్థులను వివిధ రాష్ట్రాలకు పంపడం జరిగింది. అసోంకు వచ్చిన వలసదారుల విషయంలో కూడా అటువంటి విధానాన్నే ఆచరించ వలసిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉన్నది. భారతదేశంలో వివిధ ప్రాంతాల భాషా సంస్కృతులు, సామాజిక అస్తిత్వాలు భిన్నంగా ఉన్నాయి. ఆ విలక్షణతల ఉనికికి ప్రమాదం ఉన్నదని సంకేతాలు వచ్చినప్పుడు సంబంధిత ప్రాంత ప్రజల ఆందోళనోద్యమాలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నది. ప్రస్తుతం అసోంలో జరుగుతుంది కూడా అదే. ఈ సున్నితమైన సమతౌల్యాన్ని పరిరక్షిస్తూ పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వానికి ఒక పెద్ద అగ్ని పరీక్ష అనడంలో సందేహం లేదు.

■ ఐవైఆర్ కృష్ణారావు
విశ్రాంత ఐఏఎస్ అధికారి

న్యూస్‌మేకర్



# సాహసం గెలిచింది!

'నిర్భయ' సంఘటన జరిగి (డిసెంబర్ 16) ఏడేళ్లవుతోంది. ఇటీవల జరిగిన 'దిశ' సంఘటన దేశవ్యాప్తంగా మహిళల భద్రతపై చర్చను తీవ్రతరం చేసింది. ఇదిలా ఉంటే... 'నిర్భయ' నిజ జీవిత సంఘటనలతో ఈ ఏడాది మార్చిలో 'నెట్‌ఫ్లిక్స్'లో 'ఢిల్లీ క్రైమ్' అనే వెబ్ సిరీస్ విడుదలైన విషయం తెలిసిందే. 'నిర్భయ' రేప్ కేసును ఇన్వెస్టిగేట్ చేసి, ఆమెపై హత్యాచారం చేసిన మానవమృగాలను 72 గంటల్లో పట్టుకున్న ఢిల్లీ డీసీపీ వర్తికా చతుర్వేది పాత్రను ఈ వెబ్‌సిరీస్‌లో ప్రముఖ నటి షెఫాలీ ఛాయ అద్భుతంగా పోషించారు. 'ఢిల్లీ క్రైమ్' విడుదలైన మరుసటి రోజు నుంచే ఆమెపై ప్రశంసల వర్షం కురిసింది.

ఈ సాహసోపేతమైన పాత్రలో జీవించిన షెఫాలీకి ఇటీవల ఉత్తమనటిగా ప్రతిష్ఠాత్మక 'ఏషియన్ అకాడమీ క్రియేటివ్ అవార్డు' దక్కడం విశేషం. ఇటీవల సింగపూర్‌లో జరిగిన వేడుకలో ఆమె ఈ అవార్డు అందుకున్నారు. "పోలీస్ ఆఫీసర్‌గా నా నటనను మెచ్చి నన్ను ఈ అవార్డుకు ఎంపికచేయడం అమితమైన ఆనందాన్నిచ్చింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, మలేషియా, ఇండోనేషియా, ఆస్ట్రేలియా వంటి ఏషియన్ దేశాల నుంచి వచ్చిన నామినేషన్లతో గట్టి పోటీని ఎదుర్కొని ఉత్తమనటిగా నిలవడం గర్వంగా ఉంది. ఇది నిజంగా ఆ పాత్ర గొప్పదనం" అంటూ షెఫాలీ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రకటన వెలువడగానే అనేకమంది బాలీవుడ్ తారలు, సెలబ్రిటీలు షెఫాలీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ నటి ప్రియాంక చోప్రా ఒక పుష్పగుచ్ఛంలో సందేశాన్ని ఉంచి షెఫాలీ ఇంటికి పంపారు. 'ఢిల్లీ క్రైమ్ వెబ్ సిరీస్‌లో నీ నటన అద్భుతం. ఈ అవార్డుకు నీవు అర్హురాలివి" అంటూ ఆ సందేశంలో పేర్కొన్నారు. డీసీపీ వర్తికా చతుర్వేది రియల్‌లైఫ్ క్యారెక్టర్‌ను తెరపై అద్భుతంగా ఆవిష్కరించినందుకు షెఫాలీ ఇంతకుముందు 'ఐ రీల్', 'జాగరణ్ ఫిల్మ్ ఫెస్టివల్'లో కూడా ఉత్తమనటి పురస్కారం అందుకోవడం విశేషం.

'ఢిల్లీ క్రైమ్'లో



తిరుప్పావై

# పరంధాముణ్ణి కీర్తిద్దాం!

### మూడో పాశురం

**ఓంగి ఉలగళంద ఉత్తమన్ పేర్ పాడి**
**నాంగళ్ నం పావైక్కు చ్చాత్తి నీర్ ఆడినాల్**
**తీంగిన్ట్రి నాడెల్లాం తింగళ్ ముమ్మారి పెయ్‌దు**
**ఓంగు పెఱుం శెన్నెలూడు కయల్ ఉగళ**
**పూంగువళై ప్పోదిల్ పోఱివణ్ణు కణ్-పడుప్ప**
**తేంగాదే పుక్కిరున్దు శీర్ త్త ములై పత్తి**
**వాంగ క్కుడుమ్ నిఱైక్కుమ్ వళ్ళల్**
**పెరుమ్బశుక్కళ్**
**నీంగాద శెల్వమ్ నిఱైందేలోరెమ్బావాయ్**

కాత్యాయనీ వ్రతం చెయ్యడం వల్ల లభించే ఫలితాల గురించి గోదాదేవి చెబుతోంది. "నెచ్చెలులారా! వడుగుగా వచ్చి, త్రివిక్రముడై మూడు లోకాలను ఆక్రమించిన పరంధాముని కీర్తించి, మనం వ్రతం పేరుతో స్నానం చేస్తే, ఈతి బాధలు తొలగిపోతాయి. అంతేకాదు, దేశమంతటికీ క్షేమం కలుగుతుంది. సకాలంలో వర్షాలు కురుస్తాయి. పంటలు సమృద్ధిగా పండుతాయి. వరిదుబ్బుల మధ్య నీటిలో చేపలు తుళ్ళి తుళ్ళి పడుతూ ఉంటే, తుమ్మెదలు కలువ రేకుల నడుమ హాయిగా నిద్రపోతాయి. పశు సమృద్ధి కలుగుతుంది. పాడి పెరుగుతుంది. బలమైన గోవులు నిండైన పొదుగులతో లెక్కకు మిక్కిలి కుండల్ని పాలతో నింపుతాయి. మితిలేని సంపద స్థిరంగా నిలుస్తుంది. ఇలాంటి ఫలితాలను ఆ



వ్రతం ఇస్తుంది. కాబట్టి దాన్ని అనుష్ఠించడానికి అందరూ సమాయత్తం కండి" అని గోదాదేవి పిలుస్తోంది.

● **ఎ. సీతారామారావు**

బెటర్ లైఫ్

# ప్రేయసిలో తల్లిని చూస్తే...!!

**మా** మధ్య ప్రేమ అంకురించి రెండేళ్లు కావస్తోంది. అయితే అతనిలో మోహాలు, వ్యామోహాలకు అతీతంగా భిన్నమైన ప్రేమ కనిపిస్తుంది. నా అందాన్నో, అలంకరణనో వర్ణించే పని చేయడు. తన జీవిత సంఘటనల్ని నాతో పంచుకోవడం అతనికి ఇష్టం. చిన్న వయసులోనే తల్లి చనిపోవడం అతని జీవితంలో జరిగిన విషాద సంఘటన. తల్లితండ్రులకు ఒక్కడే సంతానం కావడం, తండ్రితో పెద్దగా సాన్నిహిత్యం లేకపోవడం వల్ల చాలాకాలంగా అతన్ని ఏకాకితనం వెంటాడుతూ వచ్చింది. దాని నుంచి బయటపడటానికి నేనొక ఆలంబనగా దొరికానేమోనని అనిపిస్తోంది. అతడు నాలో ప్రేయసినే కాకుండా తల్లిని కూడా చూస్తున్నాడేమో.... ఏమైనా, అతడు నన్ను చూడకుండా ఒక్కరోజైనా ఉండలేడు. ఏ కారణంగానో నేను రెండు రోజులు కనిపించకపోతే తల్లడిల్లిపోతాడు. ప్రేయసిగా నేను అతని హృదయంలో ఉన్నానో లేనో తెలియదు గానీ... ఒక ఆత్మీయురాలిగా, ఒక తల్లిగా మాత్రమే ఉన్నాననిపిస్తుంది. ఒక్కోసారి నాపట్ల అతనికి ప్రేమ భావన ఉందా లేదా అన్న అనుమానం కలుగుతుంది. ఇలాంటి వ్యక్తిని పెళ్లి చేసుకుంటే, నన్ను భార్యగా చూడడేమోనన్న భయం నాలో లేకపోలేదు. కాకపోతే, నేను ఏ మాత్రం స్పందించకపోయినా తరచూ పెళ్లి ప్రస్తావన తెస్తూ ఉంటాడు. ఈ వైరుధ్యాల మధ్య నేనొక నిర్ణయానికి రాలేకపోతున్నా. అతన్ని నేను పెళ్లి చేసుకోవడానికి సిద్ధం కాలేకపోతున్నా. నన్ను ఏం చేయమంటారో చెప్పండి.

**- బి.స్నిగ్ధ,** రాజమండ్రి

వాస్తవానికి భార్యను భార్యగానే, భర్తను భర్తగానే చూసే బంధాలేవీ అంత బావుండవు. జీవిత భాగస్వామి పాత్ర బహుముఖీయమైనది. 'కార్యేషు దాసీ... కరణేషు మంత్రి... భోజ్యేషు మాత...' అనే శ్లోకం మూలార్థం కూడా ఇదే కదా! భార్య కేవలం భార్యగానే కాకుండా స్నేహితురాలిగా, సలహాదారుగా, ఆపద్బాంధవిగా, స్ఫూర్తిదాయనిగా, సాంత్వనమూర్తిగా... ఇలా పలు భూమికలు పోషిస్తేనే దాంపత్య బంధం బలంగా ఉంటుంది. మిమ్మల్ని వదిలి ఉండలేని అతని పరిస్థితికి మీ నుంచి అతనికి ఓదార్పు, సాంత్వన లభించడమే కారణం.

చిన్న వయసులోనే తల్లిని కోల్పోవడం ఎంత దుఃఖదాయకమో ఆ స్థితిని అనుభవించిన వారికే తెలుస్తుంది. నిరంతరం మిమ్మల్ని అంటిపెట్టుకుని ఉండడంలో అతడు మీలో తన తల్లిని చూస్తున్నాడనేది స్పష్టమవుతూనే ఉంది. ప్రేయసిని తల్లిలా కూడా చూడటం అంటే అదొక దివ్య ప్రేమగా అర్థం చేసుకోవాలి. ఒక విధమైన నిరాశా నిస్పృహల్లో కూరుకుపోతున్న సమయంలో మీరు అతని జీవితంలోకి ప్రవేశించి ఆ శూన్యాన్ని భర్తీ చేశారు. అతనికి ఇప్పుడు ప్రేయసి, స్నేహితురాలు, తల్లి... అన్నీ మీరే. మొత్తంగా చూస్తే అతనికి మీరే లోకం. అలాంటి వ్యక్తి మీ తోడు కోరుకుంటే మీకు అంతకన్నా ఏం కావాలి? ప్రేయసిని ప్రేయసిగా, కాబోయే అర్ధాంగిగా చూడటం అనేది ఒక సాధారణ దశ. ప్రేయసిని తల్లిగా కూడా చూడటం అనేది మహోన్నత దశ. అన్ని భయాలూ వదిలేసి, దాంపత్య బంధానికి పచ్చజెండా ఊపండి. జీవితం ఆనందమయం అవుతుంది.



● **డాక్టర్ ప్రవీణ్‌కుమార్ చింతపంటి**
కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, హైదరాబాద్

స్ఫూర్తి



# ఆమె చీకటిని జయించింది!

**కవిత్వం మీద ఆమెకున్న ప్రేమ చూసి ముచ్చటేస్తుంది. రాయడంలో ఆమెకున్న ప్రతిభ చూసి 'వావ్' అనిపిస్తుంది. కవిత్వం, నాటకం, రచనలు, పాటలు, నృత్యం, పాకశాస్త్రం, ఈవెంట్ మేనేజ్‌మెంట్, బిజినెస్... ఇలా బహుముఖప్రజ్ఞ ఆమె సొంతం. ఇన్ని ప్రత్యేకతలున్న ఆమె విజువల్లీ ఛాలెంజ్డ్! 'చూపుకి నా అవసరం లేనప్పుడు నాకు అది ఎందుకు?' అనే చందన పోచిరాజు అంతఃదృష్టికోణం అద్భుతం. జీవితం తనకు నేర్పిన పాఠాలు, జీవితాన్ని వెలుగు దిశగా మలుచుకున్న మార్గాలు ఆమె మాటల్లోనే...**

"మా నాన్న భీమశంకరం 'ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్'లో పనిచేసి రిటైరయ్యారు. ఆయన గోదావరి జిల్లాకు చెందినవారు. అయితే ఉద్యోగరీత్యా కోల్‌కతాలో ఉన్నప్పుడు నేను పుట్టాను. ఏడో తరగతి దాకా అక్కడే చదువుకున్నా. తర్వాత నాన్నకి హైదరాబాద్‌కు బదిలీ అయ్యింది. అప్పటి నుంచి ఇక్కడే ఉన్నాం. నాన్న ఇప్పుడు లేరు కానీ ఆయనే నా ఎనర్జీ. అమ్మ విజయలక్ష్మి సమాజసేవకురాలు. నేను చేసే సామాజిక కార్యక్రమాల వెనుక నాన్న ప్రభావం ఉంది. సామాన్యులతో ఆయనకున్న అనుబంధం అద్వితీయం. ఎలా జీవించాలో నాన్న తన జీవితం ద్వారా నాకు నేర్పారు.

**విధి విచిత్రమైంది...**

సాధారణంగా బెంగాలీ నేలపై పుట్టినవారు కళారాధకులై ఉంటారు. నాకూ 'ఆర్ట్ అండ్ క్రాఫ్ట్' మీద చిన్నతనం నుంచే ఇష్టం ఏర్పడింది. ఏడో తరగతి నుంచే కవిత్వం రాసేదాన్ని. రచనలు చేయడం, ఈవెంట్స్ ఆర్గనైజ్ చేయడం, గానం, నృత్యం,



నాటకాలు... అన్నింటిలో ప్రవేశం ఉంది. నాన్న నన్ను ఒడిలో కూర్చోబెట్టుకుని పోతన భాగవత పద్యాలు చదువుతుండేవారు. అలా తెలుగు పద్యాలు, తెలుగు భాషపై మక్కువ పెరిగింది. అందుకే స్కూల్లో ఉన్నప్పుడు సంస్కృతం క్లాస్ ఎప్పుడు వస్తుందా! అని ఎదురుచూసేదాన్ని.

హైదరాబాద్‌లో కంప్యూటర్ ఇంజనీరింగ్ చేశా. కొంతకాలం విప్రోలో ప్రాజెక్టు ఇంజనీర్‌గా పనిచేశా. సడన్‌గా ఒకరోజు చూపు సరిగా కనిపించకపోవడంతో కంగారుపడ్డా. ఏమైందో తెలియదు. డాక్టర్‌ను సంప్రదిస్తే అసాధారణమైన రెటినల్ సమస్యగా తేల్చి, మూడేళ్లలో కంటిచూపు పోతుందని చెప్పారు. దాంతో నా ఆశలన్నీ ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. విధి చాలా విచిత్రమైంది. డాక్టర్ చెప్పిన గడవుకన్నా ముందే అంటే పది నెలల్లోనే నా చూపు పోయింది. నాకు తిరిగి చూపు తెప్పించేందుకు నాన్న ఎందరో వైద్యులను సంప్రదించారు. వాళ్లంతా నాకు చూపు రాదని తేల్చారు. ఈ జబ్బుకు ఎలాంటి వైద్య ప్రక్రియ లేదని చెప్పారు. దాంతో తప్పని పరిస్థితుల్లో నన్ను నేను మానసికంగా సిద్ధం చేసుకోవడం ప్రారంభించా. నాకున్న ఆసక్తులేమిటో లోతుగా ఆలోచించడం మొదలెట్టా.

**నాటకాలు, ఈవెంట్స్...**

మొదట్లో వివిధ సందర్భాలలో మనుషుల ప్రవర్తనను గమనించే అలవాటు బాగా ఉండేది. అది నా నాటకాల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడింది. రచనలు, కవిత్వం, నాటక సంభాషణలను నేను చెబుతుంటే ఎవరో ఒకరు పుస్తకం మీద రాస్తారు. అలా నా ఆలోచనలకు అక్షరరూపం ఇస్తా. నాటకాల్లో వివిధ సీన్లకు అవసరమయ్యే నేపథ్య సంగీతం కూడా నేనే ఆర్గనైజ్ చేసుకుంటా. చూపు లేకపోయినా వారి నటనలో ఏవైనా మెరుగులు దిద్దాల్సివస్తే అది కూడా చేస్తా. నా నాటకాలు విలక్షణంగా ఉండేట్టు జాగ్రత్తపడతా. 'ఇదివరకూ ఎప్పుడూ చేయని నాటకం ఈ రోజు చేశాను' అని నాటకం వేసిన కళాకారులు అనుకునేలా వాటిని రూపొందిస్తా. నాటకంలో ఎంతమంది ఉన్నా వారి పాత్రలకు తగ్గట్టు సంభాషణలు ఎలాంటి మాడ్యులేషన్‌లో చెప్పాలో రికార్డు చేసి ఆర్టిస్టులకు ఇస్తా. దానిని వాళ్లు సాధన చేస్తారు. ఇప్పటివరకూ పెద్ద నాటకాలు ఐదు వేశాం. స్కిట్లు చాలా వేశాం. నాటకాలు వేయించడంతో పాటు పలు కళాత్మక, వాణిజ్య కార్యక్రమాలు, టెక్ ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను ఆర్గనైజ్ చేస్తా.

> **పాకశాస్త్రం అంటే ఇష్టం. అమ్మ చేసే వంటలను చూసి 12 ఏళ్ల వయసు నుంచి వంటలు చేసేదాన్ని. కుకరీ షోలను బాగా చూసేదాన్ని. కంటి సమస్య వచ్చిన తర్వాత 'యమ్ అండ్ హమ్' అనే వంటల పుస్తకాన్ని తెచ్చా. సాధారణ వంటల్లో సైతం వెరైటీలు, పండుగలప్పుడు చేసుకునే రెసిపీ వెరైటీలు, వివిధ ప్రాంతాలకు చెందిన వంటలు ఈ పుస్తకంలో ఉన్నాయి. హెల్దీ రెసిపీస్ మీద రెండో పుస్తకం తెద్దామనుకుంటున్నా.**



ఈవెంట్స్ ఆర్గనైజ్ చేయడం వల్ల మార్కెటింగ్ గురించి కూడా నేర్చుకున్నా.

**మన సంస్కృతిని ప్రతిఫలించే జాతరలు..**

మేము చేసే ఏ ఉత్సవమైనా ప్రతి ఏడాది ఒకేలా ఉండకుండా కొత్తగా ఉండేలా జాగ్రత్తపడతాం. జాతరలు కూడా నిర్వహిస్తాం. జాతర వీధిగారడీ, రంగుల రాట్నాలు, భారతీయ తినుబండారాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకృతులు, చిలకజోస్యం... ఇలా పాతకాలంనాటి సంస్కృతి, ఆహారపు అలవాట్లను ప్రతిబింబిస్తుంది. ఈ జాతరల వల్ల పాత సంస్కృతీ సాంప్రదాయాలు నేటితరం పిల్లలకు తెలుస్తాయి. వీటి ద్వారా మన సంస్కృతిని పది కాలాలపాటు నిలబెట్టాలనేది నా లక్ష్యం.

**బిజినెస్ వైపు...**

వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉండేది కానీ ఎలాంటి బిజినెస్ చేయాలనే విషయంలో మొదట్లో స్పష్టత ఉండేది కాదు. ఒకరోజు ఉప్పాడ పట్టు తయారు చేసే ప్రాంతానికి నాన్నతో కలిసి వెళ్లా. ఉప్పాడ నేతలో గొప్ప ఆర్ట్ ఉంది. అదే విషయం నాన్నతో చెప్పి 'వారితో కలిసి వ్యాపారం చేయాలని అనుకుంటున్నా' అని అన్నాను. 'మంచి ఆలోచన' అని నా భుజం తట్టారు. అలా 'సుగుణాకృతి సెలక్షన్స్ 'ప్రారంభించి ఉప్పాడ పట్టు చీరలతో వ్యాపారం మొదలెట్టా. వాటిల్లో ఎన్నో విలక్షణమైన డిజైన్లు సేకరించి అమ్ముతున్నా. వాటి డిజైన్లు ఎలా ఉంటాయో నాన్న నా చేతిని పట్టుకుని ప్రతిదీ వర్ణిస్తూ చెప్పడం ఇప్పటికీ నాకు గుర్తే. విజువల్లీ ఛాలెంజ్డ్ అయిన నేను ఎలాంటి సమస్యనైనా టాకిల్ చేసే విధానాన్ని నాన్న దగ్గర నేర్చుకున్నా. ఆయన ఇచ్చిన ఎనర్జీతోనే అన్నింటినీ విజయవంతంగా చేస్తున్నా.

కష్టం అనేది విడిగా ఉండదు. జీవితంలో అది వేరు కాదు. కష్టం ఒక లెర్నింగ్ ప్రాసెస్. కష్టం ఉంటేనే కొత్తవి నేర్చుకుంటాం. ఓడిపోవడం ఎప్పుడైనా తప్పదు. కానీ దాని నుంచి ఏదైనా నేర్చుకుంటే ఆ సమస్యను మనం దాటినట్టేనంటాను. నేను నా జీవితంలో కుటుంబం నుంచి, కమ్యూనిటీ నుంచి, పెద్దల నుంచీ ఎన్నో నేర్చుకున్నా. నేను ఎప్పుడూ రెండు ప్రశ్నలు వేసుకుంటా. ఒకటి నేనేం చేయగలను? రెండు సొసైటీకి ఏమి చేస్తున్నా?... మంచి పనిచేస్తే మనకు ఏ సమస్య ఉన్నా/లోపం ఉన్నా చనిపోవాలనే ఆలోచన రాదనేది నా నమ్మకం. 'సాయి ఉమంగ్ కౌన్సిలింగ్ కేర్'ను పెట్టి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న, రకరకాల సమస్యలతో బాధపడుతున్న 400 మందికి జీవితం విలువ తెలియజేస్తూ కౌన్సిలింగ్ ఇచ్చా."

● **నాగసుందరి**
ఫొటోలు: **రాజేష్ జంపాల**

ముత్యాల ముగ్గు



25 చుక్కలు
25 వరుసలు
సరిచుక్క



**కాసర లక్ష్మీ సరోజారెడ్డి**
జంగారెడ్డిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా



19 చుక్కలు
1 వచ్చే వరకు
సరిచుక్కలు



**పి.వి.ఎల్. సుజాత**
సైనిక్‌పురి, సికింద్రాబాద్

మీ ముత్యాల ముగ్గుతో పాటు మీ ఫొటో, పోస్టల్ అడ్రస్, ఫోన్ నంబర్ కూడా వివరంగా రాయండి.

మా చిరునామా... నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. Email: navya@andhrajyothy.com






ప్రతిభ



## 12 ఏళ్ల పిల్లాడు పుస్తకం రాశాడు

చదివేది ఎనిమిదో తరగతి... కానీ, అతడు రాసిన పుస్తకం ఆన్‌లైన్‌లో హాట్‌కేకులా అమ్ముడవుతోంది. ఇండోర్‌కు చెందిన సార్థక్ రతి ప్రతిభ ఇది. 'ద వాండరర్స్ - ద సౌండ్ ఆఫ్ ద లేక్' పేరుతో అతడు రాసిన పుస్తకం పుస్తక దుకాణాల్లో, ఈ-కామర్స్ సైట్ అమెజాన్ లోనూ సైన్స్‌ఫిక్షన్ కేటగిరీలో ఎక్కువగా అమ్ముడవుతోంది. గత నెలలో పబ్లిష్ అయిన ఈ పుస్తకం అప్పుడే 500 కాపీలు అమ్ముడయింది. సార్థక్ ఎనిమిదేళ్ల వయసులోనే చిన్న చిన్న కథలు రాయడం, బ్లాగులు నిర్వహించడం చేశాడు. పదోఏట మొదటి ఫిక్షన్ బుక్ రాయడం మొదలుపెట్టాడు. పన్నెండేళ్లలో అడుగుపెట్టే సమయానికి ఆ పుస్తకం పూర్తి చేశాడు. "సార్థక్‌కు ఐదేళ్ల వయసు నుంచి పుస్తకాలు బాగా చదవడం అలవాటయింది. 200 పేజీల పుస్తకాన్ని మూడునాలుగు గంటల్లో చదివేయగలడు. తన ఊహలలో కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుంటాడు. ఎవరి సహాయం లేకుండా సహజంగా రాస్తాడు. అతనికి ఒక ల్యాప్‌టాప్ ఇస్తాం. ఇంటిలో నిశ్శబ్ద వాతావరణం ఉండేలా చూస్తాం" అని అంటారు సార్థక్ తల్లి వనితా రతి. సార్థక్ ప్రస్తుతం ఇండోర్‌లోని ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. "పుస్తక రచన నాకు ఉత్సాహాన్నిస్తుంది. రాయడాన్ని ఎంతో ఇష్టపడతాను. నాకు అడ్వెంచర్ చేస్తున్నట్టుగా ఉంటుంది. పుస్తకం రాస్తున్న సమయంలో నెగెటివ్ అంశాలకు దూరంగా, నా సొంత ప్రపంచంలో తేలియాడుతుంటాను" అని తన మనసులో మాటను పంచుకుంటాడు సార్థక్. 'హ్యారీపోర్టర్' సిరీస్ రచయిత జె.కె రౌలింగ్ రచనల్ని ఇష్టపడే సార్థక్ భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని కోరుకుంటూ మనమూ ఆల్ ద బెస్ట్ చెబుదామా!




### బొమ్మల పేర్లను పట్టికలో కనిపెట్టండి




### దారి కనుక్కోండి?



### పదాలు సరిచేయండి




### డైలీ సుడోకు -227

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | 3 | | | | 9 | 1 |
| | | 8 | | | 7 | 5 | | |
| 5 | | | | 1 | | 8 | 2 | |
| 7 | | 1 | | | | | | |
| 2 | | | 6 | 3 | 1 | | | 9 |
| | | | | | | 1 | | 6 |
| | 8 | 2 | | 4 | | | | 5 |
| | | 5 | 8 | | | 9 | | |
| 6 | 4 | | | | 3 | | | |

**సుడోకు - 226 సమాధానం**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | 1 | 4 | 9 | 3 | 6 | 5 | 7 | 2 |
| 6 | 3 | 5 | 2 | 4 | 7 | 1 | 9 | 8 |
| 9 | 7 | 2 | 8 | 5 | 1 | 6 | 4 | 3 |
| 3 | 5 | 7 | 6 | 1 | 9 | 2 | 8 | 4 |
| 2 | 4 | 9 | 5 | 7 | 8 | 3 | 6 | 1 |
| 1 | 8 | 6 | 3 | 2 | 4 | 7 | 5 | 9 |
| 5 | 9 | 1 | 7 | 8 | 3 | 4 | 2 | 6 |
| 7 | 6 | 3 | 4 | 9 | 2 | 8 | 1 | 5 |
| 4 | 2 | 8 | 1 | 6 | 5 | 9 | 3 | 7 |

**ఎలా పూరించాలి?** ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

## ఎయిర్‌మెన్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అవివాహితులైన పురుష అభ్యర్థుల నుంచి గ్రూప్-ఎక్స్, గ్రూప్-వై ట్రేడ్‌లలో ఎయిర్‌మెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

**గ్రూప్-ఎక్స్ ట్రేడ్‌లు (ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ట్రేడ్ మినహాయించి)**

- అర్హత: మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్ / ఏదైనా విభాగంలో డిప్లొమా (ఇంజనీరింగ్).
- గ్రూప్-వై ట్రేడ్‌లు (ఆటోమొబైల్ టెక్నీషియన్, జీటీఐ, ఐఏఎఫ్ (పోలీస్), ఐఏఎఫ్ (సెక్యూరిటీ), మ్యుజీషియన్ ట్రేడ్‌లు మినహాయించి)
- అర్హత: ఇంటర్మీడియెట్ / 10+2 ఉత్తీర్ణత.

**గ్రూప్-వై మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్**

- అర్హత: ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్ / 10+2 ఉత్తీర్ణత.
- వయసు: 17 జనవరి 2000 - 30 డిసెంబరు 2003 మధ్య జన్మించి ఉండాలి.
- ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ: జనవరి 2, 2020.
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 20, 2020.
- వెబ్‌సైట్: indianairforce.nic.in/

## టీచింగ్ పోస్టులు

ఖాళీలు 32

ఆర్మీ పబ్లిక్ స్కూల్ - గోల్కొండ (హైదరాబాద్), పలు టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ, పీఈటీ.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, బీఈడీ, అనుభవం.
- దరఖాస్తు విధానం: apsgolconda@gmail.com ఈ-మెయిల్ ద్వారా.
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 5, 2020.
- వెబ్‌సైట్: apsgolconda.edu.in/

## జనరలిస్ట్ ఆఫీసర్లు

ఖాళీలు 350

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: జనరలిస్ట్ ఆఫీసర్లు, నెట్‌వర్క్ అండ్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్స్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, ప్రొడక్షన్ సపోర్ట్ ఇంజనీర్.
- జనరలిస్ట్ ఆఫీసర్ ఖాళీలు: 300, మిగతా పోస్టుల ఖాళీలు: 50
- అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్, డిగ్రీ, జేఏఐఐబీ, సీఏఐఐబీ, అనుభవం.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 31, 2019.
- వెబ్‌సైట్: www.bankofmaharashtra.in/

## సూపర్‌వైజర్

ఖాళీలు 30

సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్‌పీఎంసీఐఎల్) - ముంబై, పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: సూపర్‌వైజర్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, సెక్రటేరియల్ అసిస్టెంట్, జూనియర్ బులియన్ అసిస్టెంట్, జూనియర్ టెక్నీషియన్.
- అర్హత: సంబంధిత ట్రేడ్ / సబ్జెక్టుల్లో ఐటీఐ, ఇంజనీరింగ్ డిగ్రీ.
- ఎంపిక విధానం: ఆన్‌లైన్ టెస్ట్ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 3, 2020.
- వెబ్‌సైట్: igmmumbai.spmcil.com/

## నర్సింగ్ ఆఫీసర్

ఖాళీలు 116

జిప్మర్ - పుదుచ్చేరి, పలు ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: నర్సింగ్ ఆఫీసర్, మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజిస్టు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ఇంజనీర్, డెంటల్ మెకానిక్, లోయర్ డివిజన్ క్లర్క్, తదితరాలు.
- ఎంపిక విధానం: రాతపరీక్ష ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 20, 2020.
- వెబ్‌సైట్: www.jipmer.edu.in/



## అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు 1493

ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ), పలు ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఇంజనీర్, ఫైర్ ఇన్‌స్పెక్టర్, ఆర్కిటెక్ట్, అసిస్టెంట్ ప్రోగ్రామర్, లీగల్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్.
- విభాగాలు: ఎలక్ట్రికల్, సైన్స్ అండ్ టెక్నాలజీ, సివిల్, ఆపరేషన్స్, ట్రాఫిక్, ఫైనాన్స్, లీగల్, ఎన్విరాన్‌మెంట్, తదితరాలు.
- అర్హత: పోస్టుని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, డిప్లొమా (ఇంజనీరింగ్), డిగ్రీ, బీఈ / బీటెక్, అనుభవం.
- ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 13, 2020.
- వెబ్‌సైట్: www.delhimetrorail.com/

## మేనేజ్‌మెంట్ ట్రెయినీ

ఖాళీలు 1326

కోల్ ఇండియా లిమిటెడ్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- బ్రాంచ్‌ల వారీగా ఖాళీలు: మైనింగ్ - 288, ఎలక్ట్రికల్ - 218, మెకానికల్ - 258, సివిల్ - 68, కోల్ ఆపరేషన్ - 28, సిస్టమ్స్ - 46, మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ - 28, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ - 254, పర్సనల్ అండ్ హెచ్‌ఆర్ - 89, మార్కెటింగ్ అండ్ సేల్స్ - 23, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ - 26.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ: డిసెంబరు 21, 2019
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 19, 2020.
- వెబ్‌సైట్: https://www.coalindia.in/

## టెక్నికల్ అసిస్టెంట్

ఖాళీలు 143

ఇస్రోకి చెందిన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ - తిరువనంతపురం (కేరళ), పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- భర్తీ చేసే పోస్టులు: సైంటిస్ట్, మెడికల్ ఆఫీసర్లు. ఈ విభాగంలో 80 ఖాళీలు ఉన్నాయి.
- అర్హత: పోస్టుని అనుసరించి ఇంజనీరింగ్ డిగ్రీ, ఎంబీబీఎస్, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, పీహెచ్‌డీ, అనుభవం.
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 3, 2020.
- టెక్నికల్ విభాగంలో ఖాళీలు: 63
- పోస్టుల వారీగా ఖాళీలు: టెక్నికల్ అసిస్టెంట్ - 56, సైంటిఫిక్ అసిస్టెంట్ - 4, లైబ్రరీ అసిస్టెంట్ - 3.
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 1, 2020.
- వెబ్‌సైట్: www.vssc.gov.in/VSSC/

## ప్రాజెక్ట్ అసిస్టెంట్

ఖాళీలు 95

సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ - నాగ్‌పూర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ, ఎంఎస్సీ ఉత్తీర్ణత.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఈమెయిల్ / ఆఫ్‌లైన్ ద్వారా.
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 31, 2019 (కొన్ని పోస్టులకు డిసెంబరు 23)
- వెబ్‌సైట్: www.neeri.res.in/

## సైంటిఫిక్ అసిస్టెంట్

ఖాళీలు 137

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) - కైగా (కర్ణాటక), పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- పోస్టులు: సైంటిఫిక్ అసిస్టెంట్ - బి, స్టయిపెండరీ ట్రైనీ, టెక్నీషియన్.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 6, 2020.
- వెబ్‌సైట్: https://npcil.nic.in/

# ఉద్యోగ ప్రయత్నాలకు ఉందో వ్యూహం

**ఉద్యోగ ప్రయత్నాలు విజయవంతం కావాలంటే దరఖాస్తు చేయడం దగ్గర్నుంచి నుంచి ఇంటర్వ్యూ వరకు ఎన్నో ప్రక్రియలను సమర్థంగా అధిగమించాలి. ఒకే రకమైన అర్హత, నైపుణ్యాలున్న వేల మందిలో ప్రత్యేకంగా నిలిచి ఉద్యోగం సాధించాలంటే పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దు. ఎన్ని కంపెనీలకు రెజ్యూమె పంపించినా ఇంటర్వ్యూకు పిలుపు రాదు కొందరికి. ఎంతో కష్టపడి ఇంటర్వ్యూ వరకు వెళ్లగలిగినా అక్కడ విజయం సాధించలేక కుంగిపోతుంటారు చాలా మంది. ఈ నేపథ్యంలో ఉద్యోగాన్వేషణను ఏవిధంగా ప్లాన్ చేసుకోవాలో తెలుసుకుందాం..**



ఉద్యోగం కోసం ఎక్కడ, ఎలా ప్రయత్నం చేస్తున్నారనేది కూడా కీలకమే. ఎక్కువ మంది అభ్యర్థులు చేసే తప్పు.. కనిపించిన ప్రతి జాబ్‌కు దరఖాస్తు చేయడం. ఇలా ప్రతి నోటిఫికేషన్‌కు స్పందించడం అంత మంచిది కాదు. దీనివల్ల సమయం వృథా మినహా ప్రయోజనం ఉండదు. ముందుగా మీ ప్రొఫైల్, నైపుణ్యాలకు సరిపోయే ఉద్యోగాలు ఏవో తెలుసుకోవాలి. దాని ఆధారంగా జాబ్ నోటిఫికేషన్స్‌ను వెతకాలి. లింక్‌డిన్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా లేదా సీనియర్ ఉద్యోగుల రిఫరెన్స్ ద్వారా కూడా మనకు సరిపోయే కంపెనీలను గుర్తించొచ్చు.

### 30 సెకన్లలోనే

చాలా మంది రిక్రూటర్లు రెజ్యూమె చూసేందుకు కేవలం 30 సెకన్లు మాత్రమే కేటాయిస్తున్నట్లు ఓ అధ్యయనం తెలిపింది. రిక్రూటర్‌కు ఏ మాత్రం పరిచయం లేని మనల్ని పరిచయం చేసేది రెజ్యూమె. కాబట్టి ఎలాంటి తప్పులు లేకుండా, క్లుప్తంగా, ఆకట్టుకునేలా ఎంతో జాగ్రత్తగా రెజ్యూమెను రూపొందించుకోవాలి. ఒకే రకమైన రెజ్యూమెను, కవర్ లెటర్‌ను ప్రతీసారి ఫార్వర్డ్ చేయడం అంత మంచిది కాదు. ఇటువంటి చర్య వల్ల నిబద్ధత లేని, జాబ్ పట్ల ఆసక్తి లేని వ్యక్తిగా మీపై ఇంప్రెషన్ ఏర్పడవచ్చు. కాబట్టి అప్లయి చేస్తున్న జాబ్, కంపెనీకి అనుగుణంగా రెజ్యూమెను, కవర్ లెటర్‌ను అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలి.

### సోషల్ మీడియా ప్రొఫైల్

ప్రస్తుతం రిక్రూటర్లు ఆన్‌లైన్ ప్రొఫైల్స్ ఆధారంగా తమకు కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రెజ్యూమె, మీ సోషల్ మీడియా అకౌంట్లలో ఉన్న సమాచారానికి సరిపోకుంటే.. పక్కన పెట్టే ఆస్కారం ఎక్కువ. కాబట్టి మీకు సంబంధించిన పూర్తి వివరాలు అంటే అర్హతలు, నైపుణ్యాలు, విజయాలు, గత అనుభవం వంటి అంశాలన్నీ ఆన్‌లైన్‌లో ఒకదానికొకటి సరిపోల్చే విధంగా ఉండాలి. చాలామంది ఉద్యోగ ప్రయత్నాల్లో సఫలం కాకపోవడానికి నైపుణ్యాల లోపం ప్రధాన కారణం. అభ్యర్థులు తాము దరఖాస్తు చేస్తున్న పోస్టుకు ఎలాంటి నైపుణ్యాలు అవసరమో వాటిని మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించాలి.

### కాల్ వచ్చిందంటే..

ఇంటర్వ్యూ కాల్ వచ్చింది అంటే జాబ్ ఆఫర్‌కు అడుగు దూరంలో ఉన్నట్లే. ఈ నేపథ్యంలో డ్రెస్‌కోడ్‌తోపాటు ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలపై కూడా దృష్టి సారించాలి. కంపెనీ ప్రొఫైల్, ఆపరేషన్స్, క్లయింట్స్, సంబంధిత రంగంలో వస్తున్న మార్పులు వంటి అంశాలపై పరిపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలి. ఇంటర్వ్యూ 10 - 15 నిమిషాల సమయం మాత్రమే ఉంటుంది. ఈ వ్యవధిలోనే మిమ్మల్ని మీరు బెస్ట్ అని నిరూపించుకోవాలి. కాబట్టి రెజ్యూమెలో ఉన్న అంశాలను తిరిగి ప్రస్తావించకుండా మీ అర్హతలు, నైపుణ్యాలు సదరు కంపెనీకి ఎలా ఉపయోగపడతాయో ఉదాహరణలతో ప్రస్తావించాలి. ఇంటర్వ్యూ తరవాత జీతం, ఉద్యోగం చేయాల్సిన ప్రాంతం విషయంలో డిమాండ్‌లు పెట్టకూడదు.

### ఎందుకు రాలేదో..?

ఇంటర్వ్యూ తర్వాత ఫాలోఅప్ చాలా ముఖ్యం. చాలామంది ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. ఇంటర్వ్యూ ముగిసిన తరవాత కంపెనీకి మర్యాదపూర్వకంగా మెయిల్ చేయడం మరిచిపోవద్దు. ఇంటర్వ్యూ సానుకూలంగా జరిగింది, ఇక ఉద్యోగం ఖాయమని ఉత్సాహంతో విషయాన్ని అంతటితో సరిపెట్టేస్తారు. ఇది సరికాదు. ఎందుకంటే ఒక్కోసారి ఇంటర్వ్యూ పూర్తయ్యాక మీకు సంస్థ నుంచి ఎలాంటి సమాచారం అందకపోవచ్చు. అలాంటి సమయంలో మీరే సంస్థను సంప్రదించాలి. మీకు ఉద్యోగ అవకాశం ఎందుకు రాలేదో అడిగి తెలుసుకోవాలి. అదేవిధంగా ఎప్పుడూ ఒకే ఇంటర్వ్యూపై ఆధారపడవద్దు. మీ అర్హతలు, నైపుణ్యాలు, ప్రతిభకు తగిన కొలువు కోసం అన్వేషణ సాగిస్తూనే ఉండాలి.

## రెండో కాజల్ రెడీ అవుతోంది!


కాజల్

**టా**లీవుడ్ చందమామ కాజల్ అరుదైన గౌరవాన్ని దక్కించుకోనున్నారు. సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్ మ్యూజియంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ విషయాన్ని మంగళవారం కాజల్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపారు. మేడమ్ టుస్సాడ్ సిబ్బంది కాజల్ శరీరం, జుత్తు, ముఖం, కళ్ల కొలతలు తీసుకున్నారు. ఆ ఫొటోలను షేర్ చేసి కాజల్ ఆనందం వ్యక్తం చేశారు. "చిన్నప్పుడు సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్‌లో మ్యూజియంకు వెళ్లి అక్కడి మైనం విగ్రహాల్ని మైమరిచిపోయి చూడటం నాకు ఇంకా గుర్తుంది. ఇప్పుడు నా మైనపు బొమ్మను అక్కడున్న విగ్రహాల పక్కన ఏర్పాటు చేయబోతుండటం గౌరవంగా ఉంది. కష్టానికి, వ్యక్తిగత త్యాగానికి దక్కిన గుర్తింపు ఇది. కొత్త దశాబ్దం మంచి పనులతో ప్రారంభంకానుంది. ఇన్నేళ్లగా నాకు సపోర్ట్‌గా ఉన్న అందరికీ కృతజ్ఞతలు" అని కాజల్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

## మా 'కింగ్‌ఫిషర్' మత్తు వదిలిస్తుంది!

**- చిన్నికృష్ణ**



"**ఎ**న్నో రంగులున్న ఒక రకమైన పక్షి పేరు 'కింగ్ ఫిషర్'. సాధారణంగా ఆ పేరు వినగానే మత్తు కలిగించే బీర్ గుర్తొస్తుంది. అది తాగితే కిక్ ఇస్తుంది. మా 'కింగ్ ఫిషర్' మత్తు వదిలిస్తుంది. 2014 నుండి ఇప్పటివరకూ నన్ను, ఇతరులను మోసగించిన వారిని పరిశీలించి... వారి మానవత్వాన్ని, మానవ సంబంధాలను బాటిల్‌లో పొందుపరిచా. అదే ఈ 'కింగ్ ఫిషర్'. మోసగించే వాళ్ల మత్తును వదిలించి, సమాజంలో మంచి మనుషులుగా మారుస్తుంది" అని రచయిత చిన్నకృష్ణ అన్నారు. ఆయన 'కింగ్ ఫిషర్' చిత్రంతో నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. చిన్నికృష్ణ స్టూడియోస్ సంస్థ స్థాపించి, తొలి ప్రయత్నంగా రూపొందిస్తోన్న ఈ చిత్రంతో తనయులు చిరంజీవి సాయి, బద్రీనాథ్‌లను నిర్మాతలుగా పరిచయం చేస్తున్నారాయన. రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, వి. విజయేంద్రప్రసాద్‌తో పాటు దర్శకుడు బి. గోపాల్ సినిమా టైటిల్ లోగో, నిర్మాణ సంస్థ లోగో విడుదల చేశారు. ఎంపి రఘురామకృష్ణంరాజు, దర్శకుడు కెఎస్ రవీంద్ర (బాబీ), నిర్మాతలు కెకె రాధమోహన్, దాసరి కిరణ్, హీరో హవీష్, న్యాయమూర్తి మాధవ్ పట్నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "మా సంస్థలో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు కులమతాలకు అతీతంగా అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తా. ఓ యువ దర్శకుడు 'కింగ్ ఫిషర్'కి దర్శకత్వం వహిస్తాడు" అని చిన్నికృష్ణ అన్నారు.

## మామలిద్దరూ హిట్ ఇచ్చారు

**-నాగచైతన్య**


వెంకటేశ్, పాయల్, నాగచైతన్య, రాశీఖన్నా, బాబీ

"**ఫై**నల్లీ... దేవుడా! సక్సెస్ ఇచ్చావు. చిత్రబృందం సమష్టి కృషి, కష్టంతో ఇంత పెద్ద విజయాన్ని అందుకున్నాం. చిరంజీవి సినిమా చూసి సంతోషించారు. మహేశ్ ట్వీట్ చేశారు. ఇండస్ట్రీ సమష్టిగా, పాజిటివిటీతో ఉంటే మంచిది. నెగిటివిటీ తీసేస్తే ఇండస్ట్రీ ఎప్పుడూ బాగుపడుతుంది. నేను అందరూ బావుండాలని కోరుకుంటాను" అని వెంకటేశ్ అన్నారు. కెఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో ఆయన, నాగచైతన్య హీరోలుగా డి. సురేశ్‌బాబు, టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన 'వెంకీమామ' థ్యాంక్స్ మీట్ మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. నాగచైతన్య మాట్లాడుతూ "ఇద్దరు మామలు కలిసి నాకు ఒక కమర్షియల్ బ్లాక్‌బస్టర్ ఎలా ఉంటుందో చూపించారు. నాకు నేర్పించారు. మావయ్యలకు, నాకు హిట్ వచ్చిందని కాదు... ఇది తాతగారి డ్రీమ్... ఆయన సక్సెస్! కొంతమంది దర్శకులు నా జీవితంలో, కెరీర్‌లోకి వచ్చి కొత్త దారి చూపిస్తారు. ఈ సినిమాతో కామెడీలో, యాక్షన్ ఎపిసోడ్స్‌లో బాబీ నాకు కొత్తదారి చూపించారు" అన్నారు. "సురేశ్‌బాబు అనుభవం, వెంకటేశ్ పాజిటివిటీ, చైతన్య నిజాయతీ వల్లే సినిమా తీయగలిలా" అని బాబీ అన్నారు. తెరపై మామాఅల్లుళ్ల బంధం కనిపించిందనీ, సినిమా చాలా బావుందనీ, చూసి ఆనందించామనీ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన దర్శకులు నందినీరెడ్డి, వంశీ పైడిపల్లి, చందూ మొండేటి, త్రినాథరావు నక్కిన తెలిపారు. చిత్రనాయికలు రాశీ ఖన్నా, పాయల్ రాజ్‌పుత్, సంగీత దర్శకుడు తమన్, ఫైట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అరవింద్‌తో చర్చలు ఘాటుగానే ఉంటాయి!

**- 'బన్నీ' వాసు**



"**నే**ను సినిమా నిర్మించేటప్పుడు... కథ ఫైనల్ స్టేజీలో ఉండగా అల్లు అరవింద్‌గారికి చెప్పిస్తా. తర్వాత ఆయనకు, నాకు డిబేట్స్ గట్టిగా ఉంటాయి. 'నన్ను నమ్మండి. తీశాక చూడండి' అంటాను. కొన్ని సందర్భాల్లో నాది తప్పని తెలుస్తుంది. అప్పుడు ఆయన నాకు స్వేచ్ఛనిస్తారు. బడ్జెట్ గురించి ఆలోచించకుండా తప్పును సరిచేయమంటారు. మామధ్య స్వేచ్ఛ, నమ్మకం, ఇగోలు లేకుండా మాట్లాడుకోవడమే జీఏ2 విజయాలకు కారణం" అని 'బన్నీ' వాసు అన్నారు. సాయితేజ్, రాశీ ఖన్నా జంటగా మారుతి దర్శకత్వంలో జీఏ2 పిక్చర్స్, యూవీ క్రియేషన్స్ పతాకాలపై ఆయన నిర్మించిన చిత్రం 'ప్రతిరోజూ పండగే'. అల్లు అరవింద్ సమర్పకులు. శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా 'బన్నీ' వాసు మాట్లాడుతూ "బిజీ లైఫ్‌లో పడి తల్లితండ్రుల్ని నిర్లక్ష్యం చేస్తున్న పిల్లల నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. మరణాన్ని ఎవ్వరూ తప్పించలేరు. అందుకని, చివరి రోజుల్లో ప్రతి ఒక్కరికీ సంతోషంగా వీడ్కోలు పలకాలని, ప్రతిరోజూ పండగలా సెలబ్రేట్ చేసుకోవాలని మారుతి చెప్పాడు. వినోదాన్ని, మంచి సందేశాన్ని ఇచ్చాడు. ప్రేక్షకులందరికీ కనెక్ట్ అవుతుంది. నటనలో గత చిత్రాల కంటే సాయి తేజ్ పరిణితి కనబరిచాడు. సిక్స్‌ప్యాక్ చేయాలనే ఆలోచన తనదే" అన్నారు.

## ప్రేమికుడి పోరాటం...


జానీ, తనీష్, కబీర్ దుహాన్ సింగ్

**త**నీష్ హీరోగా 'మహాప్రస్థానం' చిత్రం మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముస్కాన్‌సేథీ కథానాయిక. భానుశ్రీ మెహ్రా కీలక పాత్రలో కనిపిస్తారు. ఓంకారేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రానికి జానీ దర్శకుడు. పూజా కార్యక్రమాల అనంతరం ముహూర్తపు సన్నివేశానికి తనీష్ క్లాప్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ "నేను సినిమా సెట్‌లో అడుగుపెట్టి ఏడాది కావస్తోంది. చాలా కథలు వింటున్నా. ఏదీ నచ్చడం లేదు. జానీ చెప్పిన 'మహాప్రస్థానం' కథ ఆకట్టుకుంది. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథ ఇది. ప్రేమకోసం ఓ ప్రేమికుడు చేసే పోరాటం ఉద్వేగపూరితంగా ఉంటుంది. శ్రీశ్రీ రచించిన గొప్ప పుస్తకం పేరు నా సినిమాకు టైటిల్‌గా పెట్టడం ఆనందంగా ఉంది" అని అన్నారు. శుభాంగి పంత్, గగన్ విహారి, రవి కాలే, కేరాఫ్ కంచెరపాలెం రాజు ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వసంత కిరణ్, యానాల శివ, సంగీతం: సునీల్ కశ్యప్, సినిమాటోగ్రఫీ! బాల్ రెడ్డి.

## బాలకృష్ణతో మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలనుంది!



***"కమల్‌హాసన్ ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించారు. నటిగా నాకూ విభిన్న పాత్రలు చేయాలనుంది. మనం ఓ పాత్రలో బాగా చేశామని పేరొస్తే ఇండస్ట్రీలో అటువంటి పాత్రలే ఇస్తారు. నాకు గ్లామర్ స్టైలిష్ పాత్రలే ఇస్తున్నారు. నాకు ఏమో పక్కా పల్లెటూరి అమ్మాయిగా డీగ్లామర్ పాత్రలో నటించాలనుంది" అని సోనాల్ చౌహాన్ అన్నారు. 'రూలర్' గురించి ఆమె చెప్పిన సంగతులు...***

- 'లెజెండ్'కి ముందు బాలకృష్ణగారు సూపర్‌స్టార్ అని తెలుసు. ఆ సినిమాలో నటించే అవకాశం వచ్చినప్పుడు... ఆయన్ను కలవడానికి ముందు కొంచెం భయపడ్డా. పెద్ద స్టార్ కదా! అయితే... ఆయన్ను కలిసిన రెండు నిమిషాల్లో నా భయమంతా పోయింది. బాలయ్యగారు చాలా ఫ్రెండ్లీ, కేరింగ్ పర్సన్. ఆయనకు మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉంది. నేను కంఫర్టబుల్‌గా, సొంతింట్లో ఉన్నట్టు ఫీలయ్యేలా చేశారు.
- 'లెజెండ్', 'డిక్టేటర్', ఇప్పుడీ 'రూలర్'... మూడుసార్లు అదృష్టం నన్ను వరించింది. బాలయ్యతో మూడు చిత్రాల్లో నటించా. ఆయనతో మళ్లీ మళ్లీ పని చేయాలనుంది. కుదిరితే ఆయనతో వంద చిత్రాల్లో నటించాలనుంది. బాలయ్యతో చిత్రమనగానే కథ వినక ముందే 'రూలర్' చేయాలనుకున్నా. కెఎస్ రవికుమార్‌ని కలిసి కథ, నా పాత్ర విన్నాక సంతకం చేశా.
- బాలయ్య గతంలో ఎప్పుడూ కనిపించనంత స్టైలిష్‌గా 'రూలర్'లో కనిపిస్తారు. సాధారణంగా ఆయన్ను మాస్ హీరోగా చూస్తాం. ఈ సినిమాలో కూల్ యంగ్ స్టైలిష్ లుక్‌లో క్లాస్ హీరోగా కాసేపు, రౌడీ పోలీస్ లుక్‌లో మాస్ హీరోగా కాసేపు కనిపిస్తారు. నేను క్లాస్ లుక్ పక్కన హీరోయిన్‌గా కనిపిస్తా. నా పాత్ర పేరు హారిక. తను కోరుకున్నది ఏదో విధంగా చేయించుకుంటుంది. పర్ఫార్మెన్స్‌కు, గ్లామర్‌కు స్కోప్ ఉన్న క్యారెక్టర్.

## సత్యప్రకాశ్‌ను చూసి ఆశ్చర్యపోయా!

**- వర్మ**


ఆర్జీవి, అశోక్‌కుమార్, సి.కల్యాణ్, అంకిత, గురురాజ్

"**ప్ర**చార చిత్రాలు బావున్నాయి. మేకింగ్ వీడియోలో సత్యప్రకాశ్‌ను చూసి ఆశ్చర్యపోయా. తనలో ఇంత టాలెంట్ ఉందా? అనిపించింది. సినిమా విజయవంతమై చిత్రబృందానికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నా" అని రామ్‌గోపాల్ వర్మ అన్నారు. నటుడు సత్యప్రకాశ్‌ను దర్శకుడిగా, ఆయన తనయుడు నటరాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ... ఎ. గురురాజ్ నిర్మించిన చిత్రం 'ఊల్లాల ఊల్లాల'. నూరిన్, అంకిత హీరోయిన్లు. జాయ్ స్వరకర్త. పాటల సీడీని వర్మ ఆవిష్కరించారు. "మేమంతా కష్టపడి చేసిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. జనవరి 1న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం" అని గురురాజ్ అన్నారు. "ప్రతి సన్నివేశాన్ని నేను, గురురాజ్ చర్చించుకుని తెరకెక్కించాం" అని సత్యప్రకాశ్ అన్నారు. "రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ జానర్ చిత్రామిది" అని జాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు సి. కల్యాణ్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి... ప్రేమ!

**నూ**తన హీరో హీరోయిన్లతో తన్నీరు చిరంజీవి దర్శకత్వంలో రెడ్డిగారి విఠల్‌రెడ్డి, సక్కినాన భూలక్ష్మి నిర్మిస్తున్న చిత్రం ఇటీవల హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ నెల 20న చిత్రీకరణ ప్రారంభిస్తామన్నారు తన్నీరు చిరంజీవి. "దేశభక్తి నేపథ్యంలో ప్రేమకథతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్, విశాఖలో రెండో షెడ్యూల్ ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చిత్రాన్ని విడుదల చేస్తాం" అని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి మురుపూడి విజయ్‌కుమార్ సహనిర్మాత.


















epaper.andhrajyothy.com

| సెన్సెక్స్ | నిఫ్టీ | బంగారం | వెండి (కిలో) | రూపాయి (ఒక డాలర్‌కు) | ముడి చమురు |
|---|---|---|---|---|---|
| 413.45 | 111.05 | 78 | 110 | 2 పైసలు | |
| 41,352.17 | 12,165.00 | 38,112 | 44,275 | 70.98 | 65.67 |
| | | ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత) | | | |

# రూ.1.10 లక్షల కోట్లు

## నెలవారీ జీఎస్‌టీ వసూళ్ల లక్ష్యం



న్యూఢిల్లీ: ఆర్థిక మందగమనం కారణంగా పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోలేక పోవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జీఎస్‌టీ వసూళ్లను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలానికి (2019 డిసెంబరు-2020 మార్చి) నెలవారీ జీఎస్‌టీ వసూళ్ల లక్ష్యాన్ని రూ.1.10 లక్షల కోట్లుగా నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధన దిశగా మరింత కృషి చేయాలని పన్ను అధికారులను ఆదేశించింది. రెవెన్యూ శాఖ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే మంగళవారం ఈ విషయమై ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విభాగాల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్సింగ్ నిర్వహించారు. పన్ను ఎగవేతలను అరికట్టాలని, పన్ను చెల్లింపుదారులను వేధింపులకు గురి చేయకుండా లక్ష్య సాధనకు పాటుపడాలని వారికి సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ జీఎస్‌టీ, ఆదాయ పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని ఉన్నతాధికారులను నిర్దేశించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. 2019-20లో ప్రత్యక్ష పన్నుల ఆదాయం టార్గెట్ రూ.13.35 లక్షల కోట్లుగా ఉంది.

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గడిచిన 8 నెలల్లో 4 నెలలు మాత్రమే రూ.లక్ష కోట్లకు పైగా జీఎస్‌టీ వసూలైంది.
- ప్రస్తుత వసూళ్ల ట్రెండ్ ప్రకారంగా 2019-20 జీఎస్‌టీ ఆదాయం అంచనా కంటే కనీసం రూ.లక్ష కోట్ల మేర తగ్గే అవకాశం ఉంది.
- అక్టోబరు వరకు ప్రత్యక్ష పన్నుల ఆదాయ లక్ష్యంలో కేవలం 45 శాతమే (రూ.6 లక్షల కోట్లు) వసూలైంది.
- 2019-20 ఆర్థిక సంవత్సరానికి మొత్తం జీఎస్‌టీ ఆదాయంలో కేంద్రం తనకు లభించే వాటాను రూ.6.63 లక్షల కోట్లుగా అంచనా వేసింది.

### తగ్గనున్న ఐటీ రేట్లు!

కార్పొరేట్ వర్గాలకు రూ.1.45 లక్షల కోట్ల మేర పన్ను ఊరటనిచ్చిన కేంద్ర ప్రభుత్వం.. ఈసారి వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులకూ ఉపశమనం కల్పించాలని భావిస్తోంది. ఐటీ రేట్లతో పాటు ఈక్విటీ పెట్టుబడులపై దీర్ఘకాల మూలధన ఆర్జిత పన్ను (లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ టాక్స్) సైతం తగ్గించే అవకాశం ఉందని నలుగురు ప్రభుత్వ అధికారులు తెలిపారు. అంతేకాదు, ఇబ్బందుల్లో ఉన్న ఆర్థిక సేవల సంస్థలకు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఉద్దీపనలివ్వడం.. దేశీయంగా పెట్టుబడులు, తయారీని ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచే యోచన కూడా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఇప్పటికే కంపెనీలకు కార్పొరేట్ టాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించింది. కొత్త తయారీ యూనిట్లకైతే ఏకంగా 15 శాతానికి తగ్గింది. వచ్చే ఆర్థిక సంవత్సర (2020-21) బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

## జీఎస్‌టీ రేట్ల పెంపుపై నిర్ణయం నేడే

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్‌టీ మండలి సమావేశం బుధవారం జరగనుంది. జీఎస్‌టీ ఆదాయం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో జీఎస్‌టీ మండలి ఈ సమావేశంలో పన్ను వసూళ్ల పెంపుపై ప్రధానంగా దృష్టి సారించనుంది. ఇందుకోసం జీఎస్‌టీ రేట్లు, సుంకాలను పెంచే అవకాశం ఉంది. అయితే, పశ్చిమ బెంగాల్‌తోపాటు కొన్ని రాష్ట్రాలు జీఎస్‌టీ రేట్ల పెంపును వ్యతిరేకిస్తున్నాయి. ఆర్థిక మందగమన ప్రభావంతో ఇటు వినియోగదారులు, అటు పరిశ్రమ వర్గాలు ఒత్తిడిలో ఉన్నారని, ఈ నేపథ్యంలో రేట్ల పెంపు సముచితం కాదని ఆ రాష్ట్రాలంటున్నాయి. రేట్ల పెంపు ప్రతిపాదనపై ఆందోళన వ్యక్తం చేస్తూ నిర్మలా సీతారామన్‌కు పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి అమిత్ మిత్రా లేఖ కూడా రాశారు. పన్ను ఆదాయ లోటును పూడ్చుకునేందుకు జీఎస్‌టీ రేట్లు పెంచాలని అధికారులు సిఫారసు చేశారు. ఇందులోభాగంగా, 5 శాతం శ్లాబ్ రేటును 8 శాతానికి, 12 శాతం పన్ను రేటును 15 శాతానికి పెంచవచ్చని సమాచారం. 12 శాతాన్ని 18 శాతం శ్లాబులో విలీనం చేసే అవకాశమూ లేకపోలేదు. జీఎస్‌టీకి అదనంగా విధించే సుంకాన్ని సైతం పెంచే యోచనలో ఉంది. జీఎస్‌టీ చట్ట హయాంలో పన్ను రేట్లను నాలుగు శ్లాబులుగా (5, 12, 18, 28 శాతం) విభజించారు. విలాస వస్తువులు, సిగరెట్లు, గుట్కా వంటి అనారోగ్యకరమైన ఉత్పత్తులపైన ప్రభుత్వం 28 శాతం పన్నుకు అదనంగా 1 నుంచి 25 శాతం వరకు సుంకం కూడా వసూలు చేస్తోంది.

# విత్తలోటు పెరిగితే కష్టాలే



**దువ్వూరి సుబ్బారావు హెచ్చరిక**

ముంబై: ప్రభుత్వం విత్తలోటును నిర్దేశించుకున్న లక్ష్యం పరిధిలో ఉండేలా చూసుకోవాలని, అలా చేయని పక్షంలో సంక్షోభంలో చిక్కుకోవలసి వస్తుందని రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు హెచ్చరించారు. విత్తలోటు ఇంకా ఆర్థిక సంవత్సరం ఐదు నెలలుండగానే 107 శాతం దాటిపోయి 3.4 శాతానికి చేరిందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. విత్తలోటు పెరిగిపోతే ద్రవ్యోల్బణం విజృంభిస్తుందని, ప్రైవేటు పెట్టుబడులు వెలుపలికి పోవడంతో పాటు విదేశీ చెల్లింపుల సంక్షోభం కూడా ఏర్పడుతుందని సుబ్బారావు చెప్పారు.

### జనవరిలో రేటింగ్ తగ్గింపు: ఐఎంఎఫ్

వచ్చే నెలలో భారత్ రేటింగ్ మరింతగా తగ్గే ఆస్కారం ఉన్నదని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ గీతా గోపీనాథ్ అన్నారు. తాజా జీడీపీ గణాంకాలను, ఇతరత్రా పరిణామాలను పరిగణనలోకి తీసుకుని తాము రేటింగ్‌ను మరింత తగ్గించక తప్పకపోవచ్చని, ఇలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్న ఏకైక వర్ధమాన దేశం భారత్ అని ఆమె చెప్పారు. ఐఎంఎఫ్ అక్టోబరు నివేదికలో భారత అంచనా వృద్ధి రేటును 6.1 శాతానికి తగ్గించింది. అలాగే గణాంకాల ప్రకారం పరిశీలిస్తే 2025 నాటికి భారత్ 5 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారడం అనుమానాస్పదమేనని ఆమె అన్నారు.

### రియల్ మీ నుంచి 'పేసా'

న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్ మీ.. ఆర్థిక సేవల రంగంలోకి అడుగుపెట్టింది. రియల్ మీ పేసా పేరిట రుణాలు, మ్యూచువల్ ఫండ్లు, క్రెడిట్ స్కోర్ నివేదికల్ని వినియోగదారులకు అందించనున్నట్లు ప్రకటించింది. షామీకి పోటీగా రియల్ మీ పేసాను ప్రారంభించింది. రూ. లక్ష వరకు వ్యక్తిగత రుణాలు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ. 5 లక్షల వరకూ రుణాల్ని అందించనున్నట్లు వెల్లడించింది. క్రెడిట్ నివేదికను వెంటనే అందిస్తామని.. ప్రతి మూడు నెలలకు ఉచితంగా అప్‌డేట్స్ ఇస్తామని వివరించింది. వచ్చే ఏడాది రూ. 1000 కోట్ల రుణాల్ని మంజూరు చేయాలని భావిస్తున్నట్లు స్పష్టం చేసింది

# బ్యాంకింగ్‌లో 'బాహుబలుల'దే హవా

**చావలేకే బ్యాంకుల విలీనాలు: ఉదయ్ కోటక్**



ముంబై: దేశీయ బ్యాంకింగ్ రంగంలో బలవంతులదే రాజ్యమని ప్రముఖ బ్యాంకర్ ఉదయ్ కోటక్ స్పష్టం చేశారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న బ్యాంకుల మనుగడ కష్టమన్నారు. బ్యాంకుల విలీనాలతో వచ్చే ప్రయోజనాల కంటే, చావలేకే ఆర్థికంగా బలహీనంగా ఉన్న బ్యాంకులు, ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకుల్లో విలీనమవుతున్నాయన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంలోనూ విలీనాలు చోటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. బ్యాంకింగ్ రంగం ఇందుకు అతీతం కాదన్నారు. గతంలో ఏదైనా ప్రైవేటు బ్యాంకు సమస్యల్లో ఉంటే, ఆ బ్యాంకును ఏదైనా ప్రభుత్వ బ్యాంకులో విలీనం చేసేవారని ఉదయ్ కోటక్ అన్నారు. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదన్నారు.

### యెస్ బ్యాంక్‌కు కోటక్ బ్యాంకే సరైంది

యెస్ బ్యాంక్ ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆ బ్యాంక్‌ను టేకోవర్ చేసేందుకు కోటక్ మహీంద్రా బ్యాంకే సరైందని ఎస్‌బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ అన్నారు. యాక్సిస్ బ్యాంక్ ఎండీ, సీఈఓ అమితాబ్ చౌదరి కూడా ఇదే సూచన చేశారు. అయితే కోటక్ మహీంద్రా గ్రూప్ చీఫ్ కమ్యూనికేషన్ అధికారి రోహిత్ రావ్ ఈ సూచనలను తోసిపుచ్చారు. 'ఇవి వారి అభిప్రాయాలే తప్ప.. మా అభిప్రాయాలు కావు' అని ప్రకటించారు.

# హైదరాబాద్‌లో 'బౌన్స్' స్కూటర్ షేరింగ్ సేవలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌లో బౌన్స్ కంపెనీ డాక్‌లెస్ స్కూటర్ షేరింగ్ సేవలను ప్రారంభించింది. 2000 ఎలక్ట్రిక్ స్కూటర్లతో సేవలను ప్రారంభించామని, 2020 జూన్ నాటికి స్కూటర్ల సంఖ్యను 10 వేలకు పెంచుతామని బౌన్స్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ అనిల్ జి తెలిపారు. భారత్‌లో హైదరాబాద్ కంపెనీకి రెండో అతిపెద్ద మార్కెట్ అవుతుంది. బౌన్స్‌కు చెందిన కీలెస్ టెక్నాలజీతో స్కూటర్లలో డాక్‌లెస్ సదుపాయం ఉంటుంది. ఎక్కడి నుంచైనా బౌన్స్ స్కూటర్‌ను తీసుకుని గమ్యం చేరిన తర్వాత ఏదైనా పార్కింగ్ జోన్‌లో వదిలేస్తే సరిపోతుంది. కిలోమీటరుకు రూ.5, నిమిషానికి 50 పైసల చొప్పున వసూలు చేస్తారు. ఫస్ట్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఇందుకు హైదరాబాద్‌లో మాస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్‌తో చేతులు కలిపామని, బెంగళూరులో ఈ సేవలు అందించడానికి నమ్మ మెట్రోతో బౌన్స్ చేతులు కలిపింది.

### హెటెరో నుంచి కొత్త హెచ్ఐవీ ఔషధం

న్యూఢిల్లీ : హెచ్ఐవీ-1 రోగుల కోసం హెటెరో డ్రగ్స్.. దేశీ మార్కెట్లోకి కొత్త ఔషధం విడుదల చేసింది. 'టాఫిక్' పేరుతో విడుదల చేసిన ఈ జెనరిక్ ఔషధం హెచ్ఐవీ రోగుల్లో వైరస్ మరింత విస్తృతం కాకుండా అడ్డుకుంటుంది. ప్రస్తుతం గిలీడ్ కంపెనీ 'బిక్టార్వీ'పేరుతో మార్కెట్ చేస్తున్న ఔషధానికి ఇది జెనరిక్ వెర్షన్. హెటెరో హెల్త్‌కేర్ లిమిటెడ్ ద్వారా ఈ కొత్త ఔషధాన్ని మార్కెట్ చేయనున్నట్లు హెటెరో డ్రగ్స్ పేర్కొంది. ప్రస్తుతం హెచ్ఐవీ-1 రోగులు బిక్టెగ్రావిర్ (50 ఎంజీ), ఎంట్రిసిటాబైన్ (200 ఎంజీ), టెనోఫొవిర్ అలాఫెనామైడ్ (25 ఎంజీ) అనే మూడు ఔషధాలు వాడాల్సి వస్తోంది. ఈ మూడు ఔషధాలకు బదులుగా రోజుకు ఒక టాఫిక్ టాబ్లెట్ వాడితే సరిపోతుందని హెటెరో తెలిపింది.

# రూ.1,300 కోట్లు ఆదా

**వీఆర్ఎస్‌పై బీఎస్ఎన్ఎల్ సీఎండీ**

న్యూఢిల్లీ : స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వీఆర్ఎస్) ప్రభుత్వ రంగంలోని బీఎస్ఎన్ఎల్‌కు బాగానే కలిసిరానుంది. మొత్తం 78,569 మంది ఉద్యోగులు ఇందుకోసం దరఖాస్తు చేశారు. 2020 జనవరి 1 నుంచి వీఆర్ఎస్ అమల్లోకి వస్తుంది. వీరందరి దరఖాస్తులు ఆమోదించే అవకాశం ఉందని బీఎస్ఎన్ఎల్ సీఎండీ పీకే పర్వార్ చెప్పారు. దీనివల్ల ఈ ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలల్లోనే కంపెనీకి రూ.1,300 కోట్లు ఆదా అవుతాయన్నారు. బీఎస్ఎన్ఎల్‌లో ఎంటీఎన్ఎల్ విలీనానికి సంబంధించి రెండు కంపెనీల మధ్య చర్చలు జరుగుతున్నట్టు తెలిపారు.

## బ్యాంకులపై పెరిగిన ఫిర్యాదులు

ముంబై : బ్యాంకింగ్ సేవలపై ఖాతాదారుల ఫిర్యాదులు పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2018-19) దీనికి సంబంధించి బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు 1.96 లక్షల ఫిర్యాదులు అందాయి. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 19.75 శాతం ఎక్కువ. ఆర్‌బీఐ విడుదల చేసిన 'అంబుడ్స్‌మన్ స్కీమ్' తాజా వార్షిక నివేదిక ఈ విషయం తెలిపింది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు అందిన ఫిర్యాదుల్లో ఎక్కువ భాగం (19.17 శాతం) అనుచిత విధానాలకు సంబంధించినవే. అయితే అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ తరహా ఫిర్యాదులు 2.93 శాతం తగ్గాయి. ఏటీఎం, డెబిట్ కార్డులకు సంబంధించిన ఫిర్యాదులు మాత్రం 15.08 శాతం నుంచి 18.65 శాతానికి పెరిగాయి.

## నిరోధం 12200

**టెక్ వ్యూ**

నిఫ్టీ పాజిటివ్‌గా ప్రారంభమై ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 12150 వరకు వెళ్లి సుదీర్ఘ కన్సాలిడేషన్ సాధించింది. చివరి సెషన్‌లో మరింత దూసుకుపోయి 111 పాయింట్ల భారీ లాభంతో డే గరిష్ఠ స్థాయిలో క్లోజయింది. 12150 వద్ద బ్రేకౌట్ సాధించి కొత్త గరిష్ఠ స్థాయిలను నమోదు చేయడం సానుకూల సంకేతం. ఈ బ్రేకౌట్ వల్ల పుల్‌బ్యాక్ రియాక్షన్‌కు ఆస్కారం ఉంది. ట్రేడర్లు అప్రమత్తంగా ఉండాలి.

**బుధవారం స్థాయిలివే...**

**నిరోధం : 12200 మద్దతు : 12120**

- ప్రధాన మానసిక అవధి 12200. ఆ పైన బలంగా క్లోజయినప్పుడే మరింత అప్‌ట్రెండ్‌లో సరికొత్త గరిష్ఠ స్థాయిలకు చేరగలుగుతుంది. ప్రస్తుతం కొత్త గరిష్ఠ స్థాయిల్లో ఉన్నందు వల్ల ముందు నిరోధ స్థాయిలేవో చెప్పడం సాధ్యం కాదు.
- మద్దతు స్థాయి 12120 కన్నా దిగజారితే మైనర్ కరెక్షన్‌లో పడుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 12000..

■ వి.సుందర్ రాజా

## సాధారణంగా మెరుగు

**ఆస్ట్రో వ్యూ**

**తిథి:** మార్గశిర బహుళ సప్తమి; నక్షత్రం : పుబ్బ

**అప్రమత్తం :** మృగశిర, చిత్త, ధనిష్ట నక్షత్ర జాతకులు, కన్య, మకర రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

**ట్రెండ్ మార్పు వేళలు : 12.42**

**ధోరణి :** నిఫ్టీ ఫ్యూచర్స్ మెరుగ్గా ప్రారంభమై 1.30 వరకు అదే ధోరణిలో ట్రేడ్ కావచ్చు. ఆ తర్వాత 3 గంటల వరకు నిలకడగాను, తదుపరి చివరి వరకు మరోసారి మెరుగ్గాను ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

**ట్రేడింగ్ వ్యూహం :** నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ఎటిపి కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 3 గంటల తర్వాత కూడా ఎటిపి కన్నా పైనే ఉంటే మరిన్ని లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవలసి ఉంటుంది.

**నిరోధం : 12205, 12240**

**మద్దతు స్థాయిలు : 12125, 12090**

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

## ఫారం గేటు అమ్మకం ధరలు ( నెక్100 గుడ్లు)



| | |
|---|---|
| 17వ తేదీకి.. | |
| హైదరాబాద్ | 433 |
| 18వ తేదీకి.. | |
| చిత్తూరు | 458 |
| గోదావరి | 452 |
| విజయవాడ | 452 |
| విశాఖపట్నం | 470 |
| వరంగల్ | 436 |
| డజను గుడ్లు రూ. 65 | |

## ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 90 | విజయవాడ | 96 |
| వరంగల్ | 92 | గుంటూరు | 96 |
| మహబూబ్‌నగర్ | 90 | ఒంగోలు | 98 |
| కరీంనగర్ | 90 | చిత్తూరు | 83 |
| కర్నూలు | 90 | నెల్లూరు | 83 |
| విశాఖపట్నం | 100 | అనంతపురం | 82 |
| గోదావరి | 95 | | |

## బులియన్



| బంగారం (10 గ్రాములు) | హైదరాబాద్ | విజయవాడ | విశాఖపట్నం | ప్రొద్దుటూరు | చెన్నై |
|---|---|---|---|---|---|
| 24 క్యారెట్లు | 38,030 | 38,800 | 39,270 | 38,800 | 38,080 |
| క్రితం ముగింపు | 38,060 | 38,800 | --- | 38,800 | 38,030 |
| 22 క్యారెట్లు | 36,200 | 35,900 | 36,120 | 35,970 | 36,270 |
| క్రితం ముగింపు | 36,250 | 35,900 | --- | 35,960 | 36,220 |
| వెండి (కిలో) | 44,500 | 46,600 | 45,500 | 45,500 | 47,700 |
| క్రితం ముగింపు | 44,300 | 45,400 | --- | 45,400 | 47,500 |

# కష్టకాలం ముగిసింది

**ఇక మంచి రోజులే: ఎస్‌బీఐ చైర్మన్**



ముంబై: మొండి బకాయిల (ఎన్‌పీఏ)తో వచ్చిన కష్టకాలం ముగిసిపోయిందని ఎస్‌బీఐ చైర్మన్ రజనీశ్ కుమార్ అన్నారు. సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి బ్యాంకు ఎన్‌పీఏలు గరిష్ఠ స్థాయికి చేరాయన్నారు. ప్రస్తుత మూడో త్రైమాసికం నుంచి పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. భవిష్యత్‌లో ఏవైనా ఎదురుదెబ్బలుఎదురైనా ఎస్‌బీఐ తట్టుకోగల స్థితిలో ఉందని తెలిపారు. టెలికాం రంగానికి భారీగా రుణాలు ఇచ్చి గతంలో చేతులు కాల్చుకున్న విషయం నిజమేనన్నారు. అయితే ఇప్పుడు ఈ రంగం పరిస్థితి కూడా మెరుగు పడుతోందన్నారు. పెద్దపెద్ద ప్రాజెక్టుల రుణాలకు ప్రస్తుతం పెద్దగా డిమాండ్ లేదని రజనీశ్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక మందగమనమే ఇందుకు కారణమన్నారు.

### మూడేళ్ల తర్వాతే లిస్టింగ్

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ షేర్ల లిస్టింగ్‌పైనా రజనీశ్ కుమార్ మాట్లాడారు. ఇపుడప్పుడే ఈ షేర్ల లిస్టింగ్ ఉండదన్నారు. కంపెనీ విలువ కనీసం రూ.50,000 కోట్లకు చేరాకే ఆ విషయం ఆలోచిస్తామన్నారు. ఇందుకు ఎంత లేదన్నా రెండు మూడేళ్ల సమయం పడుతుందని తెలిపారు. అయితే అంతకంటే ముందే ఎస్‌బీఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకి వస్తుందన్నారు.

# హైదరాబాద్‌లో ఉయ్‌వర్క్ కేంద్రాలు

**7,000 సీట్ల సామర్థ్యం**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెరికాకు చెందిన కో-వర్కింగ్ స్పేస్ కంపెనీ.. ఉయ్‌వర్క్ హైదరాబాద్‌లో ఒకేసారి హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ రెండు కేంద్రాల్లో కలిసి 7,000 మంది కూర్చొని పని చేయడానికి సీట్లు ఉంటాయి. హైదరాబాద్ మార్కెట్లోకి చాలా దూకుడుగా ప్రవేశిస్తున్నామని, ప్రారంభంలోనే ఇక్కడ 7,000 సీట్లతో కార్యకలాపాలను ప్రారంభిస్తున్నామని ఉయ్‌వర్క్ ఇండియా సహ సీఈఓ రైయాన్ బెనెట్ తెలిపారు. హైదరాబాద్‌లో ఎక్కువగా ఆఫీస్ స్పేస్‌ను తీసుకుంటున్నారు ఇన్నోవేషన్, స్టార్టప్‌ల వ్యవస్థ బాగా పెరుగుతోందని చెప్పారు. మాదాపూర్‌లోని కేంద్రం 2.5 లక్షల చదరపు అడుగుల్లో విస్తరించి ఉంది. ఇందులో 4,000 సీట్లు ఉన్నాయి. దీన్ని తెలంగాణా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్ ప్రారంభించారు. ఫైనాన్షియల్ జిల్లాలోని కేంద్రం విస్తీర్ణం 2 లక్షల చదరపు అడుగులు కాగా.. ఇక్కడ 3,000 సీట్లు ఉన్నాయి. ముంబై, ఢిల్లీ, పుణే, బెంగళూరు, హైదరాబాద్ తదితర నగరాల్లో 32 చోట్ల కంపెనీకి కో-వర్కింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మొత్తం 55,000 సీట్లు, 45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం స్థలం ఉంది. భారత్‌లో కంపెనీ ప్రవేశించి దాదాపు రెండేళ్లు అవుతోంది.

# బిగ్ సితో క్విక్ హీల్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బిగ్ సి మొబైల్స్‌తో ఐటీ సెక్యూరిటీ, డేటా ప్రొటెక్షన్ సొల్యూషన్లు అందిస్తున్న క్విక్ హీల్ టెక్నాలజీస్ వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందానికి అనుగుణంగా బిగ్ సి నుంచి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే వినియోగదారులు కొత్త తరం మొబైల్ సెక్యూరిటీ సొల్యూషన్లను వినియోగించే విధంగా క్విక్ హీల్ చర్యలు తీసుకుంటుంది. వాటిపై అవగాహన కల్పిస్తుంది. బిగ్ సికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో 225 మొబైల్ స్టోర్లు ఉన్నాయి. క్విక్ హీల్ అందించే పూర్తి స్థాయి ఆండ్రాయిడ్ సెక్యూరిటీ సొల్యూషన్లను పొందగలరని క్విక్ హీల్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ కౌలాశ్ కట్కర్ తెలిపారు. మొబైల్ ఫోన్లలో డేటా వినియోగం పెరుగుతున్నందున భవిష్యత్తులో మొబైల్ ఫోన్ల నుంచి డేటాను చౌర్యం చేసే అవకాశం పెరుగుతుందని క్విక్ హీల్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో అత్యాధునిక సెక్యూరిటీ సొల్యూషన్ల ద్వారా మొబైల్ ఫోన్లకు డేటాపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని కట్కర్ అన్నారు.

# విస్తరణ బాటలో రుపీక్

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): బంగారంపై రుణాలను అందిస్తున్న రుపీక్ తన కార్యకలాపాలను రాజస్థాన్‌లోని జైపూర్‌కు విస్తరించింది. ఇప్పటికే బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, అహ్మదాబాద్, పుణె, కోయంబత్తూర్, చెన్నై, ముంబైల్లో సంస్థ కార్యకలాపాలను సాగిస్తోంది. రుపీక్‌లో కార్యకలాపాలన్నీ అత్యంత పారదర్శకంగా సురక్షితంగా ఉంటాయని రుపీక్ ఫిన్‌టెక్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కరణ్ ప్రీత్ బింద్రా వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న 30 నిమిషాలలోనే బంగారంపై రుణాన్ని ఖాతాదారుల ఇంటి ముంగిటకే అందచేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే తమ ఖాతాదారుల సంఖ్య 85 వేలు దాటిందన్నారు. వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కాగా రానున్న రోజుల్లో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.

# 15 రోజుల్లోగా తేల్చండి..

**కార్వీ కేసులో యాక్సిస్ బ్యాంక్ పిటిషన్‌పై సెబీకి శాట్ ఆదేశాలు**

న్యూఢిల్లీ: కార్వీ స్టాక్ బ్రోకింగ్ కేసులో యాక్సిస్ బ్యాంక్ పిటిషన్‌పై 15 రోజుల్లోగా ఉత్తర్వులు జారీ చేయాలని సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (శాట్) సెబీని ఆదేశించింది. సెబీ గత నిర్ణయంతో యాక్సిస్ బ్యాంక్‌కు కార్వీ తాకట్టు పెట్టిన షేర్లను జప్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. యాక్సిస్ బ్యాంక్ నుంచి కార్వీ రూ.81 కోట్ల రుణం తీసుకుంది.

# మరో ఏడాది పాటు ఐయూసీ చార్జీలు భరించాల్సిందే



## 2020 డిసెంబరు 31 వరకు చార్జీల కొనసాగింపు: ట్రాయ్

న్యూఢిల్లీ: మరో ఏడాది పాటు మొబైల్ వినియోగదారులు ఇంటర్ యూసేజ్ కనెక్టివిటీ (ఐయూసీ) చార్జీల భారాన్ని మోయాల్సిందే. ఎందుకంటే, ఈ చార్జీ ఎత్తివేతను మరో ఏడాదిపాటు వాయిదా వేస్తున్నట్లు టెలికాం నియంత్రణ మండలి 'ట్రాయ్' ప్రకటించింది. ప్రస్తుత నిబంధన ప్రకారం.. ఒక వైర్‌లెస్ నెట్‌వర్క్ వినియోగదారుడు ఇతర వైర్‌లెస్ నెట్‌వర్క్ నంబరుకు కాల్ చేసినప్పుడు, ఆ వినియోగదారుడి నెట్‌వర్క్, ప్రత్యర్థి నెట్‌వర్క్‌కు ఆ కాల్‌పై నిమిషానికి 6 పైసలు చెల్లించాల్సి ఉంటుంది. దీన్నే ఐయూసీ లేదా కాల్ టెర్మినేషన్ చార్జీగా పిలుస్తారు. గతంలో నిమిషానికి 14 పైసలుగా ఉన్న ఈ చార్జీ 2017 అక్టోబరు 1 నుంచి 6 పైసలకు తగ్గింది. 2020 జనవరి 1 నుంచి ఈ చార్జీని పూర్తిగా ఎత్తివేయాలన్నది ట్రాయ్ ప్రతిపాదన. కానీ, 2020 డిసెంబరు 31 కొనసాగిస్తున్నట్లు మంగళవారం వెల్లడించింది.

### 'టెలికాం'లో ఇక కనీస చార్జీలు!

టెలికాం రంగంలో ఉచిత కాలింగ్, చౌక డేటా సేవలకు తెరపడే అవకాశం ఉంది. భవిష్యత్‌లో ఈ రెండింటికీ కనీస చార్జీలను నిర్ణయించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. మంగళవారం ట్రాయ్ కనీస చార్జీలపై చర్చా పత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై సంబంధిత వర్గాల నుంచి జనవరి 17లోగా అభిప్రాయాలు కోరింది. జియో అరంగేట్రంతో టెలికాం రంగంలో ధరల యుద్ధం మరింత తీవ్రతరమై ప్రత్యర్థి సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దాంతో, టెలికాం సేవలపై కనీస చార్జీలను నిర్ణయించాలని పాత కంపెనీలు (ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా) గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. తొలుత ఇందుకు నిరాకరించిన నియంత్రణ మండలి, తాజాగా తన వైఖరిని మార్చుకుంది.

### త్వరలోనే 5జీ ట్రయల్స్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో (జనవరి-మార్చి) దేశంలో 5జీ ట్రయల్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భవిష్యత్ తరం టెలికాం సేవలను పరీక్షించే విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు ఏ దరఖాస్తుదారుకు అనుమతి ఇవ్వలేదు. అలాగని, తిరస్కరించనూ లేదని టెలికాం డిపార్ట్‌మెంట్‌కు చెందిన సీనియర్ అధికారి ఒకరు అన్నారు.

## 2022 నాటికి ప్రతి పల్లెకూ బ్రాడ్‌బ్యాండ్

**జాతీయ బ్రాడ్‌బ్యాండ్ మిషన్ ప్రారంభం**

వచ్చే మూడేళ్లలో (2022నాటికి) బ్రాడ్‌బ్యాండ్ సేవలను దేశంలోని ప్రతి పల్లెకూ విస్తరిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. మంగళవారం కేంద్ర సమాచార శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ జాతీయ బ్రాడ్‌బ్యాండ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ మిషన్ ద్వారా ముమ్మందు సంవత్సరాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని కేంద్రం భావిస్తోంది. ఈ మిషన్‌లో భాగంగా 30 లక్షల కిలోమీటర్ల మార్గాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. అలాగే, 2024 నాటికి ప్రతి వెయ్యి మందికి ఒక టవర్ అందుబాటులో ఉండేలా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం దేశంలో 5.65 లక్షల టవర్లున్నాయి. 2022కల్లా సంఖ్యను 10 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.


ఓయూలో అన్ని వర్సిటీల విద్యార్థుల భారీ ర్యాలీ


ఢిల్లీలో ఆందోళనకారుల బీభత్సం.. పోలీసుల భాష్పవాయు గోళాల ప్రయోగం


రాళ్ల దాడిలో గాయపడిన స్థానికుడు


కేరళలోని కోజికోడ్‌లో మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు




# వెనక్కి తగ్గం



## ఆరు నూరైనా 'కా' ను ఉపసంహరించం.. తేల్చిచెప్పిన అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబరు 17: పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ- కా) దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు రగిలిస్తున్న వేళ కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై ఓ స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఆరు నూరైనా ఈ చట్టంపై వెనక్కి తగ్గేది లేదనీ, దీని అమలుకు ప్రభుత్వం శిలా సదృశంగా సుదృఢంగా కట్టుబడి ఉందని, విపక్షాలు కోరుతున్నట్లు దీనిని ఉపసంహరించుకునే ప్రశ్నే లేదని తేల్చిచెప్పారు. "ఈ చట్టం మైనారిటీలకు వ్యతిరేకం కాదు. దేశంలో ఏ ముస్లిం హక్కులనూ, పౌరసత్వాన్ని హరించదు. అసలు భారతీయ ముస్లింలకు సంబంధించి ఎలాంటి నిబంధనలూ ఇందులో లేవు. వారు ఈ దేశ పౌరులు. విదేశాల్లో బాధలు పడుతున్న వేలాది మంది ముస్లిమేతరులకు పౌరసత్వం కల్పించి వారు గౌరవంగా బతికే అవకాశం కల్పిస్తుంది" అని ఆయన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 'ఇది న్యాయ సమీక్షకు నిలుస్తుంది. మరో విషయం ఏంటంటే.. ఇది నెహ్రూ-లియాకత్ అలీ ఒప్పందంలో ఉన్నదే. నెహ్రూ ఆనాడు దీనిని అమలు చేయాలనుకున్నారు. ఇతర దేశాల్లో బాధలు పడుతూ మన ఆశ్రయం కోరి వచ్చేవారికి పౌరసత్వం ఇవ్వడానికి కట్టుబడ్డట్లు ఆనాడు నెహ్రూ, పటేల్, రాజేంద్ర ప్రసాద్ మొదలైన కాంగ్రెస్ అగ్రనేతలంతా చెప్పారు. 1950లోనే కాంగ్రెస్ ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. ఇక మహాత్మాగాంధీ 1947లోనే ఈ విషయాన్ని చెప్పారు. 70 ఏళ్ల పాటు దీనిని కాంగ్రెస్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తొక్కిపెట్టింది. మేం ఇప్పుడు అమలుచేయబోతున్నామంతే.. వారి హామీని నేను అమలు చేస్తుంటే నన్ను మతతత్వ వాది అంటున్నారు. ఇన్నాళ్లూ ఒక పాట, ఇప్పుడు మరో పాట. మన్మోహన్, గులాంనబీ ఆజాద్‌లకు నేను సవాల్ విసురుతున్నా... పాకిస్థానీ ముస్లింలందరికీ ఈ దేశ పౌరసత్వం ఇవ్వడం సాధ్యమయ్యే పనేనా? ఇవ్వగలరా?" అని షా నిలదీశారు.

### ప్రజల్ని రెచ్చగొడుతున్నాయి..

కాంగ్రెస్ సహా విపక్షాలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని, ప్రజలను రెచ్చగొడుతున్నాయని ఆయన ఆరోపించారు. "2014 నుంచి నేటి దాకా చట్టంలో పేర్కొన్న మూడు దేశాలు- అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వచ్చి తలదాచుకున్న 600 ముస్లింలకు మా ప్రభుత్వం పౌరసత్వం ఇచ్చింది. 6లక్షల మంది శ్రీలంక తమిళులకూ పౌరసత్వం కల్పించాం. ఆ మూడు దేశాల్లో ముస్లింల జనాభా తగ్గలేదు. హిందువుల జనాభా తగ్గింది. ఎందుకంటే వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు కాబట్టి. అందుకే ఈ చట్టం" అని షా చెప్పుకొచ్చారు.

### ఆ రెండూ వేర్వేరు..

"ఎన్ఆర్‌సీ వేరు.. పౌరసత్వ చట్టం వేరు. జాతీయ పౌరుల జాబితా లేని దేశమేదైనా ఉందా? మనకెందుకు లేదు? ప్రపంచంలోని ఏ దేశమూ సరైన పత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా చొరబడే ఏ వ్యక్తికీ పౌరసత్వం కల్పించదు. ఎవరైనా ఎకాఎకిన అమెరికాకు వెళ్లి వెన్వెంటనే అక్కడ పౌరులైపోగలరా? ఏ ఐరోపా దేశంలోనైనా సాధ్యమా?" అని హోంమంత్రి ప్రశ్నించారు. "అసలు హిందువో లేక ముస్లిమో ఎలా గుర్తిస్తారని అబద్ధమాడతారు కదా..' అని ప్రశ్నించినపుడు- 'ఎలా గుర్తించాలో మాకు తెలుసు. ఎవరు హిందువో, ఎవరు బాధలు పడ్డ హిందువో, ఎవరు అబద్ధమాడుతున్నారో తెలుసుకోగలం" అని బదులిచ్చారు."దేశంలో 224 దాకా విశ్వవిద్యాలయాలుంటే అందులో కేవలం 22 వర్సిటీల్లోనే ఆందోళనలు చెలరేగాయి. ఈ 22లోనూ కేవలం నాలుగింటిలో- జామియా, ఏఎంయూ, జేఎన్‌యూ లాంటి వర్సిటీల్లోనే తీవ్రత ఎక్కువగా ఉంది. అక్కడి విద్యార్థులు ఈ 'కా' గురించి సమగ్రంగా తెలుసుకోకుండా ఆందోళన చేస్తున్నారు" అని తెలిపారు.

### ఎవరి పని వారిదే

దేశ ఆర్థికాన్ని విస్మరించి ఇలాంటి చట్టాలెందుకు.. అని ప్రశ్నించగా- 'ఎవరి పని వారిది. అది ఆర్థిక వ్యవహారం. మాది దేశ భద్రత, ఇతర అంశాలు. అంతర్జాతీయ పరిణామాలు కూడా ఆర్థికవృద్ధి మందగమనానికి కారణం. ఇపుడు 4.5 శాతం ఉండి ఉండొచ్చు, కానీ ఇదే ఒకప్పుడు 7.5 శాతాన్ని చేరుకున్న సందర్భం లేదా? ఆర్థిక పరిస్థితి కూడా పుంజుకొంటుంది. నిర్మల తీసుకుంటున్న చర్యలు భేష్" అని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర రాజకీయం తమకు ఓ పాఠమని అమిత్ షా అంగీకరించారు. 'ఏం చెయ్యం..? మా సహచరుడు మమ్మల్ని వదిలి, సిద్ధాంతాల్ని వదిలి పారిపోయాడు' అని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీలో మళ్లీ హింస

న్యూఢిల్లీ, డిసెంబరు 17: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి హింస చెలరేగింది. పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం శీలంపూర్, జఫ్రాబాద్ ప్రాంతాల్లో చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఘర్షణల్లో 12 మంది పోలీసులు సహా 21 మంది గాయపడ్డారు. ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. మూడు మోటారు సైకిళ్లను తగులబెట్టారు. మూడు బస్సులను, రెండు పోలీసు బూత్‌లను ధ్వంసం చేశారు. ఒక మొబైల్ టాయ్‌లెట్‌కు కూడా నిప్పుపెట్టారు. పోలీసు బూత్‌లోని ఎల్ఈడీ టీవీని, బూత్ సమీపంలో ఏర్పాటు చేసిన 8 సీసీ టీవీ కెమెరాలను ఆందోళనకారులు ఎత్తుకెళ్లిపోయారు. మధ్యాహ్నం వరకు నిరసన ప్రదర్శన ప్రశాంతంగానే సాగిందని, ఆ తర్వాత 4,000 మంది వచ్చి చేరడంతో హింసాత్మకంగా మారిందని పోలీసులు తెలిపారు. శీలంపూర్ టీ-చౌక్ వద్ద ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. మళ్లీ మంగళవారం రాత్రి శీలంపూర్ బ్రిజ్‌పురి ప్రాంతంలో ఆందోళనలు చెలరేగాయి. పోలీసు సిబ్బందిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారని అధికారులు తెలిపారు. కొద్దిసేపటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది. మంగళవారం ఉదయం ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా వద్దకు వేలాది మంది ప్రజలు చేరుకుని సీఏఏ, ఎన్ఆర్సీకి నిరసన తెలిపారు. దేశవ్యాప్తంగా మూడో రోజూ ఆందోళనలు కొనసాగాయి. పుణెలోని ఫెర్గ్యూసన్ కాలేజీ విద్యార్థులు క్యాంపస్‌లోనే ర్యాలీ నిర్వహించారు. చెన్నై యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనను పోలీసులు ప్రవేశించి భగ్నం చేశారు. కేరళ, తెలంగాణ, తమిళనాడు, అసోం, పశ్చిమ బెంగాల్ సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం కూడా ఆందోళనలు జరిగాయి. జామియా విద్యార్థులకు సంఘీభావంగా హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ క్యాంపస్‌లో మౌన ప్రదర్శన నిర్వహించింది. కేరళలో రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం, కాంగ్రెస్ సహా 30 ఇస్లామిక్, రాజకీయ పార్టీలు ఉదయం నుంచి రాత్రి వరకూ హర్తాళ్ నిర్వహించి నిరసన ప్రదర్శనలు చేపట్టాయి.



### పాకిస్థానీలందరికీ పౌరసత్వం ఇస్తారా?



*సీఏఏపై అసత్య ప్రచారంతో మైనారిటీల్లో కాంగ్రెస్ భయాన్ని సృష్టిస్తోంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లో మత వివక్ష, దాడులు భరించలేక శరణార్థులుగా వచ్చిన మైనారిటీలకు (ముస్లిమేతరులు) మాత్రమే ఈ చట్టం వర్తిస్తుంది. తిరిగి తమ దేశానికి వెళ్లలేక, ఇక్కడ దయనీయ పరిస్థితులు అనుభవిస్తున్న వారికి దీని వల్ల ఊరట లభిస్తుంది. భారతీయ ముస్లింలతో పాటు ఎవ్వరి హక్కులకూ ఈ చట్టం వల్ల భంగం వాటిల్లదు. కాంగ్రెస్, ఆ పార్టీ మిత్రపక్షాలకూ సవాల్ చేస్తున్నా. పాకిస్థానీలందరికీ భారత పౌరసత్వం ఇచ్చేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా? ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకొస్తారా? ఈ విషయాన్ని మీరు బహిరంగంగా ప్రకటిస్తారా?.*

*- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ*

### వారిది ఆత్మవంచనే

**గోపాల్‌కృష్ణ గాంధీ**

న్యూఢిల్లీ, డిసెంబరు 17: "మతాన్ని గౌరవించకుండా.. తమనుతాము లౌకికవాదులని చెప్పుకునేవారిది కేవలం అహంకారం మాత్రమే కాదు.. ఆత్మవంచన. వారు తమను తాము దెబ్బతీసుకుంటున్నట్లే" అని మహాత్మాగాంధీ మనవడు, పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్ గోపాల్‌కృష్ణ గాంధీ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన న్యూఢిల్లీలో మాట్లాడుతూ.. మధ్య తరగతి అభిప్రాయాన్ని తృణీకరించి తమను తాము మేధావులమని చెప్పుకొనేవారు దురహంకారులని అన్నారు. కేంద్రం తీసుకురానున్న డేటా భద్రత బిల్లుపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.




### బడి, బండి, ఈఫిల్ టవర్.. అన్నీ బంద్

'ఈఫిల్ టవర్ మూసివేయబడింది' అని ఉన్న ఈ సూచికను చూశారా!! 'రిటైర్మెంట్ సంస్కరణలను నిరసిస్తూ కార్మికులు, ఉద్యోగులు తలపెట్టిన సమ్మెతో ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో జనజీవనం స్తంభించిన తీరుకు ఈ చిత్రమే సాక్ష్యం. రైళ్ల డ్రైవర్లు, టీచర్లు, డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్టులు, లాయర్లు, కార్మికులు ఇలా సకల జనులు మంగళవారం జరిగిన సమ్మెలో భాగమయ్యారు. రైళ్లు నడవక పర్యాటకులు ఎక్కడివారు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. పాఠశాలలు తెరుచుకోకపోవడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. - ప్యారిస్

### 5 మతాలకు మైనారిటీ హోదాకు సుప్రీం నో

న్యూఢిల్లీ, డిసెంబరు 17: మైనారిటీ అన్న పదానికి నిర్వచనం మార్చాలని కోరుతూ ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన, పార్సీ మతాలకు దేశవ్యాప్తంగా ఒకే తీరున మైనారిటీ హోదాను కల్పించడం సరికాదని అంటూ బీజేపీ కార్యకర్త అశ్వనీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండానే సుప్రీంకోర్టు కొట్టేసింది. మతం అనేదానిని దేశవ్యాప్తంగా ఒకే విధంగా చూడాలని చీఫ్ జస్టిస్ ఎస్ఏ బోబ్డే, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ తేల్చిచెప్పింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌పరాశరన్ వాదించారు. 8 రాష్ట్రాల్లో హిందువులు మైనారిటీలన్న మాట నిజమే అయినా ఈ పిటిషన్‌ను కేంద్రం సమర్థించడం లేదని అటార్నీ జనరల్ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

### సైన్యం కాల్పుల్లో ఇద్దరు పాక్ కమాండోల హతం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 17: జమ్ముకశ్మీర్ పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంట పాకిస్థాన్ చొరబాటు యత్నాలను మంగళవారం భారత సైన్యం తిప్పికొట్టింది. ఈ కాల్పుల్లో పాక్ సైన్యంలోని స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ)నకు చెందిన ఇద్దరు కమాండోలు మృతి చెందారు. తూటా గాయాలై.. భారత జవాను సుఖ్విందర్ సింగ్ ప్రాణాలు కోల్పోయారు.

### దక్షిణాఫ్రికాలో హిందువులకో పార్టీ

జొహన్నెస్‌బర్గ్, డిసెంబరు 17: ప్రభుత్వానికి హిందువుల గళం వినిపించడమే లక్ష్యంగా దక్షిణాఫ్రికాలో హిందూ యూనిటీ మూవ్‌మెంట్ (హెచ్‌యూఎం) పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటైంది. దీనికి రామ్ మహరాజ్ చైర్మన్‌గా, డర్బన్‌కు చెందిన జయరాజ్ బచు జాతీయనాయకుడిగా వ్యవహరించనున్నారు.దక్షిణాఫ్రికాలో ఇప్పటికే ముస్లింలు, క్రైస్తవులకు పార్టీలున్నాయి.

### కన్నడిగులకూ 'ఎమర్జెన్సీ' పింఛన్!

బెంగళూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగానే.. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి, జైలుపాలైనవారికీ కర్ణాటకలో పింఛను లభించనుంది. మంగళవారం తమతో జరిగిన భేటీలో ఈఅంశంపై సీఎం యడియూరప్ప సానుకూలంగా స్పందించారని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ వెల్లడించారు.

### అవినీతి మాజీ ఐటీ కమిషనర్ అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 17:అవినీతి కేసులో ఉద్వాసనకు గురైన ఆదాయ పన్ను కమిషనర్ ఎస్కే శ్రీవాస్తవను సీబీఐ అరెస్టు చేసింది. అవినీతి అభియోగాలపై ప్రభుత్వం ఆయన్ని జూన్‌లో బలవంతంగా రిటైర్‌మెంట్ చేయించింది. అదే నెలలో ఆయన డబ్బుకి కక్కుర్తిపడి పాత తేదీలతో 104 ఉత్తర్వులిచ్చారు. ఈ తతంగం బయటపడటంతో సీబీఐ కేసు నమోదైంది.


పశ్చిమగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులతో సీఎం

# జనవరి నుంచి గ్రామబాట

- అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసివెళ్లాలి
- సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం
- కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలతో సీఎం

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికార యంత్రాంగం, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు జనవరి నుంచి గ్రామాల బాట పట్టాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆదేశాల అమలులో గందరగోళపడవద్దని, సందేహాలుంటే సీఎంవోతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని సూచించారు. మంగళవారం రాత్రి ఇక్కడి బెరమ్‌పార్క్‌లో ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలకు ప్రత్యేక విందు ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్నీ, డీజీపీ గౌతమ్ సవాంగ్, జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఓ టేబుల్‌ను ఏర్పాటు చేశారు. ఆ టేబుల్ చుట్టూ ఆ జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు కూర్చున్నారు. సీఎం, సీఎస్, డీజీపీ, సీఎంవో అధికారులు ప్రతి టేబుల్ వద్దకూ వారితో మాట్లాడారు. అధికారికంగా విడుదల చేసిన సమాచారం, విశ్వసనీయ వర్గాలు అందించిన వివరాల ప్రకారం.. విందు కార్యక్రమానికి సీఎం రాకముందే.. ఆయన కార్యాలయం అధికారులు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. ఆయా జిల్లాల్లో ఉన్న రాజకీయ, సామాజిక, ఆర్థిక సమస్యలు, పాలనాపరమైన ఇబ్బందులు తదితర అంశాలపై వివరాలు తీసుకున్నారు. జనవరి నుంచి నేతలతో కలిసి గ్రామాల బాటపట్టేందుకు కలెక్టర్లు రెడీగా ఉండాలని సీఎం చెప్పారు. గత ఆరు నెలల్లో పేదల సంక్షేమం తెచ్చిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. 'ఒక్క అవినీతిలో తప్ప.. మిగతా అన్ని అంశాల్లో మీరు కలిసి మెలిసి పనిచేయాలి. పాలు, నీళ్లలా కలిసిపోవాలి. మీ మధ్య చక్కటి సమన్వయం నెలకొనాలి. 2-3 లక్షల మంది ఓట్లేస్తే ఎమ్మెల్యేలు గెలిచారు. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. వారు ఫోన్లు చేస్తే ఎత్తండి. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రాత్రి 9 తర్వాత అధికారులకు ఫోన్లు చేయకపోవడమే మంచిది. ఏ సమస్య, సందేహం తలెత్తినా సీఎంవో అధికారులు తోడుగా ఉంటారు' అని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి గ్రామ సచివాలయాలు పూర్తిస్థాయిగా పని చేస్తాయని చెప్పారు.

### కఠినంగా ఉన్నా రూల్స్ మార్చం..

ఫించన్ల అమలుపై పెట్టిన నిబంధనలు కొంత కఠినంగా ఉన్నాయని, వాటి వల్ల చాలా మంది పేర్లు జాబితా నుంచి తొలగించాల్సి వస్తోందని.. రూల్స్‌ను సవరిస్తే చాలా బాగుంటుందని ఓ కలెక్టర్ విన్నవించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. రూల్స్‌ను మార్చేది లేదని స్పష్టం చేశారు. అర్హులైన వారికే న్యాయంగా ఫించన్ దక్కేలా నిబంధనలు తీసుకొచ్చామని, వాటిని మార్చేది లేదని తేల్చిచెప్పారు. ఇసుక విషయంలో గందరగోళం వద్దని సూచించినట్లు తెలిసింది.



# ముషారఫ్‌కు మరణశిక్ష

## దేశద్రోహం కేసులో పాక్ మాజీ అధ్యక్షుడు దోషి: పెషావర్ కోర్టు

### దుబాయ్‌లో తలదాచుకుంటున్న మాజీ నియంత

ఇస్లామాబాద్, డిసెంబరు 17: పాకిస్థాన్ మాజీ నియంత జనరల్ (రిటైర్డ్) పర్వేజ్ ముషారఫ్ (76)కు ఇస్లామాబాద్‌లోని ఓ ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. 2007 నవంబరు 3న దేశ రాజ్యాంగాన్ని రద్దు చేసి, ఎమర్జెన్సీ విధించినందుకు ఆయనకు ఈ శిక్ష విధిస్తున్నట్లు ఇస్లామాబాద్‌లోని కోర్టు ప్రకటించింది. పాక్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 6 ప్రకారం ఇలా దేశ రాజ్యాంగాన్ని రద్దు చేసినా, సస్పెండ్ చేసినా, దానికి తూట్లు పొడిచినా.. దేశద్రోహం కిందకు వస్తుంది. నవాజ్ నేతృత్వంలోని పీఎంఎల్(ఎన్) ప్రభుత్వం 2013లో ఆ యనపై ఈ రాజద్రోహం కేసు వేసింది. ఆయనో దోషిగా 2014లోనే నిర్ధరించినా తీర్పు ఇవ్వకుండా వాయిదా వేశారు. ఎప్పటికైనా ఈ దేశంలో ఉంటే తన ప్రాణాలకు ముప్పే అని భావించిన ముషారఫ్... చికిత్స పేరుతో 2016లో దుబాయ్ వెళ్లిపోయారు. ఇప్పటిదాకా స్వదేశానికి తిరిగి రాలేదు. ఆరోగ్య, భద్రతా కారణాల రీత్యా రావడం లేదని చెప్పి ఆయన అక్కడే సెటిలైపోయారు. పాక్ చరిత్రలో ఉరిశిక్ష పడ్డ తొలి మాజీ అధినేత ముషారఫే! అంతకుముందు జనరల్ యాకూబ్ ఖాన్, జనరల్ యాహ్యా ఖాన్, జనరల్ జియావుల్ హక్ కూడా ఇదే రీతిన రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేసి నియంతృత్వాన్ని చెలాయించినా వారు కోర్టు విచారణలు ఎదుర్కోలేదు. తాజా తీర్పును పూర్తిగా సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని పాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ తీర్పు దురదృష్టకరమని ముషారఫ్ వ్యాఖ్యానించారు. 30 రోజుల్లోగా ఆయ న పాక్ వచ్చి స్వయంగా అప్పీలు దాఖలు చేయా ల్సి ఉంటుంది. అయితే ఈ తీర్పుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముషారఫ్ సొంత పార్టీ- ఆల్ పాకిస్థానీ ముస్లింలీగ్(ఏపీఎంఎల్) దీనిని- ఆయన తరఫున తామే సవాల్ చేస్తామని ప్రకటించింది. ఆసుపత్రిలో ఉన్న వ్యక్తి ఎలా వస్తారని ప్రశ్నించింది. ఎమిలాయ్‌డాసిస్ అనే అరుదైన జబ్బుతో ముషారఫ్ బాధపడుతున్నారు. ఎమిలాయిడ్ అనే అసాధారణ ప్రొటీన్ బోన్ మారోలో ఉత్పత్తై శరీరంలోని ఏ దో ఒక అంగంలో నిక్షిప్తమై క్రమేణా ఆ శరీరభాగాన్ని తినేస్తుందది. ముషారఫ్ నరాల్లోని క్షిప్తమై ఇపుడాయన కూర్చోలేని, కాసేపు కూడా ని లబడలేని పరిస్థితి కల్పిస్తోంది. ఎక్కువ సేపు మం చంపైనే ఉంటున్నట్లు పాక్ మీడియా పేర్కొంది.

నేను పాక్‌కు ఎంతో సేవ చేశాను. దేశం కోసం పోరాడాను. దేశ మధ్యతరగతికి ఓ స్థాయిని కల్పించాను. ఆర్థిక రంగానికి జవసత్వాలిచ్చాను. ఉగ్రవాదంపై పోరాడాను. అలాంటి నేను దేశద్రోహినా..?

*- జనరల్ పర్వేజ్ ముషారఫ్*

ముషారఫ్ ఎన్నటికీ దేశద్రోహి కారు. ఒక నిందితుడికి తన కేసు వాదించుకొనే హక్కుంటుంది. దాన్ని ఆయనకు కల్పించకపోవడం న్యాయసూత్రాలకే విరుద్ధం. కోర్టు తీర్పు హడావిడిగా వెలువరించినట్లుంది.

*- మేజర్ జనరల్ ఆసిఫ్ గఫూర్*

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

**బహిరంగ T.N.No. GNT/M/10/ Tenders/ 2019, తేది: 16-12-2019**

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు ఒక్కొక్క దానికి ఎదురుగా చూపిన తేది మరియు సమయం వరకు ఇ-టెండర్లు (IREPS) కోరుతున్నారు.

క్ర.సం. 1 టెండరు నం.:GNT/M/15/Sand/GNT/2019 **పని వివరణ:** రెండు సంవత్సరాల కాలానికి (730 రోజులు) GNT & NLPD వద్ద సాండ్ గేర్ గమనించుటకు ఒక్కొక్కటి 30 కిలోల బరువు వాటర్ ప్రూఫ్ బ్యాగులలో RDSO Spec AAR-M-916-51 కు శుభ్రపరిచిన, ఎండబెట్టిన, జల్లడపట్టిన నది ఇసుక సరఫరా మరియు ఆ ఇసుకను లోకోమోటివ్‌లోనికి లోడింగ్. **పని విలువ:** రూ.63,77,494.34, **బయానా:** రూ.1,27,600/-, **టెండరు ఫారం ధర:** రూ.5,000/-, **కాంట్రాక్టు కాలం:** 2 సంవత్సరాలు, **ఇ-వేలం ముగింపు తేది మరియు సమయం:** 10.01.2020 న 15.00 గం.కు, **ఇ-టెండరు తెరచు తేది మరియు సమయం:** 10.01.2020 న 15.30 గం.కు

ఇ-బిడ్లు దాఖలుకు ఆఖరి తేది 10.01.2020 న 15.00 గం.వరకు, సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**కు లాగాన్ కాగలరు. ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇపోర్టల్ **E-portal www.ireps.gov.in**ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
**సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, గుంటూరు**

**ఇ-టెండరు ప్రకటన నం. 18 నుండ 19, తేది 16.12.2019**

దిగువ పనుల కొరకు చెల్లుబాటులోగల B గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారుచే **10.01.2020**న 15.30 గం.వరకు ఇ-టెండర్లు కోరబడుతున్నవి.

క్ర.సం.01: టెండరు రిఫరెన్స్ నం. GNT/E. 18/2019-20 తేది 16.12.2019 **టెండరు పేరు:** గుంటూరు **డివిజన్ :** దిగువమెట్ట రైల్వే స్టేషన్‌ను ఎనర్జీ న్యూట్రల్ స్టేషన్‌కు మార్పు చేయుట. **సుమారు విలువ:** రూ.1140100.13, **బయానా:** రూ.22800/-, **టెండరు ఫారం ధర (వాపసు రానిది) :** రూ.2,000/-

క్ర.సం.2: టెండరు రిఫరెన్స్ నం. GNT/E.19/2019-20, తేది: 16.12.2019, **టెండరు పేరు:** గుంటూరు **డివిజన్:** గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి కొరకు 2 నంబర్ల ఎస్కలేటర్లు ఏర్పాటు చేయుట- ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్స్ **సుమారు విలువ:** రూ.1387292.85, **బయానా:** రూ.27700.00, **టెండరు ఫారం ధర(వాపసు రానిది) :** రూ.2,000/-

**ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం:** 10.01.2020న 15.30 గం.వరకు. తదుపరి ఇదే తరహా పనులు మరియు ఏదేని సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** కు **10.01.2020**న 15.30 గం.వరకు లాగాన్ చేయవచ్చును. ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇపోర్టల్ **www.ireps.gov.in** ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
**సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (M), గుంటూరు**

**T.No.GTL-EM-32-2019-20 తేది: 12.12.2019**

భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1 టెండరు నం. GTL-EM--32-2019-20, **పని పేరు:** గుంతకల్ డివిజన్ : 5 సంవత్సరాల కాలానికి గుంతకల్ స్టేషన్ వద్ద 2 నంబర్ల ఎలక్ట్రిక్ ఆపరేటెడ్ ప్యాసింజర్ లిఫ్టుల కొరకు వార్షిక నిర్వహణ కాంట్రాక్టు. **సుమారు విలువ:** రూ.22,41,356/-, **బయానా:**రూ.44,800/-, **టెండరు డాక్యుమెంట్ ధర :** రూ.3,000/-, **ముగింపు తేది మరియు సమయం:** 03.01.2020 న 12.00 గం.కు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు **http://www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు, టెండరుకు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది
**గమనిక:** ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులోగల డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.
**సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (M), గుంతకల్**

**T.N.No.MECH-CW-GTL-19-20-e-Tn-15,23, తేది: 14.12.2019**

భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారు 10.01.2020 న 15.00 గం.వరకు దిగువ పనుల కొరకు బహిరంగ టెండరు కోరుతున్నారు.

**క్ర.సం.1 : టెండరు నం** MECH-C&W-GTL-19-20-e-Tn-15 **పని పేరు:** కోచింగ్ డిపో, టిపిటివై వద్ద ఐవోహెచ్/సిక్ లైన్ కార్యకలాపాల కొరకు 10 టిఇ సామర్థ్యం కలిగిన రోడ్ మొబైల్ క్రేన్ అద్దెకు తీసుకొను పని కాంట్రాక్ట్ పని **అంచనావ్యయం:** రూ.8,63,277/-, **బయానా:** రూ.17,300.00, **టెండరు ఫారం ధర:** రూ.2,000/-, **కాలం:** రెండు సంవత్సరాలు.

**క్ర.సం.2 : టెండరు నం** MECH-C&W-GTL-19-20-e-Tn-23 **పని పేరు:** తిరుపతి క్యారేజ్ రిపేర్ షాప్ మరియు తిరుపతి కోచింగ్ డిపో మధ్యన 18 నెలల పివోహెచ్ పీరియాడిసిటీ ఐవోహెచ్ కోచ్‌ల కొరకు వీల్ సెట్స్‌తో ఐసిఎఫ్ బోగీల రవాణా కొరకు కాంట్రాక్చువల్ పని. **పని అంచనావ్యయం:** రూ.16,93,049.00, **బయానా:** రూ.33,900.00, **టెండరు ఫారం ధర :** రూ.2,000/-, **కాలం:** రెండు సంవత్సరాలు.

**ముగింపు తేది మరియు సమయం:** 10.01.2020 న 15.00 గం.కు
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు **http://www.ireps.gov.in** కు లాగిన్ చేయగలరు, టెండరుకు ఏదేని సవరణ ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.
**సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, గుంతకల్**

A2019

**తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.**

## విద్యార్థి హక్కును హరించడమే..

- ఆంగ్ల మాధ్యమం జీవోలు రద్దుచేయండి.. హైకోర్టులో మరో పిల్

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లి శ్రీనివాస్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. విద్యార్థి తనకు నచ్చిన మాధ్యమాన్ని ఎంపిక చేసుకునే ప్రాథమిక హక్కును రాజ్యాంగం ప్రసాదించినప్పటికీ.. బలవంతంగా ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దడం సరికాదని, చిన్నారుల ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతోందని పిటిషనర్ గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రయత్నంతో తెలుగు భాషకున్న గొప్ప సంస్కృతి నిర్వీర్యమైపోతుందన్నారు. ఈ నిర్ణయం ఏమాత్రం సరికాదని, కాబట్టి దీనికి సంబంధించి జారీచేసిన 81, 85 జీవోలను రద్దు చేసి, విద్యార్థులు తమకు ఇష్టమైన మాధ్యమాన్ని ఎంపిక చేసుకునే హక్కును కల్పించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. పిటిషన్‌లో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యా కమిషనర్, సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ కౌన్సిల్ డైరెక్టర్, కేంద్ర ప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శిలను ప్రతివాదులుగా పేర్కొన్నారు.

## 23న స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన


శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రజత్‌భార్గవ

కడప, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కడప ఉక్కు పరిశ్రమకు ఈ నెల 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు గ్రామాల మధ్య ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పరిశ్రమ ఏర్పాటుకు ఏపీ హైగ్రేడ్ స్టీలు కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామంలో 1758.08 ఎకరాలు, పెద్దదండ్లూరు గ్రామ పరిధిలో 1390.60 ఎకరాలను ప్రభుత్వం ఏపీ హైగ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఆ భూమిని మంగళవారం పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్ భార్గవ, కలెక్టర్ హరికిరణ్‌ల సమక్షంలో జమ్మలమడుగు తహశీల్దారు మధుసూదన్‌రెడ్డి పొసెషన్ సర్టిఫికెట్(భూమి)ను ఏపీ హైగ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఎండీ మధుసూదన్‌కు అప్పగించారు. అనంతరం శంకుస్థాపన చేయనున్న స్థలం వద్ద ఏర్పాట్లను రజత్‌భార్గవ పరిశీలించారు.

## రాష్ట్రానికి ఎలక్ట్రిక్ బైక్ కంపెనీ: మేకపాటి

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): చైనాకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన కంపెనీ డీవో ఈవీటెక్ రాష్ట్రానికి రానుంది. కృష్ణపట్నం ఓడరేవు వద్ద ప్లాంటు నెలకొల్పే ఈ కంపెనీ.. మూడేళ్లలో సుమారు రూ.710కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. తొలి విద్యుత్ మోటార్ సైకిల్‌ను 2020 ఫిబ్రవరికల్లా ఉత్పత్తి చేస్తుందని పేర్కొంటూ మేకపాటి మంగళవారం ట్వీట్ చేశారు.

## వ్యవసాయాన్ని సంస్కరించండి: శివాజీ

న్యూఢిల్లీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో వ్యవసాయ రంగంలో సంస్కరణలను ప్రకటించాలని ప్రముఖ రైతు నేత, కిసాన్ ఫౌండేషన్ గౌరవ ఛైర్మన్, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ ప్రతిపాదించారు. 2020-21 బడ్జెట్ రూపకల్పనలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఢిల్లీలో వ్యవసాయ, అగ్రో ప్రాసెసింగ్ రంగాల నిపుణులు, ప్రతినిధులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. సమావేశానికి హాజరైన శివాజీ.. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధర క్షేత్రస్థాయిలో అమలు కావడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్‌ను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్నారు. వ్యవసాయ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.

## దేశం మొత్తం 'దిశ' చట్టం వైపే!: పద్మ

న్యూఢిల్లీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఏపీ తీసుకొచ్చిన దిశ చట్టం వైపు దేశం మొత్తం చూస్తోందని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ చెప్పారు. ఇతర రాష్ట్రాలూ దీనిపై అధ్యయనం చేస్తున్నాయన్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో జరిగిన రాష్ట్ర మహిళా కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడుల కేసుల విచారణకు దేశవ్యాప్తంగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు.

## ఏపీకి ఐదుగురు కొత్త ఐపీఎస్‌లు

న్యూఢిల్లీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఐదుగురు కొత్త ఐపీఎస్ అధికారులను కేటాయించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్స్ పరీక్ష 2018 బ్యాచ్‌కు చెందిన శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్ అధికారులను వివిధ రాష్ట్రాలకు కేటాయిస్తూ కేంద్ర హోంశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2018 బ్యాచ్‌లో మొత్తం 150 మంది ఉండగా... అందులో ఐదుగురిని మాత్రమే ఏపీకి కేటాయించారు. ఈ ఐదుగురిలో ఏపీ సొంత రాష్ట్రం ఇద్దరిదే. కేవీ మహేశ్వరరెడ్డి(126 ర్యాంకు-ఏపీ), కొమ్మి ప్రతాప్ శివకిశోర్(153 ర్యాంకు-ఏపీ), షఫ్ఘత్ అమ్నా(186 ర్యాంకు-బిహార్), సునీల్ షరాన్(192 ర్యాంకు-ఢిల్లీ), రాహుల్ మీనా (625 ర్యాంకు-రాజస్థాన్)లను ఏపీ కేడర్‌కు కేంద్రం కేటాయించింది. కాగా, భార్యను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేవీ మహేశ్వరరెడ్డి అపాయింట్‌మెంట్‌ను కేంద్ర హోంశాఖ తాత్కాలికంగా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

## సీఎం దారి పరిహారానికి 7.67 కోట్లు

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలోని రేవేంద్రపాడు-సీతానగరం రహదారి విస్తరణ సందర్భంగా ఇళ్లు, ఇతర నిర్మాణాలు కోల్పోయిన బాధితులకు రూ.7.67 కోట్ల పరిహారం చెల్లించాలని రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రహదారి విస్తరణ, అభివృద్ధి కోసం పలు ఇళ్లు, ఇతర సముదాయాలను తొలగించారు. 318 కుటుంబాలపై ఈ ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో వారికి పరిహారం చెల్లించడానికి రూ.7.67కోట్లు విడుదల చేసేందుకు అనుమతులిస్తూ ఆర్‌అండ్‌బీ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు ఇచ్చారు.

## రిలయన్స్‌పై దాడుల కేసులు ఎత్తివేత

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): హెలికాప్టర్ ప్రమాదంలో నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం సందర్భంగా రిలయన్స్ షాపులపై దాడులకు పాల్పడిన వారికి రాష్ట్రప్రభుత్వం విముక్తి కల్పించింది. కాపు ఉద్యమం సందర్భంగా తునిలో జరిగిన విధ్వంసానికి సంబంధించి నమోదైన కేసుల్లోని నిందితులపైనా కేసులు ఎత్తివేసింది. భోగాపురం విమానాశ్రయం కోసం భూ సేకరణ సందర్భంగా అడ్డుకున్న వారిపై నమోదైన కేసులు కూడా ఉపసంహరించింది. వీరందరిపై కేసులు ఎత్తివేయాలని ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కేఆర్ఎం కిశోర్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## బాధితులకు బాసటగా 'దిశ': డీజీపీ

అమరావతి, డిసెంబరు 17: మహిళలు, చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టేందుకు ఏపీ ప్రభుత్వం చేసిన 'దిశ' చట్టం బాధితులకు బాసటగా నిలవాలని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 'దిశ' చట్టం ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల ఎస్పీలతో ఆయన వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దిశ చట్టం అమలు జరిగే విధంగా జిల్లా ఎస్పీలు తీసుకోవాల్సిన చర్యలపై ఈ వర్క్‌షాప్‌లో వివరించారు. దిశ చట్టం అంటే ఏమిటి.. దాని ద్వారా బాధితులకు ఎలాంటి న్యాయం జరుగుతుంది.. చట్టం అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. అనే అంశాలను వివరించారు. కేసు నమోదు మొదలుకొని దర్యాప్తు పూర్తయ్యేవరకు రెవెన్యూ, మెడికల్ అండ్ హెల్త్, ఫోరెన్సిక్, ఉమెన్ అండ్ చైల్డ్ శాఖలతో సమన్వయంతో పనిచేసి.. నిర్ణీత సమయంలోగా నిందితుడికి శిక్ష పడేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేసు నమోదు, దర్యాప్తు, నిందితుల అరెస్టులో అలసత్వం ప్రదర్శించకుండా.. పోస్టుమార్టం, ఫోరెన్సిక్, డీఎన్ఏ నివేదికలు త్వరగా తెప్పించుకోవాలని సూచించారు.

## మేం బఫూన్లమైతే.. జగనేంటి?

- అంతకంటే పెద్ద పదమే వాడాలి
- అనని మాట అన్నట్లు చూపుతున్నారు
- కక్ష సాధింపే ఈ ప్రభుత్వ లక్ష్యం
- పోలవరం 'రివర్స్'.. ఫార్స్ టెండర్
- సలహాదారులకు ముడితేనే ముందుకు
- జగన్‌పై చంద్రబాబు ఫైర్
- సచివాలయం వద్ద టీడీపీ ధర్నా



టీడీపీ నేతలపై దాడులకు వ్యతిరేకంగా సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న చంద్రబాబు తదితరులు

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో తాను అనని మాటను(బాస్టర్డ్) అన్నట్లు చూపుతున్నారని మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. 'సీఎం జగన్ మమ్మల్ని జగన్ బఫూన్లు అని అంటున్నారు. మేం బఫూన్లమైతే జగన్ ఏంటి? అంత కంటే పెద్ద పదం వాడాల్సి వస్తుంది' అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని, అసెంబ్లీలో ప్రభుత్వం టీడీపీ నోరు నొక్కుతోందని ధ్వజమెత్తారు. బయట మీడియా గొంతూ నొక్కుతోందని దుయ్యబట్టారు. కేవలం కక్ష సాధింపే లక్ష్యంగా ఈ ప్రభుత్వ విధానాలు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టీడీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సచివాలయం ఫైర్ స్టేషన్ వద్ద చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేపట్టారు. ఉచిత ఇసుక విధానం వెంటనే అమలు చేయాలని, నదుల అనుసంధానం తక్షణమే చేపట్టాలంటూ అసెంబ్లీ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'రివర్స్ టెండరింగ్ రిజర్వ్ టెండరింగ్ అయింది. ఫార్స్ టెండర్‌గా మారింది. పోలవరంలో రూ.750 కోట్లు ఆదా చేశామంటూ దొడ్డిదారిన ఇసుకలో మరో రూ.500 కోట్లు ఇచ్చారు. రూ.7,500 కోట్ల నష్టం రాబోతోంది. అది ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి. పవర్ ప్రాజెక్టు వ్యయం పెంచారు. ఇప్పుడది లిటిగేషన్‌లో పడింది. సలహాదారులకు ముడుపులు ముడితేనే పథకాలు ముందుకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. సీఎం సలహాదారు ఇంట్లో కూర్చుని అన్నీ సెటిల్ చేస్తున్నారు. జగన్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో కూర్చుని ఎవరెవరికి టెండర్లు ఇవ్వాలో సెటిల్ చేసి, డబ్బులు ఇచ్చిన తర్వాతే టెండర్లు, పనులన్నీ అప్పగిస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరూ చూడలేదనుకుంటుంది. వీళ్లూ అలాగే చేస్తున్నారు. ప్రపంచమంతా మాట్లాడుకుంటున్నారు. దీనికి జగన్ సమాధానం చెప్పాలి. ఉపాధి హామీ నిధులు వీరి సొత్తుకాదు. కేంద్రం నిధులు.. ఇవ్వాల్సిన వారికి వెంటనే ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని.. ప్రభుత్వాన్ని విమర్శించిన వారి ఆర్థిక మూలాలపై దాడులు జరుగుతున్నాయని.. అట్రాసిటీ కేసులు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని సీఎం అపహాస్యం చేస్తున్నారని.. శాడిస్టు పాలనతో రాక్షసానందం పొందుతున్నారని.. ప్రజలు తిరుగుబాటు చేసే రోజు తొందరలోనే వస్తుందని చెప్పారు.

### ఇది ఉన్మాదం కాక మరేంటి?

'సచివాలయం వద్ద మేం ధర్నా చేసేచోట టెంట్ వేశారు. అక్కడ మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నీడ కోసం ఉంటున్నారని పోలీసులు తమ వాహనం పెట్టేశారు. ఇది ఉన్మాద పాలన కాక మరేంటి? జగన్ ఉన్మాది.. పోలీసులు కూడా ఉన్మాదులైతే చాలా సమస్యలు వస్తాయి.. ఎవరు ఎవరినీ కంట్రోల్ చేయలేరు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయొద్దు. అధికారం శాశ్వతం కాదు. గతంలో కొంత మందిని జగన్ జైలుకు తీసుకెళ్లారు. భవిష్యత్‌లో కూడా కొందరికి అదే పరిస్థితి వస్తుంది. అత్యుత్సాహం చూపించి, ఆ పరిస్థితిని పోలీసులు కొనితెచ్చుకోవద్దు. రేపటి నుంచి రాత్రిళ్లు మీరు నిద్రపోయే పరిస్థితి కూడా ఉండదు' అని చంద్రబాబు హెచ్చరించారు. తాము చేసే న్యాయపోరాటాన్ని, ధర్మ పోరాటాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

### దిశ చట్ట ప్రయోగంలో వెనుకాడకూడదు: చినరాజప్ప

అత్యాచార నిందితులపై దిశ చట్టం ప్రయోగించేందుకు వెనుకాడకూడదని మాజీ ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ఈ సందర్భంగా అన్నారు. నిందితుల్లో తన కులం వారున్నారనే వివక్షను సీఎం చూపకూడదని చెప్పారు. కుల వివక్షతోనే పదవుల్లో ఇతర వర్గాలకు ప్రాధాన్యం కల్పించలేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 'జే' ట్యాక్స్ భారీగా వసూలు చేస్తున్నారని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. స్పీకర్ వైసీపీ నేతగానే వ్యవహరిస్తున్నారని.. సీఎం సైగ చేయగానే మైక్ కట్ చేస్తున్నారని, సభను నడిపేది ఆయనో, జగనో అర్థం కావడంలేదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు అర్థం పర్థం లేకుండా పోయిందని.. చంద్రబాబును, లోకేశ్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని.. ఇలాంటి సమావేశాలు ఎన్నడూ చూడలేదని చెప్పారు. ప్రజా వేదిక కూలగొట్టడంతోనే ఈ ప్రభుత్వ పాలనాతీరు అర్థమైందని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు.

### అసెంబ్లీలో 9 మంది టీడీపీ సభ్యుల సస్పెన్షన్

శాసనసభ నుంచి 9 మంది టీడీపీ సభ్యులను మంగళవారం స్పీకర్ తమ్మినేని సీతారాం ఒక రోజుపాటు సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, రామకృష్ణబాబు, సాంబశివరావు, వీరాంజనేయస్వామి, మద్దాలి గిరి, అశోక్, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్ ఉన్నారు. రాజధాని భూముల విషయంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడారు. చంద్రబాబు ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కి పాల్పడ్డారని, లోకేశ్ బినామీలు రాజధాని ప్రకటనకు ముందే ల్యాండ్ కొన్నారని ఆరోపించారు. టీడీపీ నేతలు వారి బంధువుల పేర్లతో భూములు కొన్నారన్నారు. దీంతో టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. పోడియం వద్ద బైఠాయించారు. దీంతో సభకు ఆటంకం కలిగిస్తున్న టీడీపీ సభ్యులను సస్పెండ్ చేయాలని సీఎం జగన్ సభాపతి తమ్మినేని సీతారాంకు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పీకర్ 9 మంది టీడీపీ సభ్యులను సస్పెండ్ చేశారు. కాగా, టీడీపీ సభ్యులను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేయలేదని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. వారం రోజుల నుంచి చూస్తున్నానని, టీడీపీ సభ్యులు ప్రతి చిన్న దానికి పోడియం వద్దకు వస్తున్నారని చెప్పారు. సీఎం, సభ్యులు హుందాగా వ్యవహరించారన్నారు. రాజధాని భూముల విషయమై వాస్తవాలు బయటపడుతున్న సమయంలో టీడీపీ సభలో ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజధానిపై ప్రజలకు ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని స్పీకర్ తమ్మినేని వ్యాఖ్యానించారు.

## 'శీతాకాలం'లో వేడి!

- అసెంబ్లీలో 22 బిల్లులు ఆమోదం
- చివరి రోజు రాజధానిపై సీఎం ప్రకటన

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి):శాసన సభ శీతాకాల సమావేశాలు చలికాలంలోనూ వేడి పుట్టించాయి. ముఖ్యంగా చివరిరోజు(మంగళవారం) రాజధానిపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికా తరహాలో రాష్ట్రంలోనూ మూడు రాజధానులు ఉండవచ్చని సంకేతాలు ఇచ్చారు. అప్పటి వరకూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అవినీతి ఆరోపణలు చేస్తూ వచ్చారు. అమరావతిపై ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. దీంతో.. తొమ్మిది మంది టీడీపీ సభ్యులను ముఖ్యమంత్రి జగన్ ప్రతిపాదన మేరకు స్పీకర్ తమ్మినేని సీతారాం శాసనసభ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రతిపక్షనేత చంద్రబాబు సహా మిగిలిన టీడీపీ సభ్యులూ వాకౌట్ చేశారు. ప్రతిపక్ష సభ్యులెవరూ లేని సమయంలో అమరావతిపై చర్చను కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి జగన్ చేసిన ప్రకటన ఒక్కసారిగా రాష్ట్రాన్ని వేడెక్కించింది. శీతాకాల సమావేశాల్లో అధికారపక్షం రాజకీయ వ్యూహాలకు పదును పెడుతుందన్న ప్రచారం జరిగింది. టీడీపీ సభ్యులను తమవైపు లాక్కొని.. చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తారన్న ప్రచారమూ విస్తృతంగా జరిగింది. వైసీపీలోకి రావాలంటే ముందుగా శాసన సభా సభ్యత్వాలకు రాజీనామా చేయాలని అసెంబ్లీ వేదికగా సీఎం జగన్ ప్రకటించారు. కానీ, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టీడీపీకి గుడ్‌బై చెప్పి స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు. కానీ, ఆయన రాజీనామా చేయలేదు. ఆయన తరహాలో మరో ఐదుగురూ టీడీపీని వీడేలా వైసీపీ 'ఆకర్ష'కు తెరలేపిందంటూ ప్రచారం జరిగింది. అయితే వంశీ మినహా మరెవ్వరూ టీడీపీని వీడలేదు. దీంతో వైసీపీ వ్యూహాలు ఫలించలేదన్న చర్చ జరుగుతోంది. శీతాకాల సమావేశాలు ఏడు రోజులు(48 గంటలు) జరిగాయి. దీనిలో 22 అంశాలపై చర్చించారు. 64 స్టార్ గుర్తు, 5 స్వల్పవ్యవధి ప్రశ్నలపై చర్చ జరిగింది. స్వల్ప చర్చలు ఆరు జరిగాయి. మంత్రులు ప్రకటనలు ఏమీ చేయలేదు. 22 బిల్లులను సభలో ప్రవేశ పెట్టారు. వాటిని సభ ఆమోదించింది. సభలో 97 మంది సభ్యులు మాట్లాడారు. 151 మంది వైసీసీ శాసనసభ్యులు, 23 మంది టీడీపీ, ఒక జనసేన సభ్యులు పాల్గొన్నారు. ఆమోదం పొందినవాటిలో మద్యం బిల్లు, వారసత్వపు బోర్డు చట్టం, దిశ చట్టం, ఎండోమెంట్ సవరణ చట్టం, ఇంగ్లీషు మీడియం, ఆర్టీసీ కార్మికులు, చిరు ధాన్యాలకు బోర్డు, ఎస్టీ కమిషన్ ఏర్పాటు తదితరాలున్నాయి.

## పారదర్శకంగా 'ఔట్‌సోర్సింగ్'

- లంచాలకు తావివ్వరాదనే కార్పొరేషన్ ఏర్పాటు
- అసెంబ్లీలో సీఎం జగన్ స్పష్టీకరణ



అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచనతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటివరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పొందాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని, జీతాలు తీసుకోవాలన్నా లంచం ఇవ్వాల్సి వ్యవస్థ ఉందని చెప్పారు. లంచాలకు తావులేకుండా, పూర్తి జీతాలు అందించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఎక్కడా జరగని విధంగా చేపడితే సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రతిపక్షంపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ప్రివిలేజ్ మోషన్ ఇవ్వకుండా ఏంచేయాలో చెప్పాలన్నారు. మంగళవారం శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అంశంపై సీఎం మాట్లాడారు. ఔట్ సోర్సింగ్ పేరుతో గుడుల్లోనూ దోచేసే కార్యక్రమాన్ని, వ్యవస్థను నడిపారన్నారు. చంద్రబాబు హయాంలో ఆయన బంధువు భాస్కరనాయుడికి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఇచ్చారన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చే సదుద్దేశంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్పొరేషన్‌ను తీసుకొచ్చామని చెప్పారు.

### ఉద్యోగ భద్రత లేదు: అచ్చెన్న

టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని జగన్ పాదయాత్రలో చెప్పారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక అనేక నిబంధనలు పెట్టి వైసీపీ కార్యకర్తల కోసం ఉన్నవాళ్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. వెలుగు యానిమేటర్లు, గోపాలమిత్రలను తొలగిస్తామంటున్నారని, ఉద్యోగుల్లో అభద్రతాభావం ఉందని చెప్పారు. ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ పెట్టి కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నారని ఆరోపించారు. దీనిపై మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, కన్నబాబు స్పందిస్తూ.. అచ్చెన్నాయుడు అవాస్తవాలు చెబుతున్నారని అన్నారు. అవాస్తవాలు చెబుతున్న అచ్చెన్నకు సభాహక్కుల నోటీసు ఇస్తామని బుగ్గన అన్నారు.

### గిరిజనులకు రూ.60.76 కోట్లు

2019-20కి గిరిజన సబ్‌ప్లాన్ కింద రూ.60.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి తెలిపారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని కొత్తూరులో గిరిజన యువతకు ఉపాధి కల్పన కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. యానాదుల, చెంచుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

## ఇక్కడా అంతరాయమే!

- ఇక చాల్లే.. సమాధానం వచ్చేసింది: టీడీపీ
- లెక్కలు తెప్పిస్తున్నా స్వామీ.. ఆగండి: సీఎం
- విద్యుత్ కోతలపై ప్రతిపక్షం సెటైర్, జగన్ సీరియస్

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ కోతలపై అసెంబ్లీలో చివరిరోజు ఆసక్తికర సంవాదం జరిగింది. విద్యుత్ సరఫరాలో పదే పదే అంతరాయం ఏర్పడుతోందని మంగళవారం టీడీపీ సభ్యుడు బుచ్చయ్య చౌదరి లేవనెత్తారు. ఐదేళ్లుగా ఏ మాత్రం జరగని 3 వ్యాపారాలు ఈ ఆర్నెల్లలో ఊపందుకున్నాయని, మొదటిది క్యాండిల్స్, రెండోది జనరేటర్, మూడోది ఇన్వర్టర్ అన్నారు. దీనికి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమాధానమిస్తుండగా, సీఎం జగన్ మైకు తీసుకుని విద్యుత్ సరఫరా వివరాలు వెల్లడించబోయారు. సీఎం లెక్కలు వివరిస్తూ 'ఇవి 17 వేల మెగా యూనిట్లా? గంటలా?' అంటూ అధికారుల గ్యాలరీలో ఉన్న ఎనర్జీ సెక్రటరీ శ్రీకాంత్‌ను ప్రశ్నించారు. ఆయన వివరిస్తుండటంతో 'ఇక్కడ కూడా అంతరాయమేనా?' అంటూ టీడీపీ సభ్యులు ఎద్దేవా చేశారు. వారి కామెంట్లపై ఆగ్రహానికి గురైన సీఎం 'మీకు బుర్రలేదు. నా సబ్జెక్ట్ కాకపోయినా, మీ అబద్ధాలు వినలేకపోతున్నా. ఆగండి స్వామీ.. లెక్కలు తీస్తున్నా, నిజంచెబుతా ఉండండి' అన్నారు. కాసేపు మంత్రి బాలినేని, చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డిలతో చర్చించారు. అధికారులు స్లిప్పులు రాసి సీఎంకు పంపారు. ఇలా జరుగుతుండగానే 'అర్థమైంది, ఇక అన్సర్ వద్దులెండి' అంటూ టీడీపీ సభ్యులు వ్యాఖ్యలు చేశారు. దీంతో సీఎం అసహనంతో కాసేపు అక్కడే కూర్చొని, మంత్రి బాలినేని లెక్కలు చెప్పడం ప్రారంభించాక తన చాంబర్‌లోకి వెళ్లి పోయారు. కాగా, చిట్‌ఫండ్ సంస్థల మోసాలపై డిపాజిటర్లకు సత్వర న్యాయం జరగడం లేదని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సభలో లేవనెత్తారు.

### అచ్చెన్నపై 'హక్కుల ఉల్లంఘన'..

టీడీఎల్పీ ఉపనేత అచ్చెన్నాయుడుపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అధికార పార్టీ ప్రవేశ పెట్టింది. మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని స్వీకరించినట్లు స్పీకర్ సీతారాం ప్రకటించారు. అంతకు ముందు జనసేన ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ మాట్లాడుతూ తాను ప్రశ్నలు ఇస్తున్నా టీడీపీ గొడవ వల్ల మాట్లాడే అవకాశం రావడంలేదన్నారు.

## మా రైతులు... బెంగళూరులో కూలీలు!

'పదెకరాల రైతులు పొరుగు నగరాలకు వెళ్లి కూలి పనులు చేసుకొంటున్నారు. ఇటీవల బెంగళూరు విమానాశ్రయంలో మట్టి తవ్వుతున్న ఒకవ్యక్తిని చూడగానే తెలిసిన ముఖమని దగ్గరికెళ్లి ఏమన్నా ఇక్కడున్నావు అని అడిగా. ఆయన చెప్పింది విని కళ్లల్లో నీళ్లొచ్చాయి. మా ప్రాంతంలో నీళ్ల లేకపోవడమే అందుకు కారణం' అంటూ కల్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషా చరణ్ చేసిన వ్యాఖ్యలతో సభలో కొద్దిసేపు మౌనం రాజ్యమేలింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరి రోజైన మంగళవారం సోమశిల హైలెవల్ కెనాల్‌పై ప్రశ్నోత్తరాల సందర్భంగా కల్యాణదుర్గం ప్రాంతంలో నీటి ఎద్దడిపై ఆమె వివరించిన తీరు సభ్యులను కదిలించింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో 60 చెరువులుంటే అధికారులు ఒక్కటి కూడా నింపలేదని విమర్శించారు. కాగా, అనంతపురం జిల్లాకు రెండు నెలల్లో నీరిస్తామని మంత్రి అనిల్ సభలో హామీ ఇచ్చారు. 'నీటి సమస్యతో నిత్యం ఇబ్బంది పడుతున్న కందుకూరు ప్రాంతానికి నీరిస్తామని మంత్రి చెబుతారు. ఆయన ఆదేశించినా అధికారులు పాటించరు' అని వైసీపీ ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. భూసేకరణ సమస్య తీర్చి సోమశిల ప్రాజెక్టు పూర్తి చేయాలని, తమ ప్రాంతం నుంచి వలసలు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయం చేస్తామని మంత్రి అనిల్ సమాధానమిచ్చారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో వ్యయం 33శాతమే

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో మొదటి ఆరు నెలల్లో చేసిన రెవెన్యూ వ్యయం 33% మాత్రమే. రూ.2.28 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం కోసం రూ.1.80లక్షల కోట్లు కేటాయించగా ఖర్చు పెట్టింది కేవలం రూ.60,201.34కోట్లు. మూలధనం వ్యయం కోసం రూ.32,293కోట్లు కేటాయించగా ఖర్చు పెట్టింది రూ.3,441కోట్లు మాత్రమే. కేటాయించిన నిధుల్లో కేవలం 10% మాత్రమే ఖర్చు చేయగలిగారు. రెవెన్యూ వ్యయం కింద చాలా శాఖల్లో కనీసం పైసా కూడా ఖర్చు చేయలేదు. 2019-20 ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల్లో ఆదాయం- ఖర్చుపై ప్రభుత్వం అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టింది. దాని ప్రకారం... తుంగభద్ర బోర్డు, కడప, అనంతపురం సాగునీటి ప్రాజెక్టులు, ఏపీ జ్యూడిషియల్ అకాడమీకి, నేషనల్ హైవేస్, సెంట్రల్ రోడ్ ఫండ్ శాఖల్లో ఖర్చు జీరోగా చూపించారు. మైనారిటీస్ కమిషన్ ఖర్చు -11 శాతంగా ఉంది.

## 'దిశ' వచ్చినా ఆగని అఘాయిత్యాలు

- చట్టంలో ఎక్కడో లోపం ఉంది: అచ్చెన్నాయుడు
- అమలులోకి రాకముందే విమర్శలా: మంత్రుల ఆగ్రహం
- సోషల్ మీడియా పోస్టింగ్‌లపై భవానీ ఆవేదన



అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన దిశ చట్టంపై టీడీపీ తప్పుడు ప్రచారం చేయడం తగదని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. చట్టం అమల్లోకి రాకముందే లోపాలున్నాయని ఆరోపించడం తగదన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు పెడితే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అరెస్టు చేస్తామన్నారు. గత ఆరు నెలల్లో రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాల వివరాలను గణాంకాలతో తెలిపారు. కాగా, ఈ అంశంపై టీడీపీ సభ్యుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దిశ చట్టం చేసిన తర్వాత కూడా మహిళలపై పలు సంఘటనలు జరుగుతున్నాయంటే ఎక్కడో లోపం ఉందని వ్యాఖ్యానించారు. కఠిన చట్టాలు తీసుకువచ్చినప్పుడు ఆ సమాచారం అందరికీ చేరాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ చట్టం అమల్లోకి రాకముందే దానిలో లోపాలు ఉన్నాయని ఆరోపించడం తగదన్నారు. మూడు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు కూడా ఇదే చెప్పడంపై బుగ్గన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ అసెంబ్లీలో ఆమోదిస్తే.. మరుసటి రోజు పద్దున్నే అమల్లోకి వస్తుందా అని ప్రశ్నించారు. కాగా, ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ చట్టంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం చెప్పారు. కాగా, దిశ బిల్లుపై మాట్లాడినందుకు తనపై సోషల్ మీడియాలో అభ్యంతరకరంగా రాశారని టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఆవేదన వ్యక్తం చేశారు. 'మద్యంపై నేను అనని మాటలను అన్నట్లుగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు. నాపై ట్రోల్ చేసిన వారిలో వైసీపీ కార్యకర్తలు ఉన్నారు. దిశ చట్టం అమలును నాతోనే మొదలు పెట్టండి' అని భవానీ కోరారు. చట్టాలు ఎన్ని చేసినా ఆలోచనల్లో మార్పు రాకపోతే ప్రయోజనం ఉండదని చెప్పారు.

## ఉపాధిపై టీడీపీ వాకౌట్

- అవినీతిని నిరూపిస్తే రాజీనామా: మంత్రి పెద్దిరెడ్డి



అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, నిధులు, బిల్లుల చెల్లింపుపై మంగళవారం శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ పథకం కింద చేపట్టిన పనులకు బిల్లులు చెల్లింపుపై ప్రభు త్వం నుంచి సరైన సమాధానం రాకపోవడం తో టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. నినాదాలు చేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. ముందుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చర్చను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది నవంబరు 20 నాటికి కేం ద్రం వాటాగా జీతాల నిమిత్తం రూ.4160.47 కోట్లు... పరికరాలు, పరిపాలక చార్జీల నిమిత్తం రూ.1845.05 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీల వేతనాలు చెల్లించామన్నారు. ఉపాధి పనులకు బిల్లులు చెల్లించాలని కేంద్రాన్ని మూడు సార్లు అడిగినా ఇవ్వలేదన్నారు. పనులకు సోషల్ ఆడిట్ జరుగుతోందన్నారు. తాను ముడుపులు తీ సుకున్నానంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి అన్నారు. మేం నిధులను మళ్లించామని కేంద్రానికి టీడీపీ లేఖలు రాసిందన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని టీడీపీ ఉద్దేశమా? అని మంత్రి ప్రశ్నించారు. దీనిపై టీడీపీ ఎమ్మెల్యే కె.అచ్చెన్నాయుడు స్పందించారు. కేంద్రం రూ.1845 కోట్లు ఇచ్చిన ఉపాధి కింద పనులు చేసిన వారికి ఈ ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. ఆస్తులు తాకట్టు పెట్టి పనులు చేశామని కాంట్రాక్టర్లు చెబుతున్నారని అన్నారు. ఈ విషయం అడిగితే మం త్రి విచారణ అంటున్నారని చెప్పారు. పులివెందుల, తంబళ్లపల్లి, పుంగనూరు నియోజకవర్గాల వరకే బిల్లులు చెల్లించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాగా, పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టీడీపీ సభ్యులపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా రాజకీయ జీవితంలో చాలా ప్రభుత్వాలలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశా. కానీ ఈ విధంగా రన్నింగ్ కామెంట్రీ ఎప్పుడూ చూడలేదు. మీరు రాజకీయం చేస్తున్నారు. పీక పోయినా.. నేను అనుమతించను' అన్నారు.

## ఉత్తరాంధ్ర వివక్షకు గురవుతోంది: స్పీకర్



రాజధానిపై చర్చలో స్పీకర్ తమ్మినేని సీతారాం కూడా జోక్యం చేసుకున్నారు. ఉత్తరాంధ్ర వివక్షకు గురవుతుందని అన్నారు. సభాపతిగా గాక శాసనసభ్యుడిగా మాట్లాడాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం అన్ని రకాలుగా వివక్షకు గురవుతోందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న ఉన్నత స్థాయి సంస్థల్లో ఒక్క దానినీ శ్రీకాకుళానికి కేటాయించలేదన్నారు. ఉత్తరాంధ్రలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన బట్టలు వేసుకోలేని దుస్థితిలో పేదలు ఉన్నారని.. రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర ప్రజల్లో తాము వివక్షకు గురవుతున్నామనే సెగ పెరుగుతోందని, దీనిని చల్లార్చకపోతే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇంకా ఇదేం ఖర్మ!

- చెన్నై, కర్నూలు, హైదరాబాద్, అమరావతి..
- ఇప్పుడు మరో చోట క్యాపిటల్ పెడతారా?
- రాజధాని పేరిట ఎన్ని ఊళ్లు తిరగాలి?
- విశాఖలో భారీగా భూములు కొన్నారనా?
- '3 రాజధానుల'పై చంద్రబాబు ఆక్రోశం

అమరావతి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రానికి మూడు రాజధానులు! పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం' అనే ఆలోచనపై మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అస్థిరత పాల్జేస్తోందని మండిపడ్డారు. అమరావతిలో వైసీపీ ప్రభుత్వం కూల్చివేసిన ప్రజా వేదిక భవనం వద్ద మంగళవారం ఆయన పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. "రాజధాని పేరుతో ఎన్ని ఊళ్లు తిరగాలి? చరిత్ర పొడవునా ఆంధ్రులకు ఇదే ఖర్మా? మొదట మద్రాసు, తర్వాత కర్నూలు, ఆ తర్వాత హైదరాబాద్, తర్వాత అమరావతి! ఇప్పుడు మరోచోట. రాజధాని పేరుతో ఇంత అస్థిరత సృష్టిస్తే పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా ఈ రాష్ట్రానికివస్తారా? ఈ ఏడు నెలల్లో ఎవరైనా వచ్చారా? రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. అభివృద్ధి ఆగిపోయింది. అన్ని పనులు నిలిచిపోయాయి. కనీసం రోడ్ల మీద గుంతలు పూడ్చే దిక్కుకూడా లేదు. సంక్షేమ కార్యక్రమాల సంగతి దేవుడెరుగు.... జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వస్తున్నారు" అని చంద్రబాబు ఆక్రోశించారు. దీని నుంచి ఎలా బయట పడదామని అనుకొంటున్నారని ప్రశ్నించారు.

### రాజధాని లేకుండా ఆదాయం ఎలా?

"పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షించే రాజధాని లేకపోతే ఆదాయం ఎలా వస్తుంది? ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఏమీ లేకపోతే ఇక్కడ చదువుకున్న వారు వేరే రాష్ట్రాలకు వెళ్లాలి! బతకడానికైనా పొట్ట పట్టుకొని వెళ్లిపోవాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. తుగ్లక్ అయినా ఇంత ఘోరమైన ప్రయోగాలు చేశాడా అన్నది అనుమానమే అన్నారు. ఎవరితో మాట్లాడకుండా నలుగురు కలిసి కూర్చుని తాము అనుకొన్నదే చేయాలని అనుకొంటే భవిష్యత్తులో రాష్ట్రం చాలా మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఇదేనా వికేంద్రీకరణ?

వికేంద్రీకరణ అంటే కార్యాలయాలు పెట్టడం కాదని... అభివృద్ధిని వికేంద్రీకరించాలని చంద్రబాబు అన్నారు. అప్పుడు ఆయా ప్రాంతాలు ముందడుగు వేస్తాయని తెలిపారు. హైదరాబాద్‌లో తమ భూముల విలువ పెంచుకోవడానికే అమరావతిని చంపేస్తున్నారని ఆరోపించారు. "విశాఖలో కూడా ఇటీవల భారీగా భూములు కొంటున్నారని వింటున్నాం. దాని ఫలితంగానే ఇలాంటి ప్రతిపాదనలు వస్తున్నాయా అన్నది ఆలోచించాలి. రాజధానిపై జీఎన్ రావు కమిటీ వేశారు. దాని నివేదిక వెలువడక ముందే ముఖ్యమంత్రి నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. రాజధానిపై తీసుకొనే నిర్ణయాలను కేంద్రానికి చెప్పాలి. ప్రజలకు చెప్పాలి. ఇవి బాధ్యతతో చేస్తున్న నిర్ణయాలుగా కనిపించడం లేదు. ప్రాంతీయ భేదాలు రెచ్చగొడుతున్నట్లు అనిపిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. దీనివల్ల ఏం జరుగుతుందో కాలమే చెప్పాలన్నారు.



ప్రజా వేదిక శిథిలాల వద్ద పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు

### అమరావతి అందరి రాజధాని

రాజధాని అమరావతి ఏ ఒక్క వర్గానిదో కాదని, రాజధాని అంశంలో కులాల ప్రస్తావన దారుణమని మాజీ చంద్రబాబు పేర్కొన్నారు. సీఎం జగన్ 'మూడు రాజధానుల' ప్రకటన చేయకముందు... అసెంబ్లీలో చంద్రబాబు ఈ అంశంపై జరిగిన చర్చలో మాట్లాడారు. "రాజధానిపై శివరామకృష్ణ కమిటీ ప్రజల నుంచి అభిప్రాయం సేకరిస్తే అత్యధికులు విజయవాడ-గుంటూరు మధ్య ప్రాంతాన్ని సూచించారు. రాజధాని అంటే నాలుగు భవనాలు కాదని, భవిష్యత్తు తరాల ఉపాధికీ బాసటగా ఉండాలనే లక్ష్యంతోనే అమరావతి నిర్మాణం చేపట్టాం. 13 జిల్లాల అభివృద్ధికి రాజధానే ఆదాయ వనరు. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి" అని తెలిపారు. అమరావతిలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా భూమిని కొనుగోలు చేసి ఉంటే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పారు. స్విస్ చాలెంజ్‌కి, జీటూ జీకి తేడా తెలియని మంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. రస్ అల్‌ఖైమా గవర్నమెంట్ ఒప్పందం పేరుతో దోపిడీ చేశారన్నారు.

### జగన్ అంగీకరించారు

రాజధాని ప్రాంతం ఎంపికపై గతంలో ప్రతిపక్షనేతగా జగన్ సూచనను ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం ఇష్టం లేక విజయవాడ ప్రాంతంలో రాజధాని ఏర్పాటుకు మద్దతిస్తున్నట్లు 2014 సెప్టెంబరు 4న అసెంబ్లీ సాక్షిగా జగన్ చెప్పారన్నారు. రాజధానికి 30 వేల ఎకరాల భూమిని సేకరించాలని సభలో ఆయన సూచించారన్నారు. "రాజధాని ప్రాంతంలో టీడీపీ ఎందుకు ఓడిపోయిందని కొందరు ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినా 2004లో ఖైరతాబాద్ స్థానంలోనూ ఓటమి పాలయ్యాం. ఓటమికి భయపడే వ్యక్తిని కాను. అన్ని జిల్లాలకూ అనుకూలమైన ప్రాంతం కాబట్టే అమరావతిలో రాజధాని ఏర్పాటు చేశాం" అని తెలిపారు.

## అమరావతే రాజధాని

- అధికారిక వైఖరిని ప్రకటించిన టీడీపీ

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండవచ్చునేమో' అని ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో చేసిన ప్రకటన తర్వాత ప్రధాన ప్రతిపక్షం టీడీపీ రాజధానిపై తన వైఖరిని స్పష్టం చేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతికే కట్టుబడి ఉన్నామని, ఇందులో ఏ మార్పూ లేదని ఆ పార్టీ తేటతెల్లం చేసింది. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నివాసంలో మంగళవారం రాత్రి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. అనంతరం ఆ పార్టీ శాసన సభాపక్ష ఉపనేత అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు. 'రాజధానిగా అమరావతి ఎంపికపై శాసనసభలో నిర్వహించిన చర్చలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్ కూడా పాల్గొన్నారు. అమరావతి ఎంపికను అంగీకరిస్తున్నట్లుగా ప్రకటించారు. 30వేల ఎకరాల భూమి ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ రాజధానిని పెట్టాలని కూడా ఆయన సూచించారు. ఇప్పుడు రాజధాని విషయంలో సీఎం అయోమయం సృష్టిస్తున్నారు. మేం మాత్రం అవరావతికే కట్టుబడి ఉన్నాం' అని అచ్చెన్న స్పష్టం చేశారు.

## వికేంద్రీకరణకు ఓకే కానీ..!

- సీడ్ క్యాపిటల్‌గా అమరావతే
- కర్నూలులో హైకోర్టు: బీజేపీ



అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ వేదికగా సీఎం జగన్ చేసిన 'రాష్ట్రంలో మూడు రాజధానులు' ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మాధవ్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. అధికార వికేంద్రీకరణ జరగాలన్నదే బీజేపీ విధానమని స్పష్టం చేశారు. అదే సమయంలో సీడ్ క్యాపిటల్ అమరావతిలోనే ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ భూమిపూజ చేసి, రూ.2500 కోట్ల నిధులిచ్చిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. కర్నూలులో హై కోర్టును ఏర్పాటు చేయాలని బీజేపీ మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ఉంటే బాగుంటుందని మాత్రమే సీఎం అన్నారని, అధికారికంగా నోట్ రూపంలో ప్రకటించ లేదు కదా? అంటూ ఎమ్మెల్సీ మాధవ్ సందేహం వ్యక్తం చేశారు.

### ఆంగ్ల మాధ్యమాన్ని అడ్డుకున్నాం: మాధవ్

'నిర్బంధ ఆంగ్ల మాధ్యమాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో టీడీపీ, పీడీఎస్‌తో కలిసి విద్యాశాఖ సవరణ బిల్లును అడ్డుకున్నాం. అసెంబ్లీకి తిప్పి పంపేలా చేశాం. తెలుగుమాధ్యమం కొనసాగింపు కోసం న్యాయ పోరాటం చేస్తామ'ని ఎమ్మెల్సీ మాధవ్ ప్రకటించారు.

## నివేదిక రాకముందే ప్రకటనా!

- అంతకాడికి నిపుణుల కమిటీ ఎందుకు?
- రాజధానిగా ఏ ప్రాంతాన్ని నోటిపై చేయాలి?
- సీఎం ప్రకటనను తప్పు పట్టిన పవన్‌కల్యాణ్



అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి జగన్ ప్రకటనపై జనసేన స్పందించింది. రాజధానిపై కమిటీ వేశామని చెప్పిన ప్రభుత్వం నివేదిక రాకముందే ప్రకటన చేయడాన్ని పవన్ కల్యాణ్ తప్పుపట్టారు. నివేదిక రాకముందే జగన్‌రెడ్డి మూడు రాజధానులు ప్రకటించేకాడికి అసలు కమిటీలు వేయడం దేనికంటూ ఆయన నిలదీశారు. 'తినటానికి మెతుకులు లేక తండ్రి ఏడుస్తుంటే.. కొడుకువచ్చి పరమాన్నం అడిగాడంట' అంటూ ఆ పార్టీ వ్యాఖ్యానించింది. ఒక్క అమరావతి రాజధానికే ఇప్పటివరకూ దిక్కు దివాణం లేదని, మరి మూడు అమరావతి నిర్మాణాలు అయ్యే పనేనా? అని ప్రశ్నించింది. విభజన నుంచి నేటి వరకూ పాలకుల తీరుతో ప్రజలకు అనిశ్చితి, అశాంతి, అభద్రత తప్ప ఇంకేమీ ఒరగలేదని విమర్శించింది. కేంద్రం అమరావతిని గుర్తించి, మ్యాపులో మార్పులు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఏపీ నూతన రాజధానిగా కేంద్రం నోటిఫై చేయాలంటే మూడు ప్రాంతాల్లో దేనిని చేయాలని ఆ పార్టీ ప్రశ్నించింది.



## ఒక రాష్ట్రం.. 3 రాజధానులు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే, డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి? మన దగ్గర డబ్బులున్నాయా అని ఆలోచించాలి. విశాఖలో పరిపాలనా రాజధాని పెడితే ఖర్చు ఏదీ ఉండదు. అక్కడ అన్నీ ఉన్నాయి. కొత్తగా మెట్రో రైలు వేస్తే సరిపోతుంది. రోడ్ ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారులు అటూ ఇటూ చేసేందుకు కాస్త ఖర్చు చేస్తే సరిపోతుంది. ఇలాంటి ఆలోచనలు కూడా సీరియస్‌గా చేయాలి" అని జగన్ పేర్కొన్నారు. ఈ ప్రకటన చేస్తున్నప్పుడు అధికార పక్ష సభ్యులు గట్టిగా బల్లలు చరిచి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆలోచనలు చేయడం కోసమే ఒక కమిటీని వేశామని... ఆ కమిటీ అధ్యయనం చేస్తోందని జగన్ తెలిపారు. రెండు మూడు రోజుల్లోనో, వారంలోనో, పది రోజుల్లోనే కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. "ఎలా ముందుకు వెళ్లాలో చెప్పాలని రెండు కమిటీలకు బాధ్యతలు ఇచ్చాం. ఒకటి... సుప్రసిద్ధ వ్యక్తులతో కూడుకున్నది. రెండోది... టాప్-5 కన్సల్టెన్సీల్లో ఒకటైన బీసీజీ సంస్థ. ఫలానా చోట ఉండాలని వీరికి నేను చెప్పలేదు. వీరు కూడా సుదీర్ఘ నివేదిక ఇచ్చే పనిలో ఉన్నారు. ఆ నివేదికలు వచ్చిన తర్వాత... మన పిల్లలకు మంచి జరిగే కార్యక్రమం ఎలా చేయాలి... ఏం చేయాలనేది సుదీర్ఘంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి" అని జగన్ పేర్కొన్నారు. చివరగా... రాజధాని విషయంలో 'క్రిస్టల్ క్లియర్‌గా క్లారిటీ ఇచ్చినట్లుగానే భావిస్తున్నాను' అని తెలిపారు. ఇంతకంటే మంచి సలహాలు ఉంటే చెప్పవచ్చునని కూడా అన్నారు.

### అమరావతే కావాలని ఉన్నా...

తనకూ అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికీ.. నిర్మాణానికి అయ్యే రూ.లక్ష కోట్లు ఎక్కడ నుంచి తేవాలో తెలియడంలేదని జగన్ తెలిపారు. "నాకు కూడా ఇక్కడే కట్టాలనే ఉంది. ప్రస్తుత రాజధానిలో కేవలం 20 చదరపు కిలోమీటర్ల పరిధిలో లక్ష కోట్లో, 3 లక్షల కోట్లో, నాలుగు లక్షల కోట్లో ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. భవిష్యత్తు కోసం... మనం వేసే ప్రతి అడుగు, ఆలోచన చేసే వేయాలి" అని అన్నారు. ఇదే సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి చుట్టూ భూములు కొనుగోలు చేసి రాజధాని ప్రాంతాన్ని ప్రకటించారని ఆరోపించారు. "ఆయన లెక్క ప్రకారం 53 వేల ఎకరాల్లో రాజధాని కట్టాలంటే... ఎకరాకు మౌలిక సదుపాయాల కోసం రెండు కోట్ల చొప్పున.. మొత్తం లక్షా 9 వేల కోట్లు కావాలని వారే తేల్చారు. గత 5 ఏళ్లలో రూ. 5800 కోట్లు మాత్రమే చంద్రబాబు ఖర్చు చేశారు. రాజధాని బాండ్స్ పేరుతో 10.35 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు. రాజధాని పేరుతో తెచ్చిన అప్పులకు వడ్డీనే ఏటా రూ.700 కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇప్పటికి రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే... మిగతా లక్ష కోట్లు ఎక్కడ నుంచి తేవాలి? వడ్డీ అయినా కట్టే పరిస్థితి ఉందా?" అని సీఎం ప్రశ్నించారు. అనేక ఆర్థిక అవసరాలున్నాయంటూ గోదావరి జలాలను కృష్ణాకు అనుసంధానించే ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. "బొల్లాపల్లిలో రిజర్వాయర్ కట్టి పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇవ్వడం... దాని ద్వారా పులిచింతల నింపడం.. అక్కడి నుంచి రాయలసీమలోని బానకచర్లకు నీళ్లు తెచ్చే భారీ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రూ.60 వేల కోట్లు ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా. ఈ రోజు వర్షాలు పడినా, వరదలు వచ్చినా రాయలసీమలో డ్యామ్‌లు నిండలేదు. అవి నింపాలంటే.. ప్రాజెక్టుల కోసం రూ.23 వేల కోట్లు కావాలి. రాష్ట్రంలో తాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది. గోదావరి జిల్లాల్లో కూడా కలుషితమైన నీరు తాగుతున్నారు. పోలవరం, ధవళేశ్వరం నుంచి తాగునీటిని తీసుకురావాలంటే గోదావరి జిల్లాలకే రూ.4 వేల కోట్ల చొప్పున కావాలి. రాష్ట్రవ్యాప్తంగా తాగు నీటి కోసం రూ.40 వేల కోట్లు కావాలి. మరోవైపు నాడు-నేడు కార్యక్రమం కింద శిథిలావస్థలో ఉన్న స్కూళ్లు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నాం. స్కూళ్లకు రూ. 14 వేల కోట్లు కావాలి. ఆసుపత్రుల బాగు కోసం రూ.30 వేల కోట్లు కావాలి" అంటూ ఆర్థిక అవసరాల గురించి వివరించారు.

# 3 ముచ్చట ఇక్కడే!



- ప్రతి రాష్ట్రానికీ ఒక ప్రధాన రాజధాని
- అవసరాన్ని బట్టి హైకోర్టు ధర్మాసనాలు

'దక్షిణాఫ్రికాకు మూడు రాజధానులు ఉన్నాయి. వికేంద్రీకరణ జరగాలి. మనమూ మారాలి'... ఇది ముఖ్యమంత్రి జగన్ చేసిన సంచలన ప్రకటన! పరిపాలనా రాజధాని ఒకచోట, న్యాయ రాజధాని మరో చోట, చట్టసభల రాజధాని ఇంకో చోట... ఇలా మూడు రాజధానులు దేశంలో ఎక్కడా లేవు. ప్రతి రాష్ట్రానికీ ఒక రాజధాని నగరం ఉంది. తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు ఇలాగే ఉన్నాయి. అయితే... వాతావరణ పరిస్థితులు, ప్రజల అవసరాలు, ప్రాంతీయ ఆకాంక్షల దృష్ట్యా మరో నగరాన్ని రెండో రాజధానిగా ప్రకటించడమో, వేర్వేరు హైకోర్టు ధర్మాసనాలు ఏర్పాటు చేయడమో జరుగుతోంది. కానీ... నవ్యాంధ్రకు ఒక ప్రధాన రాజధాని నగరమే లేదు. అంతలోనే మూడు రాజధానుల ముచ్చట తెరపైకి వచ్చింది.

### ఎక్కడ ఎలా..

జమ్మూ కశ్మీరులో రెండు రాజధానులు ఏర్పాటు చేశారు. దీనికి కారణం... కేవలం వాతావరణ పరిస్థితులే. చలికాలంలో పరిపాలన మొత్తం జమ్మూకు మారుతుంది. ఆ తర్వాత శ్రీనగర్ నుంచే కొనసాగుతుంది. ఇక.. ప్రత్యేక విదర్భ డిమాండ్ నేపథ్యంలో ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చేలా... మహారాష్ట్రకు రెండో రాజధానిగా నాగపూర్‌ను ప్రకటించారు. అక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేశారు. శీతాకాల సమావేశాలను మాత్రం అక్కడ నిర్వహిస్తారు. మహారాష్ట్ర పూర్తి స్థాయి రాజధానిగా ముంబై మాత్రమే ఉంటోంది. ఇక... పంజాబ్, హరియాణాలకు అసలు సొంత రాజధానులే లేవు. దశాబ్దాలుగా ఈ రెండు రాష్ట్రప్రభుత్వాలూ కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ కేంద్రంగా పాలన సాగిస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాలకు కలిపి పంజాబ్-హరియాణా హైకోర్టు ఉంది. ఇది కూడా చండీగఢ్‌లోనే ఉంది.

### 'న్యాయ' వికేంద్రీకరణ

దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో 'న్యాయ' వికేంద్రీకరణ జరిగింది. ప్రజల సౌలభ్యం కోసం వేర్వేరు నగరాల్లో ధర్మాసనాలు ఏర్పాటు చేశారు. అతిపెద్ద రాష్ట్రాల్లో రెండోదైన మధ్యప్రదేశ్‌కు భోపాల్ ఒక్కటే రాజధాని. హైకోర్టు ప్రధాన కార్యాలయం జబల్‌పూర్‌లో ఉంది. ఇండోర్, గ్వాలియర్‌లలో బెంచ్‌లు ఉన్నాయి. కర్ణాటక రాజధాని బెంగళూరు. వెనుకబడిన ఉత్తర కర్ణాటకపై వివక్ష చూపుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అక్కడి బెళగావిలో ఏడాదికోసారి అసెంబ్లీ సమావేశాలు జరపాలని ఇటీవల నిర్ణయించారు. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా ధార్వార్, గుల్బర్గాల్లో దాని బెంచ్‌లను ఏర్పాటుచేశారు.

### అతిపెద్ద యూపీలో..

లోక్‌సభకు అత్యధికంగా 80 మంది ఎంపీలను పంపించే అతిపెద్ద రాష్ట్రం (జనాభాపరంగా) ఉత్తరప్రదేశ్‌కు కూడా లఖ్‌నవూ ఒక్కటే రాజధాని. హైకోర్టు ప్రధాన కార్యాలయం మాత్రం ప్రయాగరాజ్ (అలహాబాద్)లో ఉంది.

### గుజరాత్‌లో గాంధీనగర్..

గుజరాత్ రాజధాని గాంధీనగర్. 1960లో అహ్మదాబాద్‌ను రాజధానిగా ప్రకటించారు. అయితే అక్కడ పెద్దఎత్తున పరిశ్రమలు, కంపెనీలు ఉన్నాయి. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలం లేదు. దీంతో దానికి 23 కిలోమీటర్ల దూరంలో కొత్త రాజధాని నగరాన్ని అభివృద్ధి చేశారు. దానికి మహాత్మాగాంధీ పేరిట గాంధీనగర్ అని నామకరణం చేసి.. 1970 జూలై 30న గుజరాత్ రాజధానిగా ప్రకటించారు.

### తమిళనాట రెండు బెంచ్‌లు..

తమిళనాడు ఏర్పడినప్పుడు చెన్నై (అప్పట్లో మద్రాసు)తో పాటు మధుర, కోయంబత్తూరులను కూడా రాజధానులుగా చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ, అలా జరగలేదు. మదురైలో బెంచ్‌ను నెలకొల్పారు.

### రాజస్థాన్‌లో ఇలా...

వైశాల్యపరంగా అతిపెద్ద రాష్ట్రమైన రాజస్థాన్‌కు జైపూర్ రాజధానిగా ఉంది. ప్రసిద్ధిగాంచిన రాజ సంస్థానాలు ఎక్కువగా ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. అసంతృప్తి ప్రబలకుండా జోధ్‌పూర్‌లో హైకోర్టు ప్రధాన కార్యాలయాన్ని, జైపూర్‌లో బెంచ్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ కాగా.. కటక్‌లో హైకోర్టును నెలకొల్పారు. ఛత్తీస్‌గఢ్‌లోనూ రాజధాని రాయపూర్‌లో ఉండగా.. బిలాస్‌పూర్‌లో హైకోర్టును ఏర్పాటు చేశారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే... ఆయా రాష్ట్రాలన్నింటికీ ప్రధాన రాజధాని నగరం ఒక్కటే. న్యాయ వికేంద్రీకరణ మాత్రమే జరిగింది.

### పశ్చిమ బెంగాల్లో...

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా. హైకోర్టు ప్రధాన కార్యాలయం అక్కడే ఉంది. అండమాన్ నికోబరా దీవులకు కూడా ఇదే ఉన్నత న్యాయస్థానం.

### కేరళలో..

కేరళ రాజధాని తిరువనంతపురం. అయితే కొచ్చిన్ (కోచి), కోజికోడ్‌లలో ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువగా సాగుతుంటాయి. హైకోర్టు కూడా తిరువనంతపురంలోనే ఉంది. లక్షదీవులకు కూడా ఇదే హైకోర్టు.

### ఈశాన్య రాష్ట్రాల్లో..

అసోం రాజధాని దిస్పూర్. 1972 వరకు అవిభక్త అసోంకు షిల్లాంగ్ రాజధాని. ఆ ఏడాది మేఘాలయను వేరుచేసి షిల్లాంగ్ రాజధానిగా కొత్త రాష్ట్రం ప్రకటించారు. దీంతో అసోంకు.. గౌహతి నగరంలోని దిస్పూర్‌ను 1973లో రాజధానిగా ప్రకటించారు. గౌహతి హైకోర్టు గౌహతి కేంద్రంగానే కొనసాగుతోంది.

**- సెంట్రల్ డెస్క్**

### దక్షిణాఫ్రికాలో మూడు

ఆఫ్రికా ఖండంలో పెద్ద దేశమైన దక్షిణాఫ్రికాకు మూడు రాజధాని నగరాలున్నాయి. ప్రిటోరియాలో కార్యనిర్వాహక వర్గం అంటే అధికార యంత్రాంగం ఉంటుంది. ఇక్కడి నుంచే పాలనంతా సాగుతుంది. కేప్‌టౌన్‌లో పార్లమెంటు నడుస్తుంది. సుప్రీంకోర్టును బ్లూమ్‌ఫంటెయిన్‌లో ఏర్పాటుచేశారు. దేశంలోకెల్లా జోహన్నెస్‌బర్గ్ అతిపెద్ద నగరం. ఆర్థిక కార్యకలాపాలన్నిటికీ ఇదే కేంద్రం. మూడో అతిపెద్ద నగరమైన ప్రసిద్ధ డర్బన్ నగరం క్వాజులు నాటల్ ప్రావిన్స్‌లో ఉంది. ఇది ఉత్పాదకరంగ హబ్‌గా అవతరించింది. ఇది ప్రముఖ పర్యాటక కేంద్రం కూడా.

## టీడీపీ నేతల బంధువులు 4,070 ఎకరాలు కొన్నారు: బుగ్గన



టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతి ప్రాంతంలో టీడీపీ నేతల బంధువులు 4070 ఎకరాలు కొన్నారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందన్నారు. కంతేరులో హెరిటేజ్ ఫుడ్స్ 14.22 ఎకరాలు కొనుగోలు చేసిందంటూ ఎవరెవరు ఎన్నెన్ని భూములు కొన్నారో జాబితాను సభలో చదివి వినిపించారు. అప్పటి మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, రావెల కిశోర్‌బాబు, యనమల రామకృష్ణుడు, స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్, జీవీ ఆంజనేయులు, టీడీపీ నేత పయ్యావుల కేశవ్ తదితరులు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగుల పేరిట భూములు కొనుగోలు చేశారని, చంద్రబాబు తనయుడు లోకేశ్‌నాయుడి సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి వేమూరి రవికుమార్ ప్రసాద్ కూడా కొన్నారని ఆరోపించారు. తక్కువ ధరలకు భూములిచ్చి వాటిని ఆ తర్వాత సీఆర్‌డీఏ పరిధిలోకి తెచ్చారని.. రాజధాని అంశాన్ని టీడీపీ రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చిందని అన్నారు. సింగపూర్ ప్రభుత్వం రాజధానిలో రూ.300 కోట్ల పెట్టుబడులు పెడితే, రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్లు పెట్టుబడులు పెడుతోందని.. ఇంతాచేస్తే మన చేతికి వచ్చేది సుమారు రూ.4 వేల కోట్లేనన్నారు. రైతుల భూమిని తీసుకుని ప్రైవేటు కంపెనీల చేతుల్లో పెట్టారని విమర్శించారు. నిజంగా చంద్రబాబు హైదరాబాద్ కట్టి ఉంటే కులీకుతుబ్‌షా ఏం చేసినట్లు అని ప్రశ్నించారు. కర్ణాటకలో ఐటీ ఎగుమతులు 45 శాతంగా ఉన్నాయని, హైదరాబాద్‌లో కేవలం 12 శాతంగా మాత్రమే ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌లో స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడితే.. వారు సాఫ్ట్‌వేర్ వాళ్లకు భూములు అమ్మారు. క్రమశిక్షణకు మారుపేరని చెప్పుకొనే చంద్రబాబు.. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారులపై చింతమనేని దాడులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు? మతం, దేవుడి గురించి మాట్లాడే చంద్రబాబు.. అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మాత్రం ఎకరా రూ.50 లక్షలకు ఇచ్చారు' అని అన్నారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధి: మంత్రి ధర్మాన

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ముఖ్యమంత్రి ఆలోచనను అన్ని జిల్లాల ప్రజలు ఆహ్వానిస్తారని మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. విశాఖపట్నం ప్రధాన నగరమని, దానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయొచ్చన్న సీఎం ఉద్దేశం ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులు చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలచిపోతాయన్నారు. దిశ చట్టాన్ని ప్రధాని మోదీ కూడా అభినందించారని కృష్ణదాస్ పేర్కొన్నారు.

### బాబు వల్లే రాజధాని లేదు: ధర్మాన ప్రసాదరావు

'చంద్రబాబు విధానాల వల్ల ఏపీకి ఇప్పటి వరకూ సరైన రాజధాని లేకుండా పోయింది. తెలంగాణ ఉద్యమాన్ని చూసైనా రాజధాని విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సింది' అని వైసీపీ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు చర్చ సందర్భంగా అన్నారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికను ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారుఉమ్మడి రాజధానిని వదిలేసి రావడం ఏపీ ప్రజలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.

## అసెంబ్లీలో 'హైదరాబాద్' హీట్

- అమరావతిపై అధికార, విపక్షాల వాగ్యుద్ధం

అమరావతి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిపై అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. మధ్యలో హైదరాబాద్‌పై వాడివేడి చర్చ జరిగింది. అమరావతి కొందరి కోసమే నని అధికారపక్షం విమర్శలు చేస్తే.. మాజీ సీఎం చంద్రబాబు వాటిని తిప్పికొట్టారు. రాజధాని ఏ సామాజిక వర్గానికో కాదని.. కులాల ప్రస్తావన దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అన్యాయం చేయలేదని స్పష్టం చేశారు. రాజధానిలో నిబంధలకు విరుద్ధంగా ఎవరైనా భూములు కొంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అభివృద్ధిపై చంద్రబాబు, మంత్రుల మధ్య ఆసక్తికరంగా చర్చ జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేశామని టీడీపీ అధినేత చెప్పారు. సైబరాబాద్‌కు నామకరణం టీడీపీయే చేసింది. హైదరాబాద్ వల్లే తెలంగాణకు ఆదాయం వస్తోంది' అని తెలిపారు. మంత్రి కొడాలి నాని జోక్యం చేసుకుని.. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్, ఎక్స్‌ప్రెస్ వే, ఔటర్ రింగ్ రోడ్డుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్నారు. చంద్రబాబు పచ్చి అబద్ధాలాడుతున్నారని, ఆయన పుట్టక ముందు నుంచే హైదరాబాద్ మహానగరంగా వెలుగొందిందని చెప్పారు. మంత్రి బొత్స మాట్లాడుతూ టీడీపీ సభ్యులకు రాజధానిపై కావలసింది క్లారిటీ కాదని, వారి దోపిడీ బయటకు రాకుండా చూసుకోవడానికే డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. వాస్తవాలు ప్రజలకు వినపడకూడదనే టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టిస్తున్నారని గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

## ఈ ఏటి మేటి రెజ్లర్‌గా దీపక్



**న్యూఢిల్లీ:** భారత యువ రెజ్లర్ దీపక్ పూనియాకు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది 'ఉత్తమ జూనియర్ ఫ్రీస్టయిల్ రెజ్లర్' అవార్డును 18 ఏళ్ల దీపక్ దక్కించుకున్నాడని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ మంగళవారం ప్రకటించింది. ఈ ఏడాది జూనియర్ ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన దీపక్.. ఆ వెంటనే సీనియర్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లోనూ సత్తాచాటుతూ రన్నరప్‌గా నిలిచాడు.



## ఐసీసీ వన్డే, టీ20 జట్లలో మంధాన

**దుబాయ్:** ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన భారత డాషింగ్ బ్యాట్స్‌వుమన్ స్మృతి మంధానకు అరుదైన గౌరవం దక్కింది. ఐసీసీ మహిళల వన్డే, టీ20 జట్లలో ఆమెకు చోటు లభించింది. మంధానతోపాటు భారత్ నుంచి జులన్ గోస్వామి, పూనమ్ యాదవ్, శిఖా పాండేకు వన్డే టీమ్‌లో స్థానం దక్కగా.. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ టీ20 జట్టుకు ఎంపికైంది. వన్డే క్రికెట్ ఆఫ్ ది ఇయర్‌గా ఆస్ట్రేలియాకు చెందిన ఎలిస్ పెర్రీ, టీ20 క్రికెటర్ ఆఫ్ ఇయర్‌గా ఆసీస్ ప్లేయర్ అలీసా హీలీ అవార్డులు దక్కించుకున్నారు. చనిదా సుతిరువాంగ్ (థాయ్‌లాండ్)ను ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ఇయర్ అవార్డు వరించింది. కాగా, ఐసీసీ వన్డే, టీ20 టీమ్ కెప్టెన్‌గా మెగ్ లానింగ్ (ఆస్ట్రేలియా) ఎంపికైంది.

## నిఖత్‌తో బౌట్‌కు మేరీ దూరం

**న్యూఢిల్లీ:** ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్, తెలుగమ్మాయి నిఖత్ జరీన్ బౌట్ విషయమై నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. భారత బాక్సింగ్ ఫెడరేషన్ (బీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో జరుగుతున్న బిగ్ బౌట్ లీగ్‌లో మంగళవారం పంజాబ్ పాంథర్స్, నార్త్‌ఈస్ట్రన్ రైనోస్ మధ్య పోరు జరిగింది. అయితే, షెడ్యూల్ ప్రకారం 51 కిలోల విభాగంలో మేరీ (పంజాబ్), నిఖత్ (నార్త్‌ఈస్ట్రన్) మధ్య బౌట్ జరగాలి. కానీ.. వెన్నునొప్పి కారణంగా మేరీ ఆఖరి నిమిషంలో బౌట్ నుంచి తప్పుకొంది. డాక్టర్ల సూచన మేరకు విశ్రాంతి తీసుకోవాలని ఆమె భావించినట్టు పంజాబ్ ఫ్రాంచైజీ యాజమాని దినేష్ పాండే చెప్పాడు. సెమీస్, ఫైనల్‌కు ఆమె అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నాడు. ఒలింపిక్స్ బెర్త్ కోసం మేరీతో ట్రయల్స్ నిర్వహించాలని నిఖత్ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో తాజా లీగ్‌లో వీరిద్దరి మధ్య బౌట్ బిగ్ మ్యాచ్ అంటూ భారీగా ప్రచారం జరిగింది. కానీ.. ఇప్పుడు బౌట్ జరగకపోవడంతో అభిమానులతో పాటు నిఖత్ నిరాశకు గురైంది.



మేరీకోమ్



నిఖత్ జరీన్

### ఒలింపిక్ ట్రయల్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేయాలి
జరీన్ డిమాండ్

ఒలింపిక్ ట్రయల్స్ నిష్పక్షపాతంగా నిర్వహించాలని నిఖత్ జరీన్ కోరుతోంది. అంతేకాదు.. ట్రయల్స్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేయాలని భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్‌ఐ)ను డిమాండ్ చేసింది. వుహాన్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్వాలిఫయర్స్ టోర్నీ కోసం ఈనెల 27, 28 తేదీల్లో ట్రయల్స్ జరగనున్నాయి. ట్రయల్స్ కోసం ఉన్న నాలుగు బెర్త్‌ల్లో మూడింటిని ఈపాటికే ఖరారు చేశారు. 51 కిలోల్లో జాతీయ టోర్నీలో స్వర్ణ, రజతాలు నెగ్గిన జ్యోతి గులియా, రీతూ గ్రేవాల్‌తోపాటు వరల్డ్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మేరీకోమ్ దక్కించుకున్నారు. మిగిలిన చివరి బెర్త్ కోసం పింకీ, నిఖత్ మధ్య పోటీ నడుస్తోంది. అయితే, బాక్సింగ్ లీగ్‌లో మేరీతో బౌట్‌లో ఆకట్టుకొనే ప్రదర్శన చేస్తే తనకు నాలుగో బెర్త్ ఖరారు చేస్తామని బీఎఫ్‌ఐ హామీ ఇచ్చిందని జరీన్ చెప్పింది. మేరీతో బౌట్ కోసం ఆత్రుతగా ఎదురుచూసినా, దురదృష్టవశాత్తూ అది జరగలేదని వాపోయింది. మేరీని చాలెంజ్ చేసే సత్తా తనకుందని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం చేజారిందనే బాధను నిఖత్ వ్యక్తం చేసింది. 'ఇక ట్రయల్స్‌కు సిద్ధమవుతా. అయితే, ఆ మ్యాచ్‌లో ఏం జరిగిందనేది ప్రపంచానికి తెలియాలి. నాకు భయం లేకపోయినా.. నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకుంటారో? లేదో? అనే అనుమానం ఏ మూలనో ఉంది. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎవరినీ విశ్వసించే పరిస్థితులు లేవు' అని నిఖత్ చెప్పింది.

## కపిల్, గైక్వాడ్‌కు అంబుడ్స్‌మన్ నోటీసులు





**న్యూఢిల్లీ:** పరస్పర విరుద్ధ ప్రయోజనాల అంశంలో టీమిండియా మాజీ క్రికెటర్లు కపిల్‌దేవ్, అన్షుమన్ గైక్వాడ్‌కు బీసీసీఐ ఎథిక్స్ అధికారి డీకే జైన్ సమన్లు జారీ చేశారు. క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ)కి కపిల్, గైక్వాడ్ రాజీనామా చేసినా.. విరుద్ధ ప్రయోజనాలపై వివరణ కోసం ఈనెల 27, 28 తేదీల్లో హాజరు కావాలని ఆదేశించారు. భారత క్రికెటర్స్ అసోసియేషన్ డైరెక్టర్‌గా ఉన్న కపిల్.. సీఏసీ సభ్యుడిగా భిన్న పాత్రలు పోషిస్తున్నాడని, గైక్వాడ్‌కు సొంత అకాడమీ ఉందని ఫిర్యాదు అందింది. భారత మహిళలు, పురుషుల జట్ల కోచ్‌ల ఎంపిక కోసం కపిల్ నేతృత్వంలో సీఏసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బీసీసీఐ ఉద్యోగి మయాంక్ పారిఖ్‌కు కూడా విరుద్ధ ప్రయోజనాల విషయంలో నోటీసులు అందాయి.

## లక్ష్యసేన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్



**న్యూఢిల్లీ:** ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన భారత యువ షట్లర్ లక్ష్యసేన్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను గణనీయంగా మెరుగుపరచుకున్నాడు. బీడబ్ల్యూఎఫ్ మంగళవారం ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ ఏకంగా తొమ్మిది స్థానాలు ఎగబాకి 32వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. 18 ఏళ్ల సేన్ కెరీర్‌లో ఇదే బెస్ట్ ర్యాంక్ కావడం విశేషం. ఈ ఏడాది అతనాడిన ఏడు టోర్నీల్లో ఐదింటిలో విజేతగా నిలిచాడు. మిగతా భారత షట్లర్లలో సాయి ప్రణీత్ (11), కిడాంబి శ్రీకాంత్ (12), కశ్యప్ (23), తమ ర్యాంక్‌లను నిలబెట్టుకున్నారు. మహిళల్లో పీవీ సింధు, సైనా నెహ్వాల్ వరుసగా 6, 11 ర్యాంకుల్లో ఉన్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ 12వ, మహిళల డబుల్స్‌లో సిక్కి-అశ్విని ద్వయం 33వ ర్యాంకుల్లో కొనసాగుతున్నారు.

## భారత పర్యటనకు ఆసీస్ జట్టులో లబుషేన్



**మెల్‌బోర్న్:** టెస్ట్ క్రికెట్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ మార్నస్ లబుషేన్‌కు ఆస్ట్రేలియా వన్డే టీమ్‌లో తొలిసారి చోటు దక్కింది. వచ్చే నెల భారత పర్యటనలో భాగంగా జరిగే మూడు వన్డేల సిరీస్‌కు లబుషేన్‌ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. గతేడాది టెస్ట్‌ల్లో అరంగేట్రం చేసిన లబుషేన్ 58.05 సగటుతో ఆకట్టుకున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో శతకాలు బాదాడు. ఐదేళ్ల తర్వాత ఆల్‌రౌండర్ షాన్ అబాట్‌కు జట్టులో చోటుదక్కగా.. పేసర్ జోష్ హాజిల్‌వుడ్, స్పిన్నర్ ఆస్టన్ అగర్ రీఎంట్రీ ఇచ్చారు. మ్యాక్స్‌వెల్, ఉస్మాన్ ఖవాజా, షాన్ మార్ష్, నాథన్ లియాన్‌కు సెలెక్టర్లు మొండి చేయి చూపారు. స్టార్ ప్లేయర్లు డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్ భారత టూర్‌కు ఎంపికయ్యారు. జనవరి 14న ముంబైలో తొలి వన్డే, 17న రాజ్‌కోట్‌లో రెండో వన్డే, 19న బెంగళూరులో మూడో వన్డే జరగనుంది.

**ఆస్ట్రేలియా జట్టు**
ఆరోన్ ఫించ్ (కెప్టెన్), అబాట్, ఆస్టన్ అగర్, అలెక్స్ కేరీ, కమిన్స్, హ్యాండ్స్‌కోంబ్, హాజిల్‌వుడ్, లబుషేన్, రిచర్డ్‌సన్, స్మిత్, స్టార్క్, టర్నర్, వార్నర్, జంపా.

# సాగర తీరాన సై..

వెస్టిండీస్‌పై పుష్కర కాలంగా కొనసాగుతున్న తమ ఆధిపత్యానికి సవాల్ ఎదురవుతున్న వేళ.. భారత జట్టు చావో రేవో తేల్చుకోనుంది. తొలి మ్యాచ్‌లో అనూహ్య ఓటమితో కంగుతిన్న కోహ్లీసేన ఇప్పుడు తమకు అనుకూలంగా ఉండే విశాఖలోనైనా ప్రత్యర్థిని దెబ్బకు దెబ్బ తీయాలనే కసితో నేడు జరిగే రెండో వన్డేకు సిద్ధమైంది. అంతకన్నా ముందు సరైన బౌలింగ్ కూర్పుతో బరిలోకి దిగితేనే ఫలితంపై ఆశలు పెట్టుకోవచ్చు. అటు తమపై వరుస సిరీస్ విజయాలతో ధీమాగా ఉన్న టీమిండియాను అడ్డుకునేందుకు ఇదే చాన్స్‌గా కరీబియన్లు భావిస్తున్నారు. అందుకే ఐపీఎల్ వేలానికి ఓరోజు ముందు తమదైన పవర్ హిట్టింగ్‌తో సిరీస్‌కు ఇక్కడే ముగింపు పలకాలనుకుంటున్నారు.

**మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో**



విరాట్ కోహ్లీ

### సిరీస్ కోసం విండీస్.. సమం కోసం భారత్
### విశాఖలో రెండో వన్డే నేడు

**విశాఖపట్నం (స్పోర్ట్స్):** మూడు వన్డేల సిరీస్‌లో తమ ఆశలు సజీవంగా ఉండాలంటే భారత్ ఇప్పుడు కచ్చితంగా గెలవాల్సిందే. అటు తొలి మ్యాచ్‌లో విజయంతో జోష్‌లో ఉన్న ప్రత్యర్థి వెస్టిండీస్ మరో వేటు కోసం ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో తీవ్ర ఒత్తిడిలో ఉన్న కోహ్లీ సేన బుధవారం రెండో వన్డేలో ఆడనుంది. స్థానిక ఏసీఏ-వీడీసీఏ మైదానంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఈ మ్యాచ్ జరుగుతుంది. చెన్నై మ్యాచ్‌లో టాపార్డర్ విఫలమవడంతో పాటు నలుగురు ప్రధాన బౌలర్లతో బరిలోకి దిగి భారత్ భంగపడింది. ఈసారి లోపాలను సరిచేసుకుంటూ సిరీస్‌లో నిలిచే ఆటతీరును ప్రదర్శించాలనుకుంటోంది. విండీస్‌తో ఇక్కడ ఆడిన మూడు వన్డేల్లో భారత్ 1-1తో ఉండగా మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఇక వన్డే ర్యాంకింగ్స్‌లో 9వస్థానంలో ఉన్న విండీస్ పటిష్ఠ బ్యాటింగ్ లైనప్‌తో భారత్‌కు సవాల్ విసురుతోంది.



పొలార్డ్

**ఇక్కడ జరిగిన చివరి ఐదు వన్డేల్లో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు ఒక్కసారే గెలిచింది.**

**ఈ స్టేడియంలో భారత్ ఆడిన 8 మ్యాచ్‌ల్లో ఆరింట్లో గెలిచి, ఒక్కటి ఓడింది. ఓ మ్యాచ్ టైగా ముగియగా, ఆ ఒక్క ఓటమీ విండీస్ చేతిలోనే ఎదురైంది.**

#### సమతూకం కావాలి

చెన్నై మ్యాచ్‌లో భారత్ ఓటమికి ప్రధాన కారణం జట్టులో సమతూకం లేకపోవడమే. దీనికి తోడు బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం జత కలిసింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగి 287 రన్స్ చేసినా బౌలర్లు చేతులెత్తేశారు. హెట్‌మయెర్, హోప్ అలవోక శతకాలతో మ్యాచ్‌ను లాగేశారు. ఐదో స్పెషలిస్ట్ బౌలర్ లేకపోవడం ఆ మ్యాచ్‌లో ప్రధాన లోపమైంది. దీంతో రెండో వన్డేకు పక్కా ప్రణాళికతో బరిలోకి దిగాల్సిన అవసరముంది. బహుశా ముగ్గురు స్పిన్నర్లను ఆడించినా ఆశ్చర్యం లేదు. పార్ట్‌టైమ్ బౌలర్లయిన జాదవ్, దూబేలను విండీస్ ఓ ఆటాడుకుంది. అరంగేట్రం చేసిన దూబే అయితే 7.5 ఓవర్లలోనే 68 రన్స్ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ స్థితిలో దూబే తన స్థానాన్ని నిలబెట్టుకుంటాడా అంటే సందేహమే. జాదవ్ ఒక్క ఓవర్ (11 రన్స్)కే పరిమితమయ్యాడు. అటు జడేజా బౌలింగ్‌లోనూ హెట్‌మయెర్ నాలుగు సిక్సర్లు బాదాడు. కుల్దీప్‌కు జతగా ఈసారి చాహల్‌ను ఆడించే అవకాశముంది. ఇక పేసర్ చాహర్ తొలి మ్యాచ్‌లో వెన్నునొప్పితో బాధపడడం కనిపించింది. అతడు విశ్రాంతి తీసుకుంటే శార్దూల్ ఠాకూర్‌కు చాన్స్ రావొచ్చు. బ్యాటింగ్ ఆర్డర్‌లో టాపార్డర్ విఫలమైనా శ్రేయాస్, పంత్ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. అయితే ఈ టాప్-3లో ఒక్కరైనా బ్యాట్‌ను ఝుళిపిస్తే ఆట వేరేలా ఉంటుంది.

#### హెట్‌మయెర్ కీలకం

చెపాక్ పిచ్‌ను సరిగ్గా అంచనా వేస్తూ విండీస్ కెప్టెన్ పొలార్డ్ ఏడుగురు బౌలర్లతో బరిలోకి దిగడం లాభించింది. ఇక బ్యాటింగ్‌లోనూ రెండు వికెట్లు మాత్రమే కోల్పోయింది. ఓపెనర్ ఎవిన్ లూయిస్ ఫిట్‌గా ఉంటే ఆంబ్రిస్ స్థానం కోల్పోతాడు. ఇక హెట్‌మయెర్ ఫామ్ పైనే జట్టు మరోసారి ఆధారపడి ఉంది. భారత బౌలర్లకు కూడా అతడి వికెట్ కీలకం కానుంది. షాయ్ హోప్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ జట్టును సులువుగా గట్టెక్కించింది. గతేడాది అక్టోబర్‌లో ఇక్కడ జరిగిన వన్డేలోనూ వీరిద్దరూ చెలరేగి మ్యాచ్‌ను టైగా ముగించారు. పేసర్లు కాట్రెల్, జోసెఫ్ ఆరంభంలో భారత్ వికెట్లు తీయగలిగారు. అయితే విశాఖ పిచ్‌పై పేసర్లు కష్టపడాల్సి ఉంటుంది.

**జట్లు (అంచనా)**

**భారత్:** రోహిత్, రాహుల్, కోహ్లీ (కెప్టెన్), శ్రేయాస్ అయ్యర్, రిషభ్ పంత్, కేదార్ జాదవ్, దూబే/చాహల్, జడేజా, దీపక్ చాహర్/శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, షమి.

**విండీస్:** హోప్, లూయిస్/ఆంబ్రిస్, హెట్‌మయెర్, పూరన్, చేజ్, పొలార్డ్, హోల్డర్, పాల్, హేడెన్ వాల్ష్, జోసెఫ్, కాట్రెల్.

#### కోహ్లీని ఆపతరమా..!

వరుసగా ఐదు వన్డేల్లో మూడు సెంచరీలు.. రెండు అర్ధసెంచరీలు. ఇదీ విశాఖ స్టేడియంలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ ట్రాక్ రికార్డు. 118, 117, 99, 65, 157 రన్స్‌తో అతడు ఏసీఏ-వీడీసీఏ స్టేడియాన్ని తన అడ్డాగా మార్చుకున్నాడు. ఓవరాల్‌గా ఈవేదికపై 139 సగటుతో 556 పరుగులు సాధించాడు. ఇందులో విండీస్‌పై మూడు వన్డేలు ఆడి 186.5 సగటుతో 373 పరుగులతో ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇప్పుడు ఈ కీలక మ్యాచ్‌లోనూ అతడి బ్యాట్ పరుగుల దాహం తీర్చుకోవాలనుకుంటోంది. అదే జరిగితే విండీస్ బౌలర్లకు చుక్కలు కనిపించక మానవు.

#### పిచ్ వాతావరణం

చెన్నై తరహాలోనే ఉండే వాతావరణంతో ఆటగాళ్లు అధిక తేమతో ఇబ్బందిపడాల్సి ఉంటుంది. మ్యాచ్‌కు వర్ష సూచన లేదు. సాధారణంగా ఇక్కడి పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుంది. దీంతో కుల్దీప్, చాహల్, జడేజా త్రయంతో భారత్ బరిలోకి దిగే చాన్స్ ఉంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో మ్యాచ్ ఆడాల్సి రావడంతో మంచు ప్రభావం కూడా ఉంటుంది. అలాగే ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలించనుంది. అయితే, బంతి ఎక్కువగా బౌన్స్ అయ్యే చాన్స్ లేదు. 2010 నుంచి ఈ మైదానంలో తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 275గా ఉంటోంది.

## భారత మహిళలకు కాంస్యం

**ఆసియా కాంటినెంటల్ బీచ్ వాలీబాల్**

**విశాఖపట్నం (స్పోర్ట్స్):** ఆసియా కాంటినెంటల్ బీచ్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళలు కాంస్య పతకంతో సరిపెట్టుకున్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన సెమీఫైనల్స్‌లో భారత్-1, భారత్-2 జట్ల క్రీడాకారిణులు ప్రత్యర్థుల చేతిలో ఓడి కాంస్యాలకు పరిమితమయ్యారు. తొలి సెమీస్‌లో జెన్నిఫర్-సుప్రజలతో కూడిన భారత్-1 జట్టు 0-2తో శ్రీలంక-1 బృందం చేతిలో ఓడగా.. రెండో సెమీస్‌లో లావణ్య-సుమలతతో కూడిన భారత్-2 జట్టు 0-2తో శ్రీలంక-2 టీమ్ చేతిలో ఓటమిపాలైంది.

తెలుసుకో వీక్షకుడా
ABN న్యూస్
మీ చానల్ మీ ఇష్టం
మీ కేబుల్ ఆపరేటర్ (ఎంఎస్‌ఓ) ఏబీఎన్ ప్రసారాలు ఇస్తున్నారా?
ఇవ్వకపోతే వెంటనే ఫోన్ చేసి అడగండి!
ఏబీఎన్ ఫ్రీ టు ఎయిర్ చానల్
ట్రాయ్ ఆదేశాల ప్రకారం ఉచితంగా ఏబీఎన్ ప్రసారాలు ఇచ్చి తీరాల్సిందే
ఏబీఎన్ చానల్ ఇవ్వాల్సిందేనని మీ ఎంఎస్‌ఓని అడగండి..
దమ్మున్న ప్రేక్షకుడిగా మీ హక్కును సాధించుకోండి..
కేబుల్ ఆపరేటర్‌ను సంప్రదించిన తరువాత కూడా మీకు ABN ఆంధ్రజ్యోతి చానల్ రాకపోతే మీరు కాల్ చేయండి.
9985450001/02
040-30771515/16
సమయం: ఉ.10.00 నుంచి సా.6.00 వరకు

## బుమ్రా ఫిట్

**కివీస్ టూర్‌కు సిద్ధం**



**విశాఖపట్నం:** కొంతకాలంగా గాయంతో ఇబ్బందిపడుతున్న భారత జట్టు స్టార్ పేసర్ బుమ్రా మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. మంగళవారం అతడు జట్టుతో పాటు గంటకు పైగా నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొని ఎలాంటి ఇబ్బంది లేకుండా బౌలింగ్ చేశాడు. అయితే అతడి బంతులను ఎదుర్కొనేందుకు పంత్, మనీశ్ పాండే, మయాంక్ కష్టపడాల్సి వచ్చింది. దీంతో వచ్చే ఏడాది కివీస్ పర్యటనకు బుమ్రా జట్టులో ఉండడం ఖాయమే అనిపిస్తోంది. 8నెలల నిషేధం తర్వాత ఇటీవలే రంజీ ఆడిన పృథ్వీ షాను కూడా ఫిట్‌నెస్ టెస్టు కోసం పిలిపించారు. ఫీల్డింగ్ కోచ్ ఆర్.శ్రీధర్ అతడి చేత ఎక్కువ ఎత్తు నుంచి వచ్చే క్యాచ్‌లను ప్రాక్టీస్ చేయించాడు. కానీ వీటిలో కొన్నింటిని అతడు టచ్ కూడా చేయలేకపోయాడు. దీంతో అతడు ఫిట్‌గా లేనట్టు కనిపించింది. ఈ కారణంగా జాతీయ జట్టులో చోటు కోసం అతడు మరికొంత కాలం ఆగాల్సిందే.

## న్యూజిలాండ్‌తో అబ్బాయిలు.. నెదర్లాండ్స్‌తో అమ్మాయిలు

**ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్ల షెడ్యూల్ ఖరారు**

**టోక్యో:** వచ్చే ఏడాది జరిగే టోక్యో ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్లు తొలి మ్యాచ్‌ను ఎవరితో ఆడనున్నాయో ఖరారైంది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య మంగళవారం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. గ్రూప్-ఎలోని భారత పురుషుల జట్టు తొలి పోరును జూలై 25న న్యూజిలాండ్‌తో ఆడనుంది. ఆ తర్వాత వరుసగా ఆస్ట్రేలియా (జూలై 26న), స్పెయిన్ (జూలై 28న), డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా (జూలై 30న), ఆతిథ్య జపాన్ (జూలై 31న) జట్లతో భారత్ గ్రూప్ మ్యాచ్‌ల్లో తలపడనుంది. గ్రూప్-ఎలోనే ఉన్న భారత మహిళల జట్టు.. జూలై 25న నెదర్లాండ్స్‌తో తన పోరును ప్రారంభించనుంది. జూలై 27న జర్మనీతో, జూలై 29న బ్రిటన్‌తో, జూలై 31న ఐర్లాండ్‌తో, ఆగస్టు 1న దక్షిణాఫ్రికా జట్లతో భారత్ పోటీపడనుంది.

## శశికాంత్ పాంచ్ పటాకా



శశికాంత్ (5/38)

**● ఢిల్లీ 215 ఆలౌట్ ● ఆంధ్రతో రంజీ**

**ఒంగోలు (కార్పొరేషన్):** ఆంధ్ర మీడియం పేసర్లు కేవీ శశికాంత్ (5/38), పైడికల్వ విజయ్ కుమార్ (3/47) రాణించడంతో ఢిల్లీ 215 పరుగులకు ఆలౌటైంది. రంజీ ట్రోఫీలో భాగంగా మంగళవారం ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో ఆంధ్ర-ఢిల్లీ మ్యాచ్ ప్రారంభమైంది. తొలి రోజు ఆట ముగిసేసరికి ఆంధ్ర 6 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. క్రీజులో మనీష్ గోలమరు (3), హనుమ విహారి (0) ఉన్నారు. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ విహారి నిర్ణయానికి న్యాయం చేస్తూ ఆంధ్ర బౌలర్లు తొలి స్పెల్ నుంచే నిప్పులు చెరిగారు. పేసర్ విజయ్ ధాటికి ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కునాల్ చందేల 12 బంతులాడి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. మిగిలిన టాపార్డర్ బ్యాట్స్‌మెన్ అంజు రావత్ (29), కున్వార్ బిధూరి (22), హిటెన్ దలాల్ (19) కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో ఢిల్లీ కష్టాల్లో పడింది. ఈ దశలో జత కలిసిన కెప్టెన్ నితీష్ రాణా (51), లలిత్ యాదవ్ (50) అర్ధ సెంచరీలతో రాణించి జట్టును ఆదుకోవడంతో ఢిల్లీ ఆ మాత్రం స్కోరు చేయగలిగింది. ఆంధ్ర బౌలర్లలో కేవీ శశికాంత్ ఐదు వికెట్లు పడగొట్టగా విజయ్ 3, చీపురపల్లి స్టీఫెన్ 2 వికెట్లు తీశారు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : K. Srinivas**, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.*

epaper.andhrajyothy.com